దండాలయ్యా.. దీవించయ్యా



మాచర్లలోని పాతూరు మారం వారి వీధిలో ఆదివారం వినాయక నిమజ్జనం సందర్భంగా పల్లకీతో ఊరేగింపు నిర్వహిస్తున్న మహిళలు

ఈనాడు గుంటూరు

సోమవారం 28 ఆగస్టు 2017 | 16 పేజీలు

నాణ్యత నగుబాటు




పెదగొల్లవాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్

- నిర్మించిన కొన్నిరోజులకే చెక్ డ్యాంకు పగుళ్లు
- వాగు ఇసుక, నాసిరకం కంకరతో నిర్మాణం
- కాసులు కురిపిస్తున్న ఉపాధి నిధులు



రాలిపోతున్న కంకర



పక్క గోడలకు పగుళ్లు



నిర్మాణానికి వాడిన నాసిరకం కంకర

ఈపూరు మండలం అగ్నిగుండాల గ్రామం పరిధిలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ. 5 లక్షలు చొప్పున చినగొల్లవాగు, పెదగొల్లవాగుపై రెండు చెక్‌డ్యామ్‌లను స్థానిక నేతలే నిర్మించారు. వాగు ఇసుక, నాసిరకం కంకర వినియోగించడం సమపాళ్లలో సిమెంట్ మిశ్రమం వేయకపోవడంతో నిర్మించిన కొన్నాళ్లకే పగుళ్లు వచ్చాయి. మొత్తం మీద నాణ్యతకు తిలోదకాలు ఇవ్వడంతో పనులు నాసిరకంగా జరిగాయి. వీటికి సంబంధించి బిల్లులు కూడా మంజూరు చేశారు. ప్రజాధనం అడ్డగోలుగా ఎలా దుర్వినియోగం చేస్తున్నారో చెక్‌డ్యాంలను చూస్తే ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

ఈనాడు-అమరావతి, న్యూస్‌టుడే-వినుకొండ

నూజెండ్ల మండలం పుచ్చనూతల పంచాయతీ పరిధిలోని ఎద్దువాగుపై జలవనరుల శాఖ ఆధ్వర్యంలో చెక్‌డ్యామ్ నిర్మించారు. స్థానికంగా లభించే వాగు ఇసుక వాడటంతో నాణ్యతపై నీలినీడలు కమ్ముకున్నాయి. కృష్ణా నది ఇసుక వాడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వంద కిలోమీటర్లకుపైగా లీడ్ ఇచ్చి అక్కడి నుంచి ఇసుక తీసుకురావాలని సూచించింది. దీంతోపాటు పేరేచర్ల సమీపంలోని క్వారీల నుంచి తెచ్చిన కంకర వాడాలి. అయితే ఇందుకు విరుద్ధంగా వాగుల్లో లభించే ఇసుక, వినుకొండ పరిసర ప్రాంతాల్లో క్వారీల నుంచి కంకర వాడటంతో చెక్‌డ్యామ్‌ల నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది. భారీవర్షాలు వస్తే వాగు నీటి ఉద్ధృతి ఏ మేరకు చెక్‌డ్యామ్‌లు నిలుస్తాయో వేచిచూడాల్సిందే. ఇక్కడ వినియోగించిన కంకర తెల్లగా, నల్లగా రెండు రకాలుగా ఉండటం గమనార్హం. నీరు-ప్రగతి కార్యక్రమం, ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం నిధులు మంజూరుచేస్తోంది. జిల్లా నీటియాజమాన్య సంస్థ, జలవనరులశాఖ, అటవీశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న చెక్‌డ్యామ్ నిర్మాణ పనులు చూస్తే ముక్కున వేలేసుకోవాల్సిందే..

ప్రతిచుక్క ఒడిసిపట్టాలని....: వర్షపు నీటిని ఒడిసిపట్టి ఎక్కడికక్కడ నీటికి అడ్డుకట్ట వేసి నిల్వ చేయడం ద్వారా మిగతా 15లో



నూజెండ్ల మండలం ఎద్దువాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్‌కు వినియోగించిన నాసిరకం ఇసుక

సలహా సంస్థల సేవలే ముద్దు..!

- ☛ పురపాలక, నగరపాలక ఇంజినీర్ల నిర్వాకం
- ☛ అంచనాల తయారీకి కోట్ల రూపాయల దుబారా



మంగళగిరిలో నిర్మిస్తున్న తాగునీటి పైపులైను కనెక్షన్ పనులు

ఈనాడు, గుంటూరు

మీరు కన్సల్టెన్సీ కంపెనీతో అంచనాలు (ఎస్టిమేట్స్) తయారు చేయించకుండా సొంతంగా చేసుకుని రావటం ఏమిటి?

– ఓ పురపాలక ఇంజినీర్‌ను ఉద్దేశించి ప్రజారోగ్య ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఒక ఉన్నతాధికారి అన్న మాటలివి.

☛ సలహా సంస్థల (కన్సల్టెన్సీ కంపెనీ) సేవలకు ప్రజారోగ్య ఇంజినీరింగ్ విభాగం, పురపాలకశాఖ ఎలా వత్తాసు పలుకుతుందో చెప్పటానికి ఇదో నిదర్శనం.

పట్టణాల్లో పురపాలక, ప్రజారోగ్య ఇంజినీరింగ్ విభాగం చేపట్టే పనుల్లో అత్యధికం సలహా సంస్థలు గీసిచ్చిన డిజైన్లు. . అంచనాలే గీటురాయి కాబోతున్నాయి. శాఖ ఇంజినీర్లు ఎవరైనా క్షేత్రస్థాయిలో పరిశీలించి డిజైన్లు గీస్తుంటే మిగతా 15లో

అందిపుచ్చుకుంటే కొలువుల పండగే!

8,9లో

తప్పని నిరీక్షణ

- ✦ ఆగిన సూక్ష్మనీటి సేద్యం యూనిట్ల మంజూరు
- ✦ రెండు నెలలుగా రాజధాని జిల్లాల్లో రైతుల అవస్థలు
- ✦ జీఎస్టీ ప్రభావంతో 6 శాతం మేర అన్నదాతలపై భారం

ఈనాడు, అమరావతి

నీటి వృథాను అరికట్టి ప్రతి బొట్టును సద్వినియోగం చేసుకునేలా ప్రవేశపెట్టిన సూక్ష్మనీటి సేద్యం సత్ఫలితాలను ఇస్తోంది. వర్షాభావ పరిస్థితుల్లోనూ ఇది అన్నదాతలను బాగా ఆదుకుంటోంది. సాగునీటికి కటకటలాడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం ఈ సేద్యంపై రైతుల్లో అవగాహన కల్పిస్తోంది. భారీగా రాయితీలిచ్చి ప్రోత్సహిస్తోంది. ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం రాయితీపై యూనిట్లు మిగతా 15లో

రెండు జిల్లాల్లో ఇదీ పరిస్థితి

జిల్లా	సంవత్సరం	లక్ష్యం	నమోదు	మంజూరు
కృష్ణా	2017	8,000 హె.	7,921 హె.	480 హె.
గుంటూరు	2017	6,500 హె.	5,100 హె.	289 హె.



ఆటో బోల్తా.. ఒకరు మృతి

నలుగురికి తీవ్రగాయాలు





ప్రమాదానికి గురైన ఆటో, గాయాలపాలైన ధరియాహుసేన్, ఖాదామాభీ

నూజెండ్ల, న్యూస్‌టుడే: ఆటో బోల్తా కొట్టిన ఘటనలో ఒక మహిళ మృతి చెందగా నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన రాముడు పాలెం సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. వినుకొండకు చెందిన ఏడుగురు ప్రకాశం జిల్లా గంగారం శర్మనీకి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆటో వేగంగా వస్తూ రోడ్డు మలుపులో బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో కైరూన్(38)అక్కడ కక్కడే మృతి చెందింది. ధరియాహుస్సేన్, మహబూబ్ సుభాని, కసీబ్బీ, ఖాదిమాభీలు తీవ్రంగా గాయపడ్డారు. ప్రైవేటు వాహనంలో బాధితులను వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. డ్రైవర్ ఇస్మాయిల్, రఫీ స్వల్ప గాయాలతో బయట పడ్డారు. ఆటోను సంఘటనా స్థలంలోనే వదిలి వెళ్లారు. మృత దేహాన్ని వినుకొండకు తీసుకెళ్లారు.




తీవ్రంగా గాయపడిన కసీబ్బీ, సుభాని

గుర్తు తెలియని విద్యార్థి ఆత్మహత్య

గుంటూరువారితోట, న్యూస్‌టుడే: ఏమి కష్టం వచ్చిందో తెలియదు కాని.. ఓ విద్యార్థి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గుంటూరు రైల్వే సీఐ (జీఆర్పీ) రమేష్‌బాబు వివరాల మేరకు..తాడేపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో ఆదివారం గుర్తు తెలియని ఓ యువకుడి మృతదేహన్ని అక్కడి సిబ్బంది గుర్తించారు. ఈ మేరకు సీఐ ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా చేపట్టారు. మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం గుంటూరు సర్వజనాసుపత్రి శవగారానికి తరలించినట్లు ఆయన తెలిపారు. మృతునికి సుమారు 17 ఏళ్ల వయసు, వంకాయ రంగు టీషర్ట్, సిమెంట్ రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని చెప్పారు. తెల్లవారు జామున ఏదైనా రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చునని, ధరించిన దుస్తులు ఆధారంగా విద్యార్థిగా భావిస్తున్నామని తెలిపారు. మృతుని ఆనవాళ్లను ఎవరైనా కుటుంబ సభ్యులు గుర్తిస్తే 0863.2220753, 9440627546 నంబర్లలో సంప్రదించాలని సీఐ తెలిపారు.

రైలు కింద పడి వ్యక్తి మృతి

నరసరావుపేట పట్టణం, న్యూస్‌టుడే: రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. బాబాపేట రైల్వేగేటు సమీపంలో వ్యక్తి(35) రైలు కింద పడి మృతి చెందాడు. పట్టాల పక్కన మృతదేహం పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహం తల భాగం ఛిద్రమవడంతో గుర్తు పట్టలేని విధంగా ఉంది. మృతుని ఒంటిపై సిమెంటు కలర్ షాట్ ఉందని, అంతకుమించి ఎలాంటి ఆధారాలు లేవని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించామన్నారు. మృతుని వివరాలు తెలిసిన వారు రైల్వేపోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని హెడ్‌కానిస్టేబుల్ నవరాజ్ తెలిపారు.

ద్విచక్ర వాహనం బోల్తా: ఒకరికి తీవ్రగాయాలు

నూజెండ్ల, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం బోల్తా కొట్టడంతో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడగా మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. రాముడుపాలెం తండాకు చెందిన కేశావత్ చిన్నానాయక్, మూడావత్ శివానాయక్‌లు ఆదివారం ద్విచక్ర వాహనంపై రాముడుపాలెంకు వస్తుండగా వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో చిన్నానాయక్‌కు తీవ్ర గాయలవగా, శివానాయక్‌కు స్వల్ప గాయాలయ్యాయి. బాధితులను ఆటోలో వినుకొండకు తరలించగా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చిన్నానాయక్ పరిస్థితి ప్రమాదకరంగా ఉండటంతో గుంటూరు తరలించారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆటో: ఇద్దరికి గాయాలు

నరసరావుపేట పట్టణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వెంగళరెడ్డికాలనికి చెందిన షేక్ ఖాజా, మస్తానిలు ఆర్టీసీ బస్టాండ్ నుంచి మల్లమ్మసెంటర్‌కు వస్తుండగా వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని రోడ్డు ఓవర్‌బ్రిడ్జిపై రాగానే వెనుక నుంచి ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మస్తానీకి తీవ్రగాయాలవగా ఖాజా కాలికి గాయాలయ్యాయి. 108 సిబ్బంది క్షతగాత్రులను ఏరియా వైద్యశాలకు తరలించారు. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.



తీవ్రగాయాలైన మస్తానీ

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తికి..

వినుకొండ పట్టణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడడంతో వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన పట్టణ సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. నూజెండ్ల మండలం అల్లిబాయిపాలెంకు చెందిన పుచ్చా వెంకటయ్య తన కుమారుడు వెంకటరెడ్డితో కలిసి పట్టణానికి పనుల నిమిత్తం వచ్చారు. పనులు ముగిసిన అనంతరం గ్రామానికి తిరిగి వెళుతుండగా పసుపులేరు వంతెన వద్ద వాహనం అదుపుతప్పి కిందపడటంతో వెంకటయ్యకు తీవ్రగాయాలయ్యాయి. బాధితుడికి ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు తరలించారు.

సైబర్ మోసానికి గురైన సచివాలయ ఉన్నతాధికారి

పెనమలూరు, న్యూస్‌టుడే : సైబర్ మోసగాళ్ల బాధితుల జాబితాలో రాష్ట్ర సచివాలయ ఐటీ విభాగం ఉన్నతాధికారి చేరిపోయారు. అతని ఖాతా నుంచి ఏకంగా విదేశీ నగదు యూరోల రూపంలో దాదాపు 80 వేల వరకు మోసగాళ్లు లాగేయడంతో బాధితుడు పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పూసపాటి వేణుగోపాల్ కానూరు సిరినగర్ సమీపంలోని తులసీనగర్‌లో నివసిస్తుంటారు. అతను రాష్ట్ర సచివాలయంలో ఐటీ విభాగం ఉన్నతాధికారిగా పనిచేస్తున్నారు. అతనికి యాక్సిస్ బ్యాంకులో ఖాతాతోపాటు క్రెడిట్ కార్డు కూడా ఉంది. ఈనెల 24న వేణుగోపాల్ సెల్‌ఫోన్‌కు ఓ సంక్షిప్త సందేశం వచ్చింది. అతని క్రెడిట్ కార్డు ఖాతా నుంచి యూరోల రూపంలో 1110 యూరోలు (దాదాపు రూ.80వేలు) తన ప్రమేయం లేకుండా డ్రా అయినట్లు గుర్తించారు. వెంటనే బ్యాంకు అధికారులకు సమాచారం అందించి ఖాతాను స్తంభింపజేశారు. ఈ మేరకు పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని ఖాతా నుంచి ఈ నగదు రుంబోమర్చంట్ అనే సంస్థ ఖాతాకు మళ్లినట్లు, ఈ సంస్థ స్పెయిన్‌లో ఉన్నట్లు పోలీసులు ఆరా తీయగా తేలింది.

వినాయక పందిరిలోకి దూసుకెళ్లిన కారు

కొల్లూరు, న్యూస్‌టుడే: వేగంగా వస్తున్న కారు వినాయక పందిరలోకి దూసుకెళ్లడంతో అయిదుగురు గాయాలపాలయ్యారు. కొల్లూరు జరిగిన ఈ సంఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేమూరు మండలానికి చెందిన యువకులు షేక్ ఖాజామీరావాలి, సుబానీలు ఆదివారం సెలవు కావడంతో సైకిళ్లపై కొల్లూరు లాకు సెంటర్లో పార్కు చూడటానికి వచ్చారు. ఆనందంగా గడిపి తిరిగి వెళుతూ కొల్లూరు గాయత్రీ సెంటర్లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద వేడుకలను చూస్తూ రోడ్డు పక్కన నిలుచున్నారు. తెనాలి వైపు నుంచి వేగంగా వస్తున్న కారు రోడ్డుపక్కనే ఉన్న ఆ ఇద్దరి యువకులను ఢీకొనడంతోపాటు వినాయకుని పందిరిలో ఉన్న వీరంకి శివ, రామారావు, ఆదినారాయణలను ఢీకొంది. స్థానికులు వెంటనే క్షతగాత్రులను 108 వాహన సహాయంతో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వీరిలో మీరావలి, సుబానీలు తీవ్రంగా గాయపడ్డారు. పెసర్లంక ఎంపీటీసీ సభ్యుడు కుమారుడు మోహనకృష్ణ కారు నడుపుతున్నాడని స్థానికులు తెలిపారని పోలీసులు చెప్పారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

✤ సుబ్బయ్య అనే రైతు తన గేదెకు బాగులేకపోతే ఇనుమెళ్ల గ్రామంలోని పశువైద్యశాలకు తోలుకొచ్చాడు. ఎంతసేపు వేచి ఉన్నా వైద్యుడు రాలేదు. పశువైద్యశాల పక్కనే ఉన్న గృహాల వారిని అడుగ్గా ఈ వైద్యుడు నెల రోజులకు ఒకసారి మాత్రమే వస్తారని చెప్పారు. దీంతో సుబ్బయ్య తన గేదెను ప్రైవేటు వైద్యుని వద్దకు తోలుకెళ్లి వైద్యం చేయించుకున్నాడు.


✤ ఈపూరుకు చెందిన వెంకటేశ్వర్లు గేదెకు వారం రోజులుగా జ్వరం వస్తుంది. తెలిసిన వారిని అడిగి మందుల దుకాణంలో మందులు తెచ్చి వేశాడు. ఎంతకు జ్వరం తగ్గలేదు. దీంతో పశువైద్యశాలకు తీసుకెళ్లాడు. ఈ ఆసుపత్రిలో కూడా వైద్యులు వారం రోజులకొకసారి వస్తారని అక్కడున్న సిబ్బంది చెప్పారు. చేసేది లేక సిబ్బందితో వైద్యం చేయించుకొని వెళ్లాడు. ఇక్కడ పనిచేసే డాక్టర్ వినుకొండ నుంచి వారానికి ఒకసారి వచ్చి వెళుతుంటాడని సిబ్బంది చెబుతున్నారు. పశువుకు ఏదైనా సీరియస్ అయితే మృతి చెందటం తప్ప గత్యంతరం లేని పరిస్థితి అని ఆయన వాపోయాడు.

✤ నకరికల్లుకు చెందిన కోటయ్య తన పశువుకు బాగోలేకపోవడంతో మందులు తీసుకెళ్లేందుకు పశువైద్యశాలకు వచ్చాడు. వైద్యుడు గుంటూరు నుంచి రావాలి, వచ్చే సరికి పది గంటలవుతుందని సిబ్బంది చెప్పారు. గేదెలను పొలానికి తోలుకెళ్లాలి. అప్పటి వరకు ఉంటే గేదెలకు ఇబ్బంది అంటూ ఇంటికి వెళ్లిపోయాడు కోటయ్య. ఇలాంటి పరిస్థితి అనేకమంది పశుపోషకులకు ఎదురవుతోంది.

గుంటూరులో నివాసం.. గ్రామాల్లో విధులు

పశువులకు సకాలంలో అందని వైద్యసేవలు

వైద్యుల కోసం నిరీక్షిస్తున్న పాడిరైతులు



నరసరావుపేటలోని పశువైద్యశాల



ఉండేది ఒకచోట.. పనిచేసేది మరోచోట.. వారు ఇంటి నుంచి కార్యాలయాలకు వెళ్లి సేవలు అందించేసరికి పుణ్యకాలం కాస్త హరించుకుపోతోంది. జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. పశువులకు సరైన వైద్య సేవలు అందక కొన్ని సందర్భాల్లో అవి ప్రాణాలొదులుతున్నాయి. పశుసంవర్ధక శాఖ నరసరావుపేట డివిజన్ పరిధిలో 46 మంది పశువైద్యాధికారులు, పది మంది ఏడీఏలు ఉన్నారు. వీరిలో అతి కొద్దిమంది మాత్రమే వారు పనిచేసే ప్రాంతానికి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉంటూ వైద్యసేవలందిస్తున్నారు. చాలా మంది వైద్యులు మాత్రం గుంటూరు నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో పశువులకు సకాలంలో వైద్యసేవలందక పాడిరైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

న్యూస్‌టుడే, నరసరావుపేట లీగల్ : అసలే వర్షాకాలం ఆపై వ్యాధులు ప్రబలే తరుణం. ఈ సమయంలో పశువులకు ఎక్కువగా గాలికుంటు, గొంతువాపు, పొదుగు వాపు తదితర వ్యాధులు ప్రబలుతుంటాయి. దీంతో పాడిరైతులు తమ పశువులను వ్యాధుల నుంచి కాపాడుకునేందుకు నానా అగచాట్లు పడాల్సి వస్తోంది. వైద్యాధికారులు మాత్రం ఉదయం 10 గంటలు కానిదే కొన్ని ప్రాంతాల్లో వైద్యశాలలకు చేరుకోవడం లేదు. రైతులు పశువైద్యాధికారుల కోసం నిరీక్షించాల్సి వస్తోంది. నరసరావుపేట డివిజన్ పరిధిలో ఉన్న పశువైద్యాధికారుల్లో ఎక్కువ శాతం మంది గుంటూరు నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. వీరు గుంటూరు నుంచి వారు పనిచేసే ప్రాంతాలకు చేరుకోవాలంటే కొంతమందికి 50 కిలోమీటర్ల దూరం ఉండగా మరికొంత మందికి వంద కిలోమీటర్లు దూరం ఉంటుంది. నరసరావుపేట, చిలకలూరిపేట, యడ్లపాడు, నకరికల్లు, పిడుగురాళ్ల, వినుకొండ తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న పశువైద్యాధికారులు, ఏడీఏలు సుమారు చాలా మంది జిల్లా కేంద్రమైన గుంటూరు నుంచి వచ్చి విధులు నిర్వహించి వెళుతున్నారు.

అందుబాటులో లేకపోతే చర్యలు

పశువైద్యులు సకాలంలో వైద్యశాలలకు వెళ్లాలి. అలా వెళ్లకుండా వైద్య సేవల్లో జాప్యం చేస్తే చర్యలు తీసుకుంటాం. జిల్లా కేంద్రం నుంచి తక్కువ మంది మాత్రమే వెళుతున్నారు. అధిక శాతం మంది వైద్యులు వారు పని చేసే ప్రాంతాలకు సమీపంలోనే ఉంటున్నారు.

- వెంకటరమణ, పశుసంవర్ధక శాఖ, జేడీఏ

సకాలంలో వైద్యం అందని తీరు : ఎక్కడో గుంటూరు నుంచి వచ్చివైద్యం అందించేలోగా చాలా పశువులు మృతి చెందిన సంఘటనలు అనేకం ఉన్నాయి. మరికొన్ని పశువులకు సకాలంలో వైద్యం అందక పాడిరైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జబ్బు చేసిన పశువులకు సకాలంలో వైద్యం అందితే పాల ఉత్పత్తి తగ్గే అవకాశం ఉండదు. సకాలంలో వైద్యం అందకపోతుండటంతో పాల ఉత్పత్తి తగ్గి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు. వైద్యులు అందుబాటులో ఉంటే ఏదైనా పశువుకు సీరియస్ అయితే వెంటనే వచ్చి వైద్యసేవలందించే వీలుంటుంది. కానీ చాలా మంది వైద్యులు దూరాభారంలో ఉండటంతో సకాలంలో వైద్యసేవలు అందక కొన్ని మృత్యువాత పడుతుండగా మరికొన్ని దీర్ఘకాలం అనారోగ్యం బారిన పడుతున్నాయి.

ఆర్థికంగా నష్టపోతున్న పాడిరైతులు: సకాలంలో వైద్యులు రాక, వైద్యం అందక అధిక సంఖ్యలో పశువుల దీర్ఘకాలం అనారోగ్యం బారిన పడుతున్నాయి. వాటికి వైద్యం చేయించలేక తెగనమ్ముకోవాల్సి వస్తోంది. ఒక పశువు మృతి చెందితే ఆ రైతుకు సుమారు 30 నుంచి 50 వేల రూపాయల వరకు నష్టం వస్తుంది. గొంతువాపు, గాలికుంటు సోకిన గేదెలకు సకాలంలో వైద్యం అందించకపోతే అవి మృతి చెందుతాయని రైతులు చెబుతున్నారు. పశువులే జీవనాధారంగా బతికే పాడి రైతులకు తమ పశువులు మృతి చెందితే ఆర్థికంగా ఎంతో నష్టపోవాల్సి వస్తుంది.

చిరుమామిళ్లకు ప్రముఖుల తాకిడి



వధూవరులను ఆశీర్వదించిన సభాపతి కోడెల, ఎంపీ జయదేవ్ తదితరులు

చిరుమామిళ్ల(నాదెండ్ల), న్యూస్‌టుడే : నాదెండ్ల మండలం చిరుమామిళ్లకు ఆదివారం పలువురు ప్రముఖులు తరలిరావడంతో గ్రామంలో సందడి నెలకొంది. హైదరాబాద్ గోల్కొండ హోటల్స్ గ్రూపు సంస్థల ఛైర్మన్, గ్రామ దాత నడికట్టు రామిరెడ్డి మనవరాలు అంకిత, గుంటూరు పార్లమెంట్ సభ్యుడు గల్లా జయదేవ్ మేనల్లుడు విక్రమ ఆదిత్య వివాహ పరిచయ కార్యక్రమాన్ని నాదెండ్ల మండలం చిరుమామిళ్లలోని శ్రీనడికట్టు రామిరెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. శాసన సభాపతి డాక్టరు కోడెల శివప్రసాదరావు, గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్, పొన్నూరు, నరసరావుపేట ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్రకుమార్, డాక్టరు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాదు, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, గుంటూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, గ్రామీణ ఎస్పీ అప్పలనాయుడు, విద్యాశాఖ ఆర్జేడీ శ్రీనివాసులురెడ్డి, డీఈవో రఘుకుమార్ తదితరులు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

హోరాహోరీగా కబడ్డీ పోటీలు



అండర్-19 విభాగంలో శ్రీకాకుళం-బీజాపూర్ మధ్య పోరు



విజేతలతో రన్నర్ జట్టు సభ్యుల కరచాలనం

చిలకలూరిపేట గ్రామీణ న్యూస్‌టుడే: చిలకలూరిపేట మండలం మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయలో జరుగుతున్న ప్రాంతీయ స్థాయి కబడ్డీ పోటీలు ఆదివారం తుది దశకు చేరుకున్నాయి. తుది పోరులో గెలుపు కోసం జట్లు పోరాడాయి. పోటీల్లో అండర్-19 బాలుర విభాగంలో శ్రీకాకుళం క్లస్టర్ విన్నర్స్‌గా, మాండ్యా రన్నర్స్‌గా నిలిచాయి. అండర్-19 బాలికల విభాగంలో శ్రీకాకుళం క్లస్టర్ విన్నర్స్‌గా, బీజాపూర్ రన్నర్స్‌గా నిలిచాయి. అండర్-17 బాలుర విభాగంలో కరీంనగర్ విన్నర్స్‌గా, మాండ్యా క్లస్టర్ రన్నర్స్‌గా, అండర్-17 బాలికల విభాగంలో షిమోగా క్లస్టర్ విన్నర్స్‌గా, కర్నూల్ రన్నర్స్‌గా, అండర్-14 బాలుర విభాగంలో మాండ్యా క్లస్టర్ విన్నర్స్‌గా, కరీంనగర్ రన్నర్స్‌గా, అండర్-14 బాలికల విభాగంలో కరీంనగర్ క్లస్టర్ విన్నర్స్‌గా, మాండ్యా రన్నర్స్‌గా నిలిచాయి. పోటీలను పరిశీలకులు గుణశేఖర్, ప్రిన్సిపల్ ఎన్‌వీడి విజయకుమారి, వైస్ ప్రిన్సిపల్ ఎన్.వీరరాఘవయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు కిషోర్ కుమార్ పర్యవేక్షించారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

జవహర్ నవోదయలో ప్రారంభం



నమూనాలను పరిశీలిస్తున్న ప్రభాకర్‌రెడ్డి, గుణశేఖర్

మద్దిరాల(చిలకలూరిపేట (గ్రామీణ) న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్నతనం నుంచే పరిశీలన...పరిశోధన శక్తి అలవరుచుకోవాలని జేఎన్‌వీ విశ్రాంత సంచాలకులు సి.ప్రభాకర్‌రెడ్డి కోరారు. చిలకలూరిపేట మండలం మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయంలో దక్షిణ భారతదేశ జేఎన్‌వీ వైజ్ఞానిక ప్రదర్శన పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం భారతదేశంలో శాస్త్రవేత్తల కొరతను భర్తీ చేయాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. సీఆర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ నవోదయ విద్యాలయాలు నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందిస్తున్నాయన్నారు. వైజ్ఞానిక ప్రదర్శన ఎంతో ఆకట్టుకుందన్నారు. నవోదయ విద్యాలయ సమితి పరిశీలకులు గుణశేఖర్ మాట్లాడుతూ కొత్త ఆవిష్కరణలు చేసి సామాజిక, ఆర్థిక, సాంఘిక సమస్యలకు పరిష్కారం చూపించాల్సిన అవసరం ఉందన్నారు. మద్దిరాల జేఎన్‌వీ ప్రిన్సిపల్ ఎన్‌వీడి విజయకుమారి మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో నాలుగు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 98 మంది విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో తమ నమూనాలను ప్రదర్శించారన్నారు. విద్యార్థుల్లో నిగూడమైన పరిశీలన శక్తిని పెంపొందించడానికి నవోదయ విద్యాలయాలు కృషి చేస్తున్నాయన్నారు. వైస్ ప్రిన్సిపల్ ఎన్.వీరరాఘవయ్య మాట్లాడుతూ ఇప్పటికే చాలా చోట్ల నవోదయ విద్యార్థులు శాస్త్రవేత్తలుగా పనిచేస్తున్నారని కొనియాడారు. అనంతరం సైన్స్, సోషల్, గణితం, ఎస్‌యూపీడబ్ల్యు విభాగాల్లో విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమాన్ని జీవశాస్త్ర అధ్యాపకులు బి.ఆదినారాయణ, కామర్స్ అధ్యాపకులు బ్రహ్మానందరెడ్డి, రసాయనశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సుధీర్‌కుమార్, సాంఘిక శాస్త్ర అధ్యాపకులు లక్ష్మణరావు పర్యవేక్షించారు.



ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థినులు

మాచర్ల

మానవ సేవాసమితి ఆధ్వర్యంలో మొక్కల పెంపకం

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: స్థానిక గ్రంథాలయంలో మానవసేవా సమితి ఆధ్వర్యంలో 20 మొక్కలను ఆదివారం నాటారు. వీటిలో గానుగ, నేరెడు, వేప మొక్కలు ఉన్నాయి. 150 మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు మానవ సేవా సమితి ఉపాధ్యక్షులు పున్న రత్నం తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీకాంత్‌యాదవ్, ట్రెజరీ రాఘవేంద్ర, సభ్యులు, మధు, మహేష్, జబ్బార్, ముత్యాలు, మస్తాన్, స్నేక్ సొసైటీ సభ్యులు కాళీచరణ్, సాయికృష్ణలు పాల్గొన్నారు.

నిమజ్జనం వేళ జరభద్రం..!

అప్రమత్తతతో నిమజ్జనం చేస్తే మేలు

యువత, పిల్లల విషయంలో జాగ్రత్తలు తప్పనిసరి

మాచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే: మాచర్లలోని ఓ కళాశాలలో చదివే కుర్రాడు స్నేహితులతో కలసి వినాయక నిమజ్జనానికి వెళ్లాడు. అప్పటి వరకు సందడిగా అందరితో కలసి నృత్యాలు చేశాడు. కుడి కాలువ వద్ద నిమజ్జనం చేస్తుండగా కాలు జారి నీళ్లలో పడ్డాడు. ప్రవాహానికి కొట్టుకుపోయి మృత్యువాత పడటంతో ఆ కుటుంబానికి ఇప్పటికీ ఇది కోలుకోలేని వ్యథగా మారింది. అనుపు వద్ద వినాయకుడి నిమజ్జనం చేసి వస్తూ మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువకుడు ట్రాక్టర్‌లో నుంచి కాలు జారి పడ్డాడు. తీవ్రగాయాలై మృత్యువాత పడ్డాడు. ఈ రెండు సంఘటనలు మాచర్ల ప్రాంతంలో గణేష్ నిమజ్జనం వేళ జరిగిన ఘటనల్లో చిన్నపాటి ఉదాహరణలు మాత్రమే. ప్రస్తుతం లంబోధరునికి ఊరూ వాడా విగ్రహాలు ఏర్పాటు చేసి ప్రజలు భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. మండపాల నిర్వహణకు వేల రూపాయల నుంచి లక్షల వరకు ఖర్చు పెడుతున్నారు. భక్తులు అధికంగా రావడం వల్ల కొన్ని చోట్ల మండపాలు కిక్కిరిసి పోతున్నాయి. అయితే మండపాల నిర్వహణ విషయంలో. నిమజ్జనాల వేళ తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. గతంలో చిన్నపాటి పొరపాటుతో పందిళ్లలో విద్యుదాఘాతం జరిగిన సంఘటనలున్నాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని మండపాల వద్ద, నిమజ్జనాల వేళ అప్రమత్తంగా ఉండాలని అధికారులు చెబుతున్నారు.



విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న యువత

మండపాల వద్ద తస్మాత్ జాగ్రత్త

వినాయక చవితి వేడుకలను పట్టణం, పల్లెల్లో తొమ్మిది రోజులు జరుపుకుంటారు. నిష్ణాతులైన వారు పందిరి వద్ద ఏర్పాట్లు చేస్తే ఫర్వాలేదు కానీ అవగాహన లేని వారు కొందరు విద్యుత్తు వైర్లను పందిరి సమీపంలో వేయడం..స్తంభాలకు చుట్టడం లాంటివి చేస్తుంటారు. దీనివల్ల కొన్నిసార్లు విద్యుదాఘాతం సంభవించే అవకాశాలున్నాయి. పట్టణాల కన్నా గ్రామాల్లో అంతంత మాత్రంగా అవగాహన ఉన్నవారితోనే పనిచేయిస్తుంటారు. విద్యుత్‌కు సంబంధించిన కేబుల్ వైర్లు వీలైనంత ఎత్తులో ఎవరికీ తగలకుండా ఏర్పాటు చేయాలి.

నిమజ్జనం సమయంలో..

ఉత్సాహంగా ఊరేగింపు చేసిన తర్వాత కాలువలు..వాగులు..చెరువులు..జలాశయాల్లోకి నిమజ్జనం చేసేందుకు తీసుకెళతారు. ఈ విషయంలో ఈతరాని వారిని..చిన్నపిల్లలను నీళ్ల వద్దకు తీసుకువెళ్లకపోవడమే మంచిది. అతి తక్కువ లోతు వరకు మాత్రమే వెళ్లి నిమజ్జనం చేయాలి. లోతుగా ఉన్న చోట.. ఊబిలు ఉన్న ప్రాంతాలకు సాధ్యమైనంత వరకు వెళ్లకూడదు. యువత నిమజ్జనం అనంతరం ఈత కొట్టేందుకు దిగుతారు. ఇలా దిగే విషయంలో జాగ్రత్తలు అవసరం. అత్యుత్సాహం వల్ల నీటి ప్రవాహంలో కొట్టుకుపోయే అవకాశం ఉంది.



ఊరేగింపులో గులాములు చల్లేటపుడు జాగ్రత్తలు పాటించాల్సిందే

తిరుగు ప్రయాణమూ ముఖ్యమే..

మాచర్ల ప్రాంతంలో వినాయక ఉత్సవాల సమయంలో అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు నిమజ్జనం ముగిసిన తరువాత తిరుగు ప్రయాణంలోనే జరుగుతున్నాయి. నిమజ్జనం సమయం ముగిసేటప్పటికీ చీకటి పడటం ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించకపోవడం, మితిమీరిన వేగం ఈ ప్రమాదాలకు కారణం. తిరిగి గమ్యస్థానం చేరే వరకు వేగాన్ని అదుపులో ఉంచి నెమ్మదిగా వాహన నడపడమే ఉత్తమం. నిమజ్జన సమయంలో ఇలాంటి జాగ్రత్తలు పాటిస్తే వేడుకలు ఉత్సాహ భరితంగా సాగుతాయి. ప్రమాదాలను నివారించే అవకాశం ఉందని అధికారులు సూచిస్తున్నారు.

ఊరేగింపు వేళలో..

గణేష్ ఉత్సవ వేడుకల్లో అతి ముఖ్యమైనది విగ్రహ నిమజ్జనం. ఊరేగింపు అనగానే అందరిలో ఉత్సాహం మరింత రెట్టింపు అవుతోంది. ప్రధానంగా ఊరేగింపు సమయంలో కొందరు మద్యప్రియులు ఫ్లూటుగా మద్యం తాగి వచ్చే అవకాశం ఉంటుంది. మేళతాళాల హోరులో చిందులు వేస్తారు. ఇలా చేయడం వల్ల శరీరం త్వరగా అలసిపోయి..సొమ్మసిల్లే అవకాశం ఉంది. ఈ విషయంలో మద్యం తాగిన వారిని కాసింత దూరంగా ఉంచడమే మేలు. వాహనానికి మైకులు..దీపాల కోసం ఏర్పాటు చేసే జనరేటర్లు పెట్టే చోట అప్రమత్తంగా ఉండాలి. వెళ్లేదారిలో విద్యుత్తు తీగలకు విగ్రహం తగలకుండా చూసుకోవాలి. ఊరేగింపు వేళ రసాయనాలు కలిపిన గులాములు విపరీతంగా చల్లుకుంటారు. అవి కళ్లలో పడితే ప్రమాదకరం. మితంగా పూసుకోవాలి. మనకు తెలియని వ్యక్తులు, వాహనాలు, బస్సుల్లో వెళ్లే వారిపై రంగులు చల్లడం వల్ల వారు ఇబ్బంది పడే అవకాశం ఉంది. ఇలాంటి విషయంలో కాస్త సంయమనం పాటించాలి.

పార్శిల్ కేంద్రం ప్రారంభం



ప్రారంభిస్తున్న డిపో మేనేజర్ శివశంకర్

మాచర్ల,న్యూస్‌టుడే: మాచర్ల ఆర్టీసీ బస్టాండ్‌లో నూతనంగా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పార్శిల్, కొరియర్ కేంద్రాన్ని ఆదివారం డిపో మేనేజర్ శివశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంస్థ ఆధ్వర్యంలో అందుబాటులోకి వచ్చిన పార్శిల్ సేవలను వేగంగా అందించేందుకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

'వైకాపా విజయం ఖాయం'



హుసేన్‌సాహెబ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పిన్నెల్లి తదితరులు

మిట్టగుడిపాడు (రెంటచింతల), న్యూస్‌టుడే: నంద్యాల శాసనసభ, కాకినాడ మేయర్ స్థానాలలో వైకాపా అభ్యర్థులే గెలుపొందుతారని మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మిట్టగుడిపాడు గ్రామాన్ని సందర్శించారు. ఈనెల 16న పాలువాయి గేటు సమీపంలో జరిగిన రహదారి ప్రమాదంలో మృతి చెందిన మిట్టగుడిపాడుకు చెందిన షేక్ హుసేన్‌సాహెబ్ భార్య లాల్‌బిని ఆదివారం ఆయన పరామర్శించారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రూ. 10వేలు, మిట్టగుడిపాడు సర్పంచి గొట్టం పెద్ద వెంకటేశ్వరరెడ్డి రూ. 4వేలు లాల్‌బికి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. అధికారం శాశ్వతం కాదని.. వాగ్దానాలు అమలు పరచటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వైఫల్యం చెందారన్నారు. మిట్టగుడిపాడు సర్పంచి గొట్టం పెద్ద వెంకటేశ్వరరెడ్డి, వైకాపా నేతలు గొట్టం భాస్కరరెడ్డి, గురవారెడ్డి, నాసరరెడ్డి, సుబ్బారెడ్డి, కాశయ్య, రాజయ్య, గురువులు, షేక్ సైదులు, రసూల్లా తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్నబీమా నగదు అందజేత



నగదు అందజేస్తున్న గ్రామ పెద్దలు

అడిగొప్పల(దుర్గి), న్యూస్‌టుడే : మండల పరిధిలోని అడిగొప్పల ఎస్సీ కాలనీలోని మృతిచెందిన రాయపాటి కోటయ్య చంద్రన్న బీమా పథకంలో సభ్యునిగా ఉండటంతో ఆదివారం వెలుగు కార్యాలయం ఆధ్వర్యంలో మట్టిఖర్చుల నిమిత్తం రూ. 5వేలు నగదును గ్రామ పెద్దల సమక్షంలో కోటయ్య భార్యకు అందజేసారు. మిగిలిన సొమ్ము రూ25వేలు తర్వాత అందజేయనున్నట్లు వెలుగు ఏపీఎమ్ చిన్నబాబు చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొనకంచి బాబు, ఎమ్. అబ్రహం, ఎమ్. అనీల్, బీమా మిత్ర పుల్లమ్మ, సీసీ మల్లేశ్వరి, వీఆర్‌ఏ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

పచ్చదనానికి 'ప్రాణం'

కళాశాల మైదానంలో మొక్కల పెంపకానికి వాకర్ల ముందడుగు

మాచర్ల, న్యూస్‌టుడే: ప్రస్తుత కాలంలో వయసుతో సంబంధం లేకుండా క్షణం తీరికలేని ఒత్తిడితో అలసిన శరీరాన్ని రకరకాల రోగాలు వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో సంపూర్ణ ఆరోగ్యానికి వైద్యుడు సూచించేది మాత్రం వ్యాయామం. తెల్లవారుజామున వ్యాయామం కోసం వచ్చేవారికి పచ్చదనం పెంపుపై ఆలోచన వచ్చింది. ఈ విధంగా మాచర్ల పట్టణంలోని ఎస్‌కేబీఆర్ కళాశాల మైదానంలో వ్యాయామానికి వస్తున్న వాకర్లు పచ్చదనాన్ని పెంచే దిశగా కృషి చేస్తున్నారు. ఇటీవల పలువురు వాకర్లు స్వచ్ఛందంగా మొక్కల ఏర్పాటుతో పాటు, వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టారు.



మాచర్లలోని ఎస్‌కేబీఆర్ కళాశాల మైదానం



మొక్క నాటుతున్న వాకర్లు

సంరక్షణకు ప్రత్యేక చర్యలు

ప్రతిరోజు కళాశాల మైదానంలో కాలినడకకు కోసం చాలా మందే వస్తుంటారు. ఇటీవల కొందరు చొరవచూపి మైదానం చుట్టూ మొక్కలు నాటారు. మొదట ఒకరిద్దరు ఈ విషయంలో చొరవచూపినా, ఒకరిని చూసి మరోకరు ముందడుగు వేశారు. ఇలా ఇప్పటికే పదుల సంఖ్యలో మొక్కలు నాటారు. మైదానం విషయంలో అనేక ఇబ్బందులు ఉన్నాయి. ఇటీవల వర్షాలకు పిచ్చిచెట్లు బాగా పెరిగాయి. పశుగ్రాసం కోసం ఇక్కడకు వస్తున్న పశువులు మైదానంలోని మొక్కలను తినేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మొక్కలు నాటుతున్న వాకర్లు వాటి రక్షణకు చర్యలు చేపడుతున్నారు. మొక్కలు నాటిన తరువాత వాటి చుట్టూ ముళ్లచెట్లను అడ్డుగా ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు ప్రస్తుతం వర్షాలు పడుతుండటం మొక్కలకు కలిసొచ్చే అంశం. వర్షాలు పడని సమయంలో వాకర్లు తమతో పాటు తీసుకువచ్చే నీటిని మొక్కలకు పోస్తున్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరికొంతమంది మొక్కలు నాటేందుకు సిద్ధమవుతున్నారు.

సాగర్ నీటిమట్టం 500.10 అడుగులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం ఆదివారం 500.10 అడుగులకు చేరింది. ఇది 115.46 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 400 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 749 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. శ్రీశైలం నీటిమట్టం 783.30 అడుగులకు పెరిగింది. ఇది 21.64 టీఎంసీలకు సమానం. జూరాల, రోజాల నుంచి వచ్చే నీటిచేరిక పూర్తిగా నిలిచిపోయింది.

కోతుల బారి నుంచి రక్షించండి

దుర్గి, న్యూస్‌టుడే : మండల కేంద్రమైన దుర్గిలో గత కొంత కాలంగా కోతులు ఎక్కువగా సంచరిస్తూ గ్రామస్థులను భయభ్రాంతులను గురి చేస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ప్రధానంగా మహిళలు, పిల్లలు వీధుల గుండా వెళుతుంటే వారి వెంటపడి వారి చేతులలోని సంచులను లాక్కోవడం, వారిని బెదిరించడం, గాయపరచడం లాంటి చేష్టలు చేస్తుండడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. గ్రామంలో సుమారు 40కిపైగా కోతులు సంచరిస్తున్నాయి. గృహాల్లో తలుపులు వేయక పోతే డబ్బాలు, తినే ఆహర పదార్థాలు తీసుకువెళ్లడం, వాటిని పాడుచేయడం చేస్తున్నాయి. ఇటీవలే చిన్నారులు, మహిళలపై దాడిచేసి గాయపరచిన సంఘటనలు చోటుచేసుకున్నాయని.. అధికారులు స్పందించి కోతుల బారి నుంచి తప్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రెంటచింతలలో గణపతి లడ్డు ధర రూ.4.90లక్షలు



లడ్డు దక్కించుకున్న పులుసు వెంకటరెడ్డి

రెంటచింతల, న్యూస్‌టుడే: మేజరు పంచాయతీ రెంటచింతల గణపతి లడ్డు రూ. 4.90లక్షలకు పలికి జిల్లాలోనే ప్రథమస్థానం పొందింది. స్థానిక ఆనందపేట కాలనీలో మండల ఉపాధ్యక్షులు గొంటు సుమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాన్ని ఆదివారం రాత్రి ఊరేగింపు నిర్వహించారు. రాత్రి 9గంటల సమయంలో పోలీసు స్టేషను రహదారిలో ఏర్పాటు చేసిన బహిరంగ వేలం పాటలో 50 కిలోల లడ్డు-20 గ్రాముల బంగారు లాకెట్టు కలిపి హైదరాబాదుకు చెందిన పులుసు వెంకటరెడ్డి దక్కించుకున్నారు. గురజాల గ్రామీణ సీఐ శ్రీనివాస్, ఎస్సై సురేష్, స్థానిక ఎస్సై కోటేశ్వరరావు లడ్డు వేలం పాటకు బందోబస్తు నిర్వహించారు.

CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

శ్రీమారుతి క్యాండిల్స్: మైనపుఒత్తులు మీ ద్వారా తయారు చేయించి Byback తీసుకోబడును. రోజుకి 2,700/- సంపాదించుకునే అవకాశం. సం్రప: 73580 90036, 73973 21499.

మీ ఉద్యోగ, వ్యాపారాలకు ఇబ్బంది లేకుండా, పెట్టుబడి లేకుండా అదనపు ఆదాయం సంపాదించుకొనే అవకాశం 18 సం॥ నిండిన వారందరూ అర్హులే 97058 70244.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. సై్క ఇంజినీరింగ్ కం॥, విజయవాడ. ✆ 88972 67259.

7 సం॥ నుండి గుంటూరు అరండల్‌పేటలో విజయవంతంగా సాగుతున్న ఆరోగ్యసంస్థ నందు పెట్టుబడి పెట్టి అత్యధిక లాభం ప్రతినెల పొందే అవకాశం. అగ్రిమెంట్ కలదు. ✆ 98499 89951

EDUCATION

SCHOOLS & COLLEGES

BHMS Management Seat in Karnataka Top Homeopathy College in Dharwad 15L Pkg. Last 2Seats. Ph: 9642197334

HEALTH CARE

AYURVEDIC

సోరియాసిస్ ఎంత తీవ్రముగా ఉన్నా 10రోజులలో తగ్గించబడును. 15రోజుల్లో చుండ్రు తిరిగి రాకుండా చేయబడును. ఒక్క మోతాదుతో త్రాగడు మాన్పించబడును. త్రాగేవారికి తెలియకుండా మాన్పించ వచ్చు. Dr.VRK మూర్తి BAMS B26 Main road, Svn Colony, Guntur. మాతృశ్రీ ఆయుర్వేద నిలయం - 92900 18792.

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. Ph: 9652980056

MARRIAGE SERVICES

బ్రాహ్మణ వధూవరుల తాజా జాబిత: అన్ని వయసుల వారికి, అన్ని శాఖలవారికి తెలుగులో ముద్రించబడినది. సంప్ర సెల్: 9966250595.

కొండా మ్యారేజెస్, NRI, డాక్టర్స్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్‌లకు ప్రత్యేకత, కుబేరా టవర్స్ 15/1, అరండల్‌పేట గుంటూరు, కొండా కోటిరెడ్డి MA ఫిలాసఫి, 94416 61279.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీలలితా హోమ్ కేర్ & నర్సింగ్ సర్వీసెస్, వృద్ధులకు, బెడ్ పేషంట్లకు 24 గం॥లు మీ ఇంటి వద్దనే అన్ని రకముల సేవలు, ఆయాలు, నర్సులు, అటెండర్లను పంపబడును. ✆ 96032 49911/22

REAL ESTATE

AP రాజధానిలో మంగళగిరికి, 4 కి.మీ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు పులింగ్ అనుకొని డ్యూప్లెక్స్ విల్లాస్ 64 లక్షలు ఓపెన్ ప్లాట్స్. గ॥ 9000/- 90% బ్యాంక్ లోన్ ✆ 92464 70909.

FLAT FOR SALE

Ready to occupy 3BHK flats with north and south facings pattabhipuram 1st lane Guntur. ✆ 84979 11123, 99855 11472.

గుంటూరు శ్యామలానగర్‌లో Park Ville Projects వారి లక్ష్మీనిలయం అపార్ట్‌మెంట్ నందు 2 & 3 BHK గ్రేటెడ్ కమ్యూనిటీలో 120 ఫ్లాట్స్ కలవు. ✆ 99633 88996.

సెమిఫినిష్ 23/25లక్షలు, ఫుల్‌ఫినిష్ బ్రాడీపేట/గోరంట్ల 29/37 లక్షలు. బ్యాంక్‌లోన్ పై 2.30 లక్షలు డిస్కౌంట్. ✆ 94905 94855.

LAND FOR SALE

వరి పండు మాగాణి పొలాలు - చీరాలలో 6 ఎకరాలు తారురోడ్డు ప్రక్కన అమ్మకమునకు కలదు. & తెనాలి దగ్గర మండూరు గ్రామములో 2 ఎకరములు అమ్మకమునకు కలదు. Contact Ph: 9490776553, 9437189609.

PLOT FOR SALE

గుంటూరు ఏటుకూరు బైపాస్ నుండి అనంతవరప్పాడు వెళ్ళే దారిలో పడమర ఫేసింగ్ 355 గ॥ (40x80) ఖాళీస్థలం అమ్మకమునకు కలదు. ✆ 98483 49524, 98483 51851.

REPAIRS

LED, LCDలు A/C లు, ఫ్రిజ్‌లు, మైక్రోవోవెన్లు అన్ని కంపెనీలు మీ ఇంటి వద్దనే రిపేర్. Specialist, "LED,LCD" గ్యారంటీగా చేయును. పద్మజా ఎలక్ట్రానిక్స్: 74163 46036.

TO-LET

Tolet - 3 BHK, 1500 S.Ft, 1st Fl, E/F, Full (Finshed Family) Only Near Bhashyam School, Inner Ring Road, Guntur. ✆ 99087 27021.

విద్యానగర్ 1వ లైను R.K టవర్స్‌లోగల 3 B/R House No: 202 అద్దెకు ఇవ్వబడును. ✆ 94405 01827, 73967 39655.

గుంటూరు విద్యానగర్ 3/1 DNo: 4-5-27/6, దీపిక నిలయంలో అప్‌స్టైర్ 2BHK హౌస్ అద్దెకు ఇవ్వబడును. ✆ 94410 77420.

COMMERCIAL

Rent: Ground Floor 3 Shops & First Floor 2000 SFT. For Offices @ Opp Koritepadu Park. Call: 9701999033

JOBS

Wanted Marketing Executives, Civil Engineers for A Precast Pvt Ltd. Contact: 98859 99978

Wanted Gym Trainer (Male/Female) Receptionist for Smart Life Gym Main Road, Brundavan Gardens, Guntur. Cont. 98492 50250

Ladies/ Gent with 10th STD. the Professional Couriers 5/2 Arundalpet, GNT. Cell: 98661 70203.

Required female graduate with Computer Knowledge for a reputed Education Institution at Guntur ✆ 98850 59596.

ప్రముఖ మ్యారేజ్ బ్యూరో నందు మండలాల వారిగా పనిచేయుటకు మార్కెటింగ్‌లో అనుభవం ఉన్నవారు PRO's (M/F) గా కావలెను. 83330 55051, 91608 03575

MNC లైఫ్, ఏజెన్సీ మేనేజర్స్ నెలకు 20 వేలు + కమీషన్ Age: 23-65, Q:10-PG హౌస్‌వైఫ్స్, నిరుద్యోగులు VRS, Retd బ్యాంక్ Emp ఫారిన్ ట్రిప్స్ ✆ 98498 64477.

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

కొత్తగా ప్రారంభించిన కంపెనీలో పనిచేయుటకు హెల్పర్స్, టీమ్ లీడర్స్, సూపర్‌వైజర్స్, ఆపరేటర్స్ కావలెను. జీతం:16,000, OT కలదు. బోనస్ 2000, రూం+ భోజనం ఫ్రీ. Cell: 86881 38695.

Gntలో ఉన్న B.Tech, M.B.A, P.G, డిగ్రీ వారికి ప్రత్యేక అవకాశం. Urgently Req స్పాట్ జాయినింగ్, నో ఇంటర్వ్యూ Con: 88015 76578, 81061 42058.

బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు పార్ట్‌టైం, ఫుల్‌టైం సప్లయర్స్ లిక్కర్ బాయ్స్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. వసతి + భోజన సౌకర్యం కలదు. సంప్ర: 70327 84260.

అమరావతిరోడ్డు హోసన్నమందిరం దగ్గర ప్రీతి ఎంటర్‌ప్రైజెస్ టైల్స్‌షాపు నందు పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి కల్గిన స్త్రీ/పురుషులు కావలెను. ✆ 82475 67818

Foton Decors, విజయవాడ సంస్థకు అనుభవం కల్గిన 3D స్టూడియో మాక్స్ డిజైనర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్ (F) కావలెను. టూవీలర్ తప్పనిసరి. ✆ 93464 19999.

వాటర్ హీటర్స్, మిక్సీలు, గ్రైండర్లు, ఎలక్ట్రిక్ సామానులు రిపేరింగు చేయుటకు మెకానిక్స్ కావలెను. శ్రీలక్ష్మీ ఎంటర్ ప్రైజెస్, స్టేషన్‌రోడ్, గుంటూరు. 81067 67675

శ్రీదేవి లేడీస్ హాస్టల్, బ్రాడిపేట 6/9 గుంటూరు నందు పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి గల లేడి రిసెప్షనిస్ట్ కం అకౌంటెంట్ కావలెను. 94402 57700.

కృష్ణ కుమార్ అగ్రో ప్రోడక్ట్సు బొంతపాడు, డొంకరోడ్‌లోని డాల్‌మిల్ మిషనరీ ఆపరేటర్ (డిప్లమో+ఇంటర్) అకౌంటెంట్స్-2 కావలెను. 98491 35609.

Front ఆఫీసులో పనిచేయుటకు టెలిమార్కెటింగ్ చేయుటకు Females కావలెను. ఆకర్షణీయమైన జీతం: 77999 99569, 77999 99193.

అన్నపూర్ణ మ్యారేజెస్ గుంటూరు హెడ్ ఆఫీస్ మరియు తెనాలి బ్రాంచి ఆఫీస్ నందు Team Leaders, Branch Incharges గా వర్క్ చేయుటకు స్త్రీ అభ్యర్థులు కావలెను. Q: B.Tech/MBA. Age: 25 పైన సంప్ర॥ అరండల్‌పేట 7వ లైను, గుంటూరు. 96406 33359.

గవర్నమెంట్ రికగ్నైజ్డ్ కంపెనీలో పనిచేయుటకు M/F కావలెను. జీ: 6-10K PM. Q: Inter/10th P/F, Age: 26 below. Cont: 73309 36626.

సింగ్‌పూర్, సైప్రెస్, పోలెండ్, మలేషియా మరియు గల్ఫ్ దేశాలలో ఉద్యోగావకాశాలు కలవు. ఆకర్షణీయమైన జీతం+ వసతి. ✆ 93931 50055, 93932 50055.

ప్రముఖ సంస్థనందు పర్మినెంట్‌గా Job చేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ P/F అర్హతగల యువకులు కావలెను. బేసిక్ ఇన్‌కమ్ 8 వేలు, శిక్షణ తరువాత 25 వేలు సంపాదన+ బైక్+ ఫుడ్+ రూమ్ సదుపాయం. సం॥ సెల్: 9000449325.

ప్రముఖ కం॥లో సూ॥వైజర్స్, పాకర్స్, హెల్పర్స్, ITI ఆల్ ట్రేడర్స్ కావలెను. జీ॥ 16 వేలు OT తో ఆపైన. రూం + భో ఫ్రీ. Q: 5th ఆపైన. 9014721651, 8142085478

Google SEO ద్వారా ఇంటి నుంచి లేదా పెద్ద కంపెనీలలో Job చేస్తూ మంచి డబ్బు సంపాదించే అవకాశం కలదు. ✆ 93939 35087.

రైతు & రైతుబిడ్డలకు మాత్రమే తమ ఊరిలోనే ఉంటూ WHO సర్టిఫైడ్ ఆర్గానిక్ గ్రోత్‌బూస్టర్ (అన్ని రకముల పంటలకు బలం మందు) ప్రమోటర్స్ కావలెను. అర్హత: 8వ తరగతి ఆపైన, జీతం: 8 నుండి 16 వేలు + T.A 90003 98053, 988857 10105.

గుంటూరు, మంగళగిరి, చిలకలూరిపేట, మాచర్లలలో గోదావరి 2 వీలర్ ఫైనాన్స్ కంపెనీ కొరకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Cont. Cell: 77998 24333.

అప్లికేషన్స్ వ్రాయుటకు లేడీస్ కావలెను. చేతివ్రాత బాగుండాలి. అర్హత: 10th, జీతం: 7000/- 70327 19106.

ప్రముఖ MNC కంపెనీ నందు అవకాశాలు కలవు. స్పాట్ జాయినింగ్ Qul: B.Tech, Degree, P.G ✆ 94915 83534, 98493 47353.

ప్రముఖ అమరాన్‌బ్యాటరీ కౌంటర్‌లో పనిచేయుటకు 10th పాస్ / ఫెయిల్, 26 సం॥లోపు లోకల్ బాయ్స్ (హెల్పర్స్) కావలెను. జీతం: 9000/- + బేటా లాడ్జి సెంటర్, గుంటూరు. 94949 87575, 70757 67174.

ఎటువంటి పెట్టుబడి లేకుండా నెలకు లక్ష వరకు సంపాదించుకునే గొప్ప అవకాశం. MLM నెట్ వర్కింగ్ లీడర్స్, LIC, మార్కెటింగ్ ఎవరైనాసరే సంప్ర: 99517 73344.

డాటా ఎంట్రీ వర్క్స్. కంప్యూటర్ ఉన్నవారికి పార్ట్/ ఫుల్‌టైం పేజ్ టైపింగ్ వర్క్స్ కలవు. నెలకు 8K-16K సంపాదించే అవకాశం. పేజ్‌కు రూ॥ 80/-. సంప్ర॥ 7396608891.

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudhabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd. ✆ 97016 95555.

శ్రీలంక రామాయణ యాత్ర & శాంకరీదేవితో @ 33,999/- శోభన, ద్వారక, ఉజ్జయిని & ఓంకారేశ్వరితో @ 14,999/- కాకాని హాలిడేస్ ప్రై॥ లిమిటెడ్. ✆ 91779 42424.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలి

ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ నరసింహారెడ్డి సూచన

చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలలను ఉపాధ్యాయులే కాపాడుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చెరుకుపల్లిలో ఎస్టీయూ నాయకులు, ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలోనే పీఆర్‌సీ బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం ముందుకొచ్చిందని తెలిపారు. తన మొదటి లేఖ వల్ల సీపీఎస్ ఉద్యోగులకు ప్రయోజనం కలిగిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో అనేక సంస్కరణలు వస్తాయన్నారు. ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రిన్సిపల్, నియోజకవర్గానికి ఒక విద్యా శాఖాధికారి, ప్రతి జిల్లాకు ఇద్దరు డీఈవోలను ఏర్పాటు చేసేందుకు కసరత్తు జరుగుతోందన్నారు. 150 ఆదర్శ పాఠశాలలను ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం చేయడం, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు పదోన్నతులు, ఆ పాఠశాలల్లో నూతన నియామకాలకు సంబంధించిన ప్రభుత్వ ప్రకటనలు త్వరలో విడుదలవుతాయని చెప్పారు. కేంద్రం త్వరలో తీసుకురానున్న విద్యారంగ చట్టాలను ఉపాధ్యాయులు పరిశీలించాలని సూచించారు. 50 ఏళ్లు దాటిన కేంద్ర ఉద్యోగులు సామర్థ్యపు ధ్రువ పత్రం సమర్పించాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ప్రతిభా పరీక్షలో నెగ్గాల్సి ఉంటుందని, అప్పుడే పదోన్నతులు ఉండేలా చట్టాన్ని కేంద్ర రూపొందిస్తోందన్నారు.



ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ నరసింహారెడ్డి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరచాలని చూస్తున్న జీవోలకు వ్యతిరేకంగా ఈ నెల 29న అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు షణ్ముర్తి ఉపాధ్యాయులను కోరారు. పటిష్ఠ నాయకత్వంతో సంఘాన్ని మహోన్నతంగా తీర్చిదిద్దామని ఎస్టీయూ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎమ్మార్కే మూర్తి అన్నారు. సమావేశానికి మండల శాఖ అధ్యక్షుడు అసీఫ్ ఆలీ అధ్యక్షత వహించారు. రాష్ట్ర నాయకులు సుధీర్ బాబు, కోడే గౌరీశంకర్, జె.శ్రీనివాస్, జిల్లా నాయకులు వీవీ.శ్రీనివాస్, ఎస్.రామచంద్రయ్య, మెఖమాటం రామారావు, ఉపాధ్యాయులు పి.లాజర్, షాజాద్, ఎంఎస్ఆర్, కేసన కోటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి జిల్లాలో అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్ర

గుంటూరువారితోట, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ బాధితులు ఆర్థికంగా అన్ని విధాల నష్టపోయారని అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. కొత్తపేట మల్లయ్య లింగం భవన్‌లో ఆదివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బాధితులు మానసికంగా రోజురోజుకి కుంగిపోతున్నారన్నారు. ఆత్మహత్యల వైపునకు దారితీసే పరిస్థితులను యాజమాన్యం కల్పిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం సైతం బాధ్యతా రహితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. గతంలో అమరణ దీక్షలు చేస్తున్న క్రమంలో 15 రోజుల్లో పక్రియ ప్రారంభిస్తామని, రెండు నెలల్లో ఒక కొలిక్కి తీసుకువస్తామని ప్రకటించి 5 నెలలు గడిచిందని ధ్వజమెత్తారు. బాధితుల పక్షాన అండగా నిలిచేందుకు తలపెట్టిన అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య బస్సు యాత్ర ఈనెల 28న జిల్లాలోని రేపల్లెకు చేరుతుందని, సాయంత్రం బహిరంగ సభ ఉంటుందని అన్నారు. 29 ఉదయం పొన్నూరు, తెనాలిలో, మధ్యాహ్నం ఒంటి గంటకు మంగళగిరి, సాయంత్రం 4 గంటలకు గుంటూరు నగరంలోని మహిమాగార్డెన్స్‌లో బహిరంగ సభ, 30వతేదీ ఉదయం 10 గంటలకు సత్తెనపల్లి, మధ్యాహ్నం పిడుగురాళ్ళ, గురజాల, సాయంత్రం 4 గంటలకు మాచర్లలో బహిరంగ సభ, 31న ఉదయం వినుకొండ, నరసరావుపేట, చిలకలూరిపేటలో సాయంత్రం 5 గంటలకు జరిగే బహిరంగతో జిల్లా యాత్ర ముగుస్తుందని అన్నారు. నగర గౌరవాధ్యక్షుడు కోట మాల్యాద్రి మాట్లాడుతూ బాధితుల ఆత్మహత్యలను నివారించాలని డిమాండ్ చేశారు. మరణించిన బాధిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. చిన్న మొత్తాల పొదుపుదారులకు 1,180 కోట్ల రూపాయలను అడ్వాన్సుగా చెల్లించి ఆదుకోవాలని కోరారు. సంఘ జిల్లా కార్యదర్శి ఆగస్టీన్ మాట్లాడారు.

ఆరోగ్య సహాయ పథకంతో ఉద్యోగుల జీవితాలకు భరోసా

పీసీ, హెచ్‌సీ రాష్ట్ర అధ్యక్షులు మార్పు కోటయ్య

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆబ్కారీ శాఖలో పని చేసే ఉద్యోగుల జీవితాల భరోసాకు ఆరోగ్య సహాయ పథకం ఎంతగానో దోహదపడుతుందని ఆశాఖ కానిస్టేబులు, హెడ్ కానిస్టేబులు (పీసీ, హెచ్‌సీ) అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మార్పు కోటయ్య అన్నారు. ఆదివారం నగరంలోని ఓ హోటల్‌లో ఆబ్కారీశాఖ సిబ్బందికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య సహాయ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మార్పు కోటయ్య మాట్లాడుతూ పోలీసుశాఖలో ఆరోగ్య భద్రత పథకం మాదిరిగా ఆబ్కారీశాఖ ఉద్యోగులకు ఆరోగ్య సహాయత పథకంలో రూ.300 చెల్లించి చేరితే ఆ ఉద్యోగితోపాటు వారి కుటుంబ సభ్యులకు యేడాదిలో రూ. 5 లక్షల వరకు వైద్య పరీక్షలు, శస్త్రచికిత్సలకు అందిస్తారని తెలిపారు. కానిస్టేబులు నుంచి ఉన్నతాధికారుల వరకు, పరిపాలనా ఉద్యోగులకు ఈ పథకంలో సేవలు వినియోగించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు మాట్లాడుతూ ఈ పథకంలో చేరిన సభ్యులకు అనుకోనివిధంగా ప్రమాదం జరిగి మృతి చెందితే వారి కుటుంబాలకు రూ. 12 లక్షల బీమా నగదు చెల్లిస్తారని తెలియజేశారు. జనరల్ సెక్రటరీలు రమణ, శేఖర్, శీనివాసరావు, శీనయ్యలు మాట్లాడుతూ ఆబ్కారీశాఖలోని ఉద్యోగులు అందరూ ఆరోగ్య సహాయతపై అవగాహన పెంచుకొని వెంటనే సభ్యులుగా చేరాలని కోరారు.



మాట్లాడుతున్న మార్పుకోటయ్య

జిల్లా కార్యవర్గ సభ్యులు జీఎస్‌యం రావు, రవిశంకర్, శంకర్‌లు మాట్లాడుతూ పథకంలో చేరిన వ్యక్తి సాధారణ మృతి చెందితే రూ. 1 లక్ష వరకు బీమా నగదు అందిస్తారని చెప్పారు. సదస్సుల్లో జిల్లాలోని ఆబ్కారీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 84, రిటైల్ ధర - 99, చికెన్ విత్ స్కిన్ - 139, చికెన్ స్కిన్‌లెస్ - 163.
కృష్ణా జిల్లాలో: బ్రాయిలర్ ఫారం ధర - 84, రిటైల్ ధర - 99, చికెన్ విత్ స్కిన్ -139, చికెన్ స్కిన్‌లెస్ - 163.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 91, 99, 110, చికెన్ విత్ స్కిన్- 176, చికెన్ స్కిన్‌లెస్- 186.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59 పై॥.
★ నెక్ విజయవాడ ఆఫీస్: Ph: 0866 - 6582559.

గురువంటే.. ఆయనే!

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయునిగా గోరంట్ల

అంతకుముందు 67 అవార్డులు కైవసం

కాకుమాను, న్యూస్‌టుడే: గురువుకు పర్యాయంగా నిలిచిన ఆయన.. విద్యాభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేశారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు అంటే ఎవరికీ తీసిపోరని నిరూపించారు. తాను పనిచేసిన పాఠశాలల్లో విద్యార్థుల ఉన్నతికి అహర్నిశలు శ్రమించడమే కాకుండా... ఆయా పాఠశాలలను ఉన్నత స్థానాల్లో నిలబెట్టారు. మొన్నటి వరకు పనిచేసిన బీకేపాలెం పాఠశాలను ఏకంగా జాతీయ స్థాయిలో స్వచ్ఛ పాఠశాల నిలిపారు. సెప్టెంబరు 5వ తేదీన దిల్లీలో ఆ పాఠశాలకు స్వచ్ఛ పురస్కారం దక్కనుండగా.. ఇప్పుడు ఆయన అదే వేదికపై రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ చేతుల మీదుగా జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు తీసుకోనున్నారు. కాకుమాను మండలం బీకేపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన గోరంట్ల శ్రీనివాసరావు జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డుకు ఎంపికయ్యారు. రాష్ట్రంలో ఆరుగురు ఉపాధ్యాయులు ఈ పురస్కారం దక్కించుకోగా, అందులో మొదటి స్థానంలో శ్రీనివాసరావు నిలిచారు. పొన్నూరు మండలం నిడుబ్రోలు రైలుపేటకు చెందిన గోరంట్ల శ్రీనివాసరావు బీఎస్సీ డిగ్రీ పట్టాతో పాటు రెండు ఎంఏలు, ఎంఈడీ, ఎంఫిల్ చేశారు. 1989 సంవత్సరంలో ఉపాధ్యాయుడుగా ఉద్యోగంలో చేరారు. నాటి నుంచి అనేక పాఠశాలల్లో విద్యార్థులకు వసతులు, సౌకర్యాలు కల్పించి, ప్రైవేటు స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దారు. ఆయన అంతకుముందు రాష్ట్ర, జిల్లా స్థాయిలలో 67 అవార్డులు కైవసం చేసుకున్నారు. ముగ్గురు విద్యాశాఖ మంత్రులు, కలెక్టర్ల చేతుల మీదుగా లెక్కలేనన్ని అవార్డులు అందుకొని, మార్వెలెస్ బుక్ ఆఫ్ ఇండియా పుస్తకంలో స్థానం దక్కించుకున్నారు. ఈదులపల్లి, కోమలి, వంగిపురం, యనమదల, కాకుమాను మండలం బీకేపాలెంలలో పనిచేశారు. బీకేపాలెం పాఠశాలను ఎంతో అభివృద్ధి చేసినందుకుగాను ఆయనకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం గమనార్హం.



గోరంట్ల శ్రీనివాసరావు

గెలుపోటములు సమానమే

ముగిసిన వాలీబాల్ పోటీలు



సీనియర్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచిన నూజివీడు హెచ్‌డీపీ పాఠశాల జట్టు

నల్లపాడు (గ్రామీణ గుంటూరు), న్యూస్‌టుడే: ఆటల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని అంతర్జాతీయ వాలీబాల్ క్రీడ చీఫ్ రిఫరీ డానియల్ అన్నారు. నగర శివారు నల్లపాడు లయోలా స్కూల్‌లో గత రెండు రోజులుగా జరుగుతున్న ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లోని ఐసీఎస్ఈ, ఐఎస్‌సీ సిలబస్ పాఠశాలల వాలీబాల్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డానియల్ మాట్లాడుతూ పోటీల్లో పాల్గొన్న ప్రతిఒక్కరూ విజేతలేనన్నారు. ఇరు జట్ల మధ్య తుది పోరు రసవత్తరంగా సాగిందన్నారు. లయోలా పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ ఆంథోని మాట్లాడుతూ నాలుగేళ్లుగా వాలీబాల్ పోటీలు తమ పాఠశాలలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఇక్కడికి విచ్చేసిన క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. విజేతలకు ఈనెల 30న హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో జరిగే వేడుకలో బహుమతి ప్రదానోత్సవం ఉంటుందని వెల్లడించారు. అంతకుముందు జరిగిన పోటీల్లో సీనియర్స్ విభాగంలో నూజివీడు ఎస్‌డీఏ హైయ్యర్ సెకండరీ పాఠశాల జట్టు, ప్రత్యర్థి ఫ్యూచర్ కిడ్స్ పబ్లిక్ స్కూలు, రాజమండ్రిపై 19 పాయింట్లతో విజయం సాధించింది. జూనియర్ విభాగంలో హైదరాబాద్‌లోని మలక్‌పేట సెయింట్ జోసఫ్ పాఠశాల జట్టు, ప్రత్యర్థి హైదరాబాద్‌కే చెందిన సెయింట్ ఆన్స్ జట్టుపై 9 పాయింట్లతో గెలుపొందింది. విజేతలను డానియల్, ఆంథోని, ఐవోబీ మేనేజర్ సాయికిశోర్ అభినందించారు. అర్జున అవార్డు గ్రహీత సింగారావు, ఫాదర్ ఆంధ్రూస్, ఫాదర్ సునీల్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించిన హైదరాబాదుకు చెందిన సెయింట్ జోసఫ్ స్కూల్ జట్టు

ఇకపై పక్కాగా ఉపాధి హామీ వివరాలు..!





గ్రామ, మండల స్థాయిలో ప్రత్యేక రిజిస్టర్లు

పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు బాధ్యులే

శావల్యాపురం, న్యూస్‌టుడే

గ్రామాల్లో ప్రజలు పనుల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఉండేందుకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా కూలీలకు పనులు చూపడమే కాకుండా వారికి జీవనోపాధి కల్పించడం, గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఇంతవరకు బాగానే ఉన్నా ప్రస్తుతం గ్రామాల్లో ఈ పథకం నిర్వహణపై పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. ప్రజాప్రతినిధులు తమ ఇష్టానుసారంగా నిధులను ఖర్చు చేయడం, ఇందుకు లెక్కలు లేకపోవడంతో దుర్వినియోగం ఎక్కువగా జరుగుతోంది. వీటన్నింటిని పరిశీలిస్తున్న కేంద్ర ప్రభుత్వం పథకం నిర్వహణకు అవసరమైన రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీచేసింది.



ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

జిల్లాలో ఇదీ పరిస్థితి...

జిల్లాలో 57 మండలాల్లో 1016 పంచాయతీలున్నాయి. 7.68లక్షలు జాబ్‌కార్డులు ఉండగా, 40,682 శ్రమశక్తి సంఘాలు ఉన్నాయి. మొత్తం 6.81 లక్షల మంది పనులకు వస్తున్నారు. ఈ పథకం నిర్వహణకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నప్పటికీ వీటిలో పారదర్శకత, పర్యవేక్షణ పూర్తిగా లోపించింది. అధికారులు సైతం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇకపై వీటన్నింటికి స్వస్తి పలికి ఉపాధి వివరాలను గ్రామ, మండలస్థాయిలో తప్పని సరిగా దస్త్రాలు నిర్వహించుకునేలా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

గ్రామస్థాయిలో..

కేంద్ర ప్రభుత్వ బృందం త్వరలో జిల్లాల్లో జరిగిన పనులను పరిశీలించనున్న నేపథ్యంలో సిబ్బంది దస్త్రాల తయారీలో నిమగ్నమయ్యారు. పథకంలో భాగంగా గ్రామాల్లో చేయాల్సిన, చేయనున్న పనులకు సంబంధించిన 7 రిజిస్టర్లు పక్కాగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. పంచాయతీ స్థాయిలో వీటిని నిర్వహించాలని, ఇందుల్లో క్షేత్రసహాయకుడు పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహించేలా ఆదేశాలు వచ్చాయి.

ఎలా నమోదు చేయాలంటే..

- పనివారి నివేదికలను తయారుచేయాలి. ప్రతి పనికి సంబంధించి ఫోటోలతో పాటు, పని పూర్తి వివరాలు నమోదు చేయాలి. ప్రతిపాదనలతో మొదలుకుని అంచనా తయారీ, ఆమోదం, మార్పులు, ఎంత మంది కూలీలు వస్తున్నారు, చేసిన ఖర్చు, పనులను ఏఏ తేదిల్లో ఎవరు పర్యవేక్షించారనే సమాచారాన్ని నమోదుచేయాలి.
- పుస్తకాల్లో నమోదు చేసిన అంశాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలి
- జాబ్‌కార్డుదారుల వివరాలను నమోదు చేసుకుని వారు ఏయే పనులు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారనే వివరాలు రాయాలి
- మండలస్థాయి రిజిస్టర్లను ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించాలి.
- కూలీల హాజరు, వేతనాలు చెల్లింపు, ఆయా గ్రామాల్లో చేసిన పనుల నాణ్యతకు సంబంధించిన వివరాలు నమోదుచేయాలి.
- సామాజిక తనిఖీ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలు, ప్రజలు లేవనెత్తిన అంశాలను సైతం నమోదు చేయాలి
- ఈ దస్త్రాలను ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉన్నతాధికారులు పర్యవేక్షించాలి.

ఫిర్యాదులపై చర్యలు

ఉపాధి పనులపై గ్రామాల్లో ఫిర్యాదులు వస్తాయి. వేతనాలు రావడం లేదని, కొలతలు సక్రమంగా తీయడం లేదని, మస్టరు వేయలేదని, సదుపాయాలు లేవని సమస్యలను పలువురు ప్రస్తావిస్తారు. వీటికి తోడు క్షేత్రసహాయకుడి అక్రమాలపై పలు ఆరోపణలు వస్తున్నాయి. వీటిపై అధికారులు విచారణ జరిపి ఏం చర్యలు తీసుకున్నారో వివరాలను తెలియజేసేలా ప్రత్యేక రిజిస్టరు నిర్వహించాల్సి ఉంటుంది. ఇకపై గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనులు చేపట్టే వివరాలు, పంచాయతీకి తెలిసేలా ఉండాలి. లేకపోతే పంచాయతీ కార్యదర్శిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారు. పనులను విధిగా పరిశీలించి నివేదికలను రూపొందించాలి. ఎలాంటి లోపాలు జరిగినా పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవోలనే బాధ్యులను చేయనున్నారు.

నిర్వహణ బాధ్యతలు చేపట్టాం



కేంద్ర ప్రభుత్వం సూచించిన విధంగా ఇప్పటికే మండల కంప్యూటరు కార్యాలయంలో ఉన్న వివిధ పంచాయతీలకు సంబంధించిన ఉపాధి హామీ పథకం రిజిస్టర్లను నిర్వహించేలా చర్యలు చేపట్టాం. గ్రామాల్లో మొదలుపెట్టిన పనులు, ఖర్చుచేసిన మొత్తం, కూలీల వివరాలు అన్నీ పూర్తిస్థాయిలో నమోదు చేసేలా ఇప్పటికే క్షేత్రసహాయకులకు శిక్షణనిచ్చాం.

-సురేంద్ర, ఏపీడీ, వినుకొండ

ప్రదర్శనలతో పశు సంపదకు ప్రోత్సాహం

గ్రామీణ ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: పోటీ ప్రదర్శనలతో ఒంగోలు జాతి పశు సంపదకు ప్రోత్సాహం ఉంటుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే రావెల కిశోర్‌బాబు అన్నారు. ఎన్టీఆర్ మెమోరియల్ ఆధ్వర్యంలో ప్రత్తిపాడులోని కాకాని వెంకట్రామయ్య క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఒంగోలు జాతి ఎడ్ల ప్రదర్శన పోటీలు ఆదివారం మూడో రోజుకు చేరుకున్నాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే రావెల కిశోర్‌బాబు వ్యవసాయ విభాగంలో ప్రదర్శన పోటీలను ప్రారంభించి, రెండు పళ్ల విభాగంలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందించారు. ఈ నగదును గుంటూరు, కొత్తపేటకు చెందిన జి.ప్రసాద్‌బాబు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు అనిల్‌చౌదరి (సిద్ధాంతి), తెదేపా నాయకులు జి.వెంకటేశ్వరరావు, వట్టిచెరుకూరు మండలం చమళ్లమూడికి చెందిన ఎం.మల్లేశ్వరరావు, ప్రత్తిపాడు వాసి కె.వెంకట్రామయ్య జ్ఞాపకార్థం కుమారుడు కె.సురేష్ బాబు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ సి.శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యులు డి.భాగ్యారావు, తెదేపా మండల అధ్యక్షులు జి.శివరామప్రసాదు తదితరులు హాజరయ్యారు.

4 పళ్ల విభాగంలో కృష్ణా ప్రథమం : శనివారం రాత్రి 11 గంటలకు ముగిసిన నాలుగు పళ్ల విభాగం పోటీల్లో మొత్తం 15 ఎడ్ల జతలు పాల్గొన్నాయి. కృష్ణా జిల్లా ఘంటసాల మండలం, దావిపర్రు గ్రామానికి చెందిన బొందలపాటి కోటేశ్వరరావు ఎడ్ల జత ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. ద్వితీయ స్థానంలో సదా ఆంజనేయ గౌడ్ ఎడ్ల జత (సింగనామ్‌పల్లి గ్రామం, ప్యాపిలీ మండలం, కర్నూలు జిల్లా), మూడో స్థానంలో వట్టికాలు భార్గవ్ చౌదరి ఎడ్లజత (లింగాపురం గ్రామం, అమరావతి మండలం, గుంటూరు), నాలుగు మారెళ్ల మోక్షారెడ్డి ఎడ్లజత (వాసదేవాపురం గ్రామం, రాజుపాలెం మండలం, కడప), అయిదో స్థానంలో చిలకపాటి రాజీవ్ ఎడ్లజత (మెట్లపలి గ్రామం, గన్నవరం మండలం, కృష్ణా) నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు.



ఎడ్ల యాజమానులకు జ్ఞాపికలు అందజేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌బాబు

6 పళ్ల విభాగంలో గుంటూరుకు మొదటి స్థానం: 6 పళ్ల విభాగం పోటీలో మొత్తం 11 ఎడ్ల జతలు పాల్గొన్నాయి. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నవలూరు గ్రామానికి చెందిన బత్తుల శ్రీనివాసరావు ఎడ్ల జత ప్రథమ స్థానంలో నిలిచినట్లు నిర్వాహకులు పమిడి అంజయ్య చౌదరి, సొసైటీ అధ్యక్షులు కాకాని సురేష్ బాబు చెప్పారు. రెండో స్థానంలో

ఒంగోలు జాతి ఎడ్ల పోటీలో వక్తలు

తెలంగాణ రాష్ట్రం సూర్యపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన సుంకి సురేంద్రరెడ్డి ఎడ్ల జత నిలిచింది. తృతీయ స్థానంలో మేకా కృష్ణమెహన్, వేమూరి మౌర్య చంద్ర ఎడ్లజత (ఘంటసాల, కృష్ణా), నాలుగో స్థానంలో చింతలపూడి రామారావు ఎడ్లజత (గొల్లపూడి గ్రామం, పర్చూరు మండలం, ప్రకాశం), అయిదో స్థానంలో మోజాల వెంకట దుర్గారావు ఎడ్ల జత (పెట్రువారిపాలెం గ్రామం, నర్సరావుపేట, గుంటూరు) నిలిచాయని నిర్వాహకులు వివరించారు.



అందిపుచ్చుకుంటే..

కొలువుల పండగే!

ప్రతి రంగంలోనూ డిజిటలీకరణ.. సమాచార సాంకేతిక పరిజ్ఞానం(ఐటీ) వినియోగంతో సైబర్ భద్రత కీలకంగా మారింది. హ్యాకర్ల నుంచి విలువైన సమాచారాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు, ప్రైవేటు రంగం కంపెనీలపై పడింది. అయితే, సైబర్ దాడుల ఉద్ధృతి నిరోధించే నిపుణుల కొరత ఎక్కువగా ఉంది. ఈ రంగంలో విద్యార్థులు అవకాశాలు అందిపుచ్చుకుంటే ఉపాధికి ఢోకా ఉండదు. సైబర్ భద్రత కోర్సులకు డిమాండ్ పెరిగినా జిల్లాలో ఎక్కడా విశ్వవిద్యాలయాల్లోగాని, ఇంజినీరింగ్ కళాశాలల్లోగాని ఈ కోర్సు బోధించటం లేదు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నాస్కామ్‌లాంటి సంస్థలతో కలిసి కోర్సులు ప్రారంభించి బోధనా నైపుణ్యాలపై అధ్యాపకులు, ఆచార్యులకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉంది.

- ❖ అపార అవకాశాలకు నిలయంగా సైబర్ భద్రత
- ❖ ఎంటెక్ కోర్సులకు డిమాండ్
- ❖ ప్రభుత్వం, విశ్వవిద్యాలయాలు దృష్టిసారిస్తే మేలు

బాపట్ల, న్యూస్‌టుడే

జిల్లాలో 50 ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలల్లో 65 వేలకు పైగా విద్యార్థులు వివిధ బీటెక్ కోర్సులు చదువుతున్నారు. ఐటీ రంగంలో సాధారణ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉద్యోగ అవకాశాలు తగ్గుముఖం పట్టాయి. ఐటీ దిగ్గజ సంస్థలు సైతం కొత్తగా ఉద్యోగ నియామకాలు కొంతమేర తగ్గించాయి. కంపెనీలు కోరుకొంటున్న విధంగా ఇంజినీరింగ్ పట్టభద్రుల్లో ఉద్యోగ సామర్థ్యం ఉండటం లేదు. ఐటీ రంగంలో కొత్త తరహా ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయి. వాటిలో సైబర్ భద్రత భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్(నాస్కామ్) నిర్వహించిన సర్వేలో తేలింది.

> ఇంజినీరింగ్ పూర్తిచేసిన వారిలో 5 శాతం మందికే మంచి ఉద్యోగాలు లభిస్తున్నాయి. చాలామంది చదువుకు సంబంధం లేని ఉద్యోగాలు చేస్తూ కాలం నెట్టుకొస్తున్నారు. కొందరిలో వృత్తి నైపుణ్యాలు ఏ మాత్రం ఉండటం లేదు.




కంప్యూటర్ ల్యాబ్‌లో విద్యార్థుల సాధన

వినియోగంతోపాటు పెరిగిన నేరాలు

స్మార్ట్‌ఫోన్లు అందరికీ అందుబాటులోకి వచ్చాయి. ఈ ఫోన్ ద్వారా నెట్ బ్యాంకింగ్, ఆన్‌లైన్‌లో వ్యాపార కార్యకలాపాల నిర్వహణ, కొనుగోళ్లు పెరిగాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెరుగుతోంది. అదే సమయంలో సైబర్ నేరాలు అధికమవుతున్నాయి. ప్రజల బ్యాంకు ఖాతాల నుంచి వారి ప్రమేయం లేకుండానే రూ.వేలల్లో నగదు మాయమవుతోంది. రక్షణరంగం, అంతరిక్షరంగం, పోలీస్‌శాఖ, బ్యాంకింగ్, రైల్వే, వైద్యశాలలు, ప్రైవేటు కంపెనీల కంప్యూటర్లు, వెబ్‌సైట్లు హ్యాకింగ్‌కు గురై విలువైన సమాచారం సైబర్ దొంగల చేతుల్లోకి వెళ్లిపోతోంది. ప్రజలకు చెందిన ఆధార్ సమాచారం సైతం హ్యాక్ చేస్తున్నారు. కంప్యూటర్లలో నిక్షిప్తం చేసిన సమాచారం భద్రంగా ఉండేందుకు ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో నిపుణుల కొరత ఏర్పడింది. 2019 నాటికి దేశంలో లక్షల్లో నిపుణులు కావాలని నాస్కామ్ సర్వే వెల్లడించింది. ప్రముఖ కంపెనీల్లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ స్థాయిలో వీరికి జీతభత్యాలు చెల్లించనున్నారు.

అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణ అవసరం

ఇంజినీరింగ్ బీటెక్ చేసిన విద్యార్థులు ఆ తరవాత సైబర్ భద్రతపై ఎంటెక్ లేదా పీజీ డిప్లొమా కోర్సులు చేస్తే అంతర్జాతీయ, జాతీయ కంపెనీల్లో, ప్రభుత్వ రంగంలో సైబర్ నిపుణుడిగా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు. ప్రస్తుతం ఈ కోర్సులకు మంచి డిమాండ్ ఉంది. అదే సమయంలో ఈ కోర్సులు బోధించేందుకు బోధన నిపుణుల కొరత ఉంది. దీనిపై కళాశాలల ఆచార్యులు, అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. మన రాష్ట్రంలో ఈ కోర్సులు బోధించే విశ్వవిద్యాలయాలుగాని, కళాశాలలుగాని లేవు. స్థానికంగా కోర్సులు బోధించకపోవడం వల్ల విద్యార్థులు చెన్నై, బెంగళూరు, పుణే వెళ్తున్నారు. ఐఐటీ గువహటి, మద్రాస్, ముంబయి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్(ఐఐఎస్‌సీ), ఇన్‌ఫర్మేషన్ సెక్యూరిటీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్స్ (ఐఎస్ఆర్‌డీసీ)లో సైబర్ సెక్యూరిటీ కోర్సులు అందిస్తున్నారు.







నాస్కామ్ సహకరిస్తోంది

సైబర్ నిపుణుల అవసరాన్ని ముందుగానే గుర్తించిన నాస్కామ్ అందుకనుగుణంగా ప్రణాళికలు రూపొందించి ఇంజినీరింగ్ విద్యార్థులను ఎథికల్ హ్యాకర్లుగా తీర్చిదిద్దటానికి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. నిపుణులను కళాశాలలకు పంపించి ఇంజినీరింగ్ విద్యార్థులకు కార్యశాలల నిర్వహణ ద్వారా హ్యాకింగ్ గురించి అవగాహన కల్పిస్తున్నారు. బీటెక్ పూర్తయ్యే సమయానికి విద్యార్థులు ఎథికల్ హ్యాకర్లుగా ఎదిగి సైబర్ దాడుల నుంచి కంప్యూటర్లు, డేటాబేస్‌లను రక్షించే నైపుణ్యాన్ని సాధిస్తున్నారు.

- చక్రధర్, సీనియర్ ఆచార్యుడు

పూర్తిస్థాయిలో అమలు చేయాలి

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్న నేపథ్యంలో సైబర్ భద్రత రంగంలో వస్తున్న ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవటానికి విద్యార్థులు సిద్ధమవుతున్నారు. అయితే, ఏ కళాశాలలోగాని, విశ్వవిద్యాలయంలోగాని పూర్తిస్థాయిలో సైబర్ భద్రత కోర్సులు లేవు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన కార్యశాలకు హాజరై నాస్కామ్ నిపుణుల వద్ద శిక్షణ పొందాను. ఎంటెక్‌లో ప్రత్యేక కోర్సులు అందుబాటులోకి తెచ్చి బోధనా నిపుణులను నియమిస్తే ఇక్కడే చేరి నేర్చుకోవటం ద్వారా లబ్ధి పొందవచ్చు.

- పృథ్వీతేజ, ఇంజినీరింగ్ విద్యార్థి



అధ్యాపకులకు శిక్షణ ఇస్తున్నారు

సైబర్ భద్రత కోర్సులు అనేవి కొత్తగా రూపొందాయి. ఆచార్యులు లేదా అధ్యాపకుల్లో చాలా మందికి ఈ కోర్సులపై పూర్తిస్థాయిలో అవగాహన లేదు. ఈ కోర్సులకు ప్రత్యేకంగా కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దీనికి ప్రభుత్వ సాయం, సహకారం అవసరం చాలా ఉంది. ఈ విశ్వవిద్యాలయాలు, జేఎన్టీయూకే ప్రత్యేక చొరవ తీసుకోవాలి. **- నాగార్జున, సహాయక ఆచార్యుడు**



నూతన కోర్సులపై విద్యార్థుల ఆసక్తి

జిల్లాలోని తాడేపల్లి సమీపంలో వడ్డేశ్వరంలోని కేఎల్‌యూలో బెంగళూరుకు చెందిన ప్రైవేటు సంస్థ సహకారంతో ఏడాది, మూడేళ్ల సైబర్ సెక్యూరిటీ డిప్లొమా కోర్సులను బోధిస్తున్నారు. తెలంగాణలోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇప్పటికే ఈ కోర్సు ప్రారంభించగా, జేఎన్‌టీయూ హెచ్‌లో ఈ ఏడాదిలో విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించారు. విద్యార్థులు సైతం ఈ కోర్సులపై ఆసక్తి చూపుతున్నారు. నాస్కామ్ ఆధ్వర్యంలో బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో ఇటీవల సైబర్ భద్రత, ఎథికల్ హ్యాకింగ్‌పై ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులకు రెండ్రోజుల కార్యశాల నిర్వహించారు. దీని ద్వారా విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. సైబర్ భద్రతా నిపుణుడిగా ఎదగాలంటే ఈ శిక్షణ మాత్రమే సరిపోదు. బీటెక్ సిలబస్‌లో సైబర్ సెక్యూరిటీ కోర్సును చేర్చడంతో పాటు ఎంటెక్‌లో ప్రత్యేక కోర్సుగా ప్రభుత్వం ప్రవేశపెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు.




హ్యాకింగ్‌పై అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపల్ సుధాకర్

బోధనా నిపుణులు కావాలి



ప్రస్తుతం ప్రతి నిమిషానికి ఐదు లక్షల సైబర్ దాడులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సైబర్ భద్రత అనేది చాలా కీలకంగా మారింది. నిపుణుల కొరత బాగా ఉంది. విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశాలల్లో సైబర్ భద్రత కోర్సులు ప్రవేశపెట్టే ముందు బోధన నిపుణులను సిద్ధం చేయాలి. దీని కోసం ఈ కోర్సుల బోధనపై ఆచార్యులు, అధ్యాపకులకు అవగాహన కల్పించి నిపుణులతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి.

- నజీర్, సీఎస్ఈ విభాగాధిపతి, బీఈసీ



మనం ఎవరింటికైనా వెళ్తే ఇంటి ముందు ఏ పూల మొక్కలో.. లేదా అందాన్నిచ్చే కుండీ మొక్కలో కనిపిస్తాయి.. కానీ, చెరుకుపల్లి మండలం గూడవల్లి గ్రామంలోని వైఎస్సార్ ప్రసాద్ ఇంటికెళ్తే మాత్రం కాస్త విన్నూతంగా.. కాస్త ఆశ్చర్యంగా ఇంటి ముందు గుత్తులు గుత్తులుగా వేలాడుతున్న ద్రాక్ష పందిరి కనిపిస్తోంది. పచ్చని, ఎర్రని ద్రాక్ష గుత్తులు మనల్ని లోపలికి రమ్మంటూ స్వాగతం పలుకుతున్నట్లుంటాయి. పచ్చదనంపై ఉన్న మక్కువతో తన ఇంటి నిండా మొక్కలు పెంచుతూ నందనవనంలా మార్చారు. శీతల ప్రాంతాల్లో సాగయ్యే ద్రాక్ష, ఇతర పండ్ల మొక్కలు సాగుచేస్తూ తన అభిరుచి చాటుతున్నారు.

సాగు సఫలం!


- ప్రకృతి సేద్యంతో మొక్కల పెంపకం
- విరగ్గాసిన ద్రాక్ష.. ఆకట్టుకొంటున్న జామ

వైఎస్సార్ ప్రసాద్ ఎంఎన్ఎం ఉన్నత పాఠశాలలో వ్యాయామోపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్నారు. తమ పాఠశాలలో విద్యార్థుల చేత మొక్కలు నాటిస్తూ సంరక్షిస్తున్నారు. అదే స్ఫూర్తితో ఇంటి వద్ద కూడా మొక్కలు నాటాలని భావించారు. విభిన్నంగా ఆలోచించి గత నవంబరులో బాపట్ల నర్సరీ నుంచి కొన్ని ద్రాక్ష మొక్కలు తెచ్చారు. వాతావరణ ప్రభావంతో వాటిలో రెండు మొక్కలు బతకగా మిగతావి ఎండిపోయాయి. ఇంటి ముందు పందిరి ఏర్పాటు చేసి పందిరికి పాకేలా చేశారు. నేడు అవి కాపునకు వచ్చి పందిరి నిండా గుత్తులు గుత్తులుగా విరగ్గాసి అందంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం కాయలన్నీ పక్వానికి వచ్చి కోతకు సిద్ధంగా ఉన్నాయి. డెల్టా ప్రాంతంలో ద్రాక్ష మొక్కలు పెరగడం చాలా అరుదు అని కావూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల జీవశాస్త్ర అధ్యాపకుడు రత్నశేఖర్ తెలిపారు.

ఆర్నెల్లకే కాపు..

ప్రసాద్ గత ఫిబ్రవరిలో కొల్లూరు నుంచి ప్రత్యేకంగా జామ మొక్క తెచ్చి ఇంటి వద్ద నాటారు. దీనిని 'కేజీ జామ మొక్క'గా పిలుస్తారని ఆయన తెలిపారు. ఈ చెట్టుకు ఆర్నెల్లకే కాపు వస్తుందని, ప్రతికాయ కేజీ బరువు ఉంటుందన్నారు. ఇప్పటికే చెట్టుకు కాయలు కాయగా అవి అరకేజీ బరువు ఉన్నాయి. మరో వారం తరవాత కాయలు పూర్తి బరువును అందుకుంటాయని ప్రసాద్ పేర్కొంటున్నారు. తక్కువ ఎత్తులో, అతి తక్కువ సమయంలో కాయలు కాయడం ఈ చెట్టు ప్రత్యేకత అంటున్నారు. కాయలు కూడా చెట్టుకు గుత్తులుగా కాస్తుంటాయని చెప్పారు.

- గూడవల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే



కేజీ జామకామ




పండ్లు పరిశీలిస్తున్న ఉపాధ్యాయుడు

ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో..

ఇంటి వద్ద గతంలో అనేక మొక్కలు ఏర్పాటు చేయగా అవన్నీ ఎండిపోయాయి. దీంతో 'అన్నదాత' మాస పత్రికలో 'ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో మొక్కల పెంపకం' శీర్షికతో ప్రచురితమైన కథనం చదివి సూచనలు పాటించానని ప్రసాద్ తెలిపారు. జీవామృతం, బీజామృతాలను విజయవాడ నుంచి తెప్పించి వినియోగించారు. ఈ పద్ధతిలో ద్రాక్ష మొక్క బతికి పండ్లనిస్తోంది. జామ మొక్కలకు కూడా తగిన పోషకాలు అందడంతో కాయలు కాస్తోంది.

చాలా రుచిగా ఉన్నాయి



ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఉపయోగించి ఇంటివద్ద మొక్కలు పెంచుతున్నా. వీటిలో ద్రాక్ష ఆశ్చర్యకరంగా విరగ్గాస్తోంది. చుట్టుపక్కల వారు వింతగా చూస్తున్నారు. నేలలో సారం తగ్గడం వల్లే మొక్కలు పెరగవని తెలుసుకొని జీవామృతం, బీజామృతాలు వినియోగించా. కాయలు బాగా వచ్చాయి. రసాయనాల వినియోగం లేకపోవడంతో చాలా రుచిగా ఉన్నాయి. బంధువులకు బహుమతిగా అందిస్తున్నా. దీనిపై మరింత అధ్యయనం చేసి తోటగా సాగు చేయాలనే ఆలోచనలో ఉన్నా. **- వైఎస్సార్ ప్రసాద్**

సంగీతంతో..



పెద్ద విజిల్... వినగానే చాలా మంది పిల్లలలో ఒకలాంటి నీరసం, మరోలాంటి భయం. ఎందుకంటె అది పీఈటీ నుంచి క్రీడలకు రమ్మని సంకేతం. పరుగు పందాలు, ఇతర ఆటలు...తుదకు కాళ్ల నొప్పులు. అసలు ప్రతి రోజూ ఈ పిరియడ్ ఎందుకు ఉందిరా బాబూ అనుకుంటూ ఉసూరుమని పాఠశాల ఆవరణకు వెళ్లే పరిస్థితి. అయితే ఇప్పుడు అదే విజిల్ ఎప్పుడెప్పుడు వినపడుతుందా... ఎప్పుడు ఆటలకు వెళదామా అని విద్యార్థులు ఎదురు చూసే స్థితి. దీని వెనుక ఏ మాయే, మర్మమో లేదు, కేవలం పిల్లల మనస్సులకు అనుగుణంగా వారి మనస్సులకు నచ్చేలా విధానాన్ని మార్చుకున్నారు... అంతే...

- తెనాలి టౌన్, న్యూస్‌టుడే





- వ్యాయామ విద్యలో ఆహ్లాదకర మార్పులు
- రాజధాని ప్రాంత పాఠశాలల్లో అమలు

సంగీతంతో కూడిన ఆటలు: ఆటల పట్ల విద్యార్థులలో ఆసక్తిని పెంచటానికి వాటికి సంగీతాన్ని జోడించే విధానం పాశ్చాత్య దేశాలలో గతం నుంచే అమలులో ఉంది. ప్రధానంగా అమెరికాలోని ప్రతి ప్రాథమిక స్థాయి పాఠశాలలలో ఇది కచ్చితం. మంచి సంగీతం వస్తుంటే ఏమీ తెలియని పసి పిల్లవాడు సైతం కాళ్లు చేతులు ఊపటాన్ని మనం నిత్యం గమనిస్తూనే ఉంటాం. ఈ క్రమంలోనే వ్యాయామ విద్యలో చక్కని సంగీతాన్ని జోడించి విద్యార్థులలో ఉత్సాహాన్ని, క్రీడలపై ఆసక్తిని కలిగించే ప్రయత్నాలు మన ప్రాంతంలోనూ మొదలయ్యాయి. దీని కోసం లయబద్ధ సంగీతానికి అనుగుణంగా ఆటలను మేళవించి విద్యార్థులకు అటు క్రీడలు, ఇటు వ్యాయామం వల్ల కలిగే ప్రయోజనాలను అందించే ప్రత్యేక సంస్థలు తమ పనిని ప్రారంభించాయి. రాజధాని జిల్లాలైన గుంటూరు, కృష్ణాలోని పలు పెద్ద పాఠశాలలో తాజాగా ఈ విధానం అమలవుతోంది.

విద్యార్థులలో సంతోషపు సంబరాలు: రిథమిక్‌గా, టెంపోతో కూడిన పెప్పీ మ్యూజిక్ తోడుగా ఇప్పుడు విద్యార్థులు ఆటలాడుతున్నారు, కేరింతలు కొడుతున్నారు. సంతోషంతో ఊగుతున్నారు. నిపుణులైన శిక్షకుల సలహాలతో, శరీరంలోని అన్ని భాగాలకు సమానమైన రీతిలో వ్యాయామాన్ని అందిస్తున్నారు. వీటిల్లోనూ 1, 2 తరగతుల వారికి ఒకలా, 3, 4, 5 తరగతుల వారికి మరోలా, ఆ పై తరగతుల వారికి ఇంకోలా సంగీతం, ఆటలు ఉన్నాయి. పరుగులు, జంపింగ్‌లు, వాలీబాల్, ఫుట‌బాల్, షాట‌పుట్ వంటివన్నీ దశల వారీగా సాగిపోతున్నాయి.

మార్కులు, గ్రేడింగ్‌లు, ప్రాజెక్టు వర్కులు

నూతన విధానంలో క్రీడల కోసం ప్రత్యేక మార్కుల జాబితాను సిద్ధం చేస్తున్నారు. క్రీడలో వారి శైలి, గత నెలతో పోలిస్తే ఈ నెలలో సాధించిన ప్రగతి, నిపుణుల అంచనా ప్రకారం ఆ విద్యార్థికి ఏ క్రీడ అయితే బావుంటుంది, వంటివన్నీ నమోదు చేసి తల్లిదండ్రులకు పంపుతున్నారు. వీటితో పాటు శరీరానికి ఎటువంటి ఆహారాన్ని అందించటం ద్వారా సరైన పోషకాలు లభిస్తాయి, ఏ ఆటలు ఆడే వారికి ఎటువంటి ఆహారం కావాలి వంటివి వ్యాయామ విద్యలో భాగంగా చెబుతున్నారు. ఒక బఫే డిన్నర్ నడుస్తుంటే ఒకే రకమైన ఆహారాన్ని తీసుకోవటం కంటె విభిన్నమైన, మనకు అవసరమైన 'థాలి'ని ఎలా ఎంచుకోవాలన్నది విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్నారు. చెప్పిన అంశాలకు అనుగుణంగా ప్రాజెక్టు వర్కులు చేయించటం ద్వారా విషయాన్ని వారి మనస్సులలో నాటుకునేలా ప్రయత్నిస్తున్నారు. మొత్తం మీద ఆధునిక వ్యాయామ విధానం విద్యార్థులలో సంపూర్ణ వికాసానికి దోహదం చేసేలా సాగుతుంది. పిల్లల సంతోషపు ఆటలు పెద్దలకూ చేరుతుండటంతో, వారూ ఆనందపడుతున్నారు. పాఠశాలల నిర్వాహకులు సైతం తల్లిదండ్రుల మన్ననలు చూరగొంటున్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఆచరణలోకి తీసుకురావచ్చు

విధానం అయితే తెలిసింది కాబట్టి, ప్రభుత్వ పాఠశాలలలోనూ ఈ తరహా విధానాలను అమలు చేయటానికి ప్రయత్నించవచ్చు. మక్కీకిమక్కీ కాకపోయినా ఆయా పాఠశాలలకు తగిన విధంగా ఆటలకు సంగీతాన్ని జోడించి క్రీడలకు జోష్‌ను జత చేయవచ్చు. దీనికి విడిగా నిధులు కూడా అవసరం లేదు. కేవలం సరైన కార్యాచరణ చాలు. వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పూనుకుంటే సరిపోతుంది.

విద్యార్థుల్లో ఆసక్తి పెరిగింది

ఆటలకు తగిన మ్యూజిక్‌తో సాగుతున్న వ్యాయాయ విద్య విద్యార్థులకు బాగా నచ్చుతుంది. గతంలో ఆటలంటె పెద్దగా మక్కువ చూపించని వారు సైతం ఇప్పుడు విజిల్ వినగానే పరుగెత్తుకు వస్తున్నారు. ఆటలతో పాటు ఆరోగ్య విద్యకూడా వారికి భవిష్యత్తులో బాగా ఉపయోగపడుతుంది. చక్కని ఆరోగ్యం ఉన్న విద్యార్థులు చదువులోనూ చురుకుగా ఉంటారు. వారి ఏకాగ్రత శక్తి కూడా పెరుగుతుంది. కొత్త విధానం భావి తరాలకు బంగారు బాటను అందించే క్రమశిక్షణను అలవర్చుతుందని భావిస్తున్నాం.

- జె.సూరజ్‌మోహన్, కరస్పాండెంట్, సెయింట్ జాన్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాల, తెనాలి

కండరాల శక్తి పెరుగుతుంది

ఆటలైనా, వ్యాయామమైనా సంగీతంతో జత కలిస్తే వాటిని చేసే వారికి పెద్దగా శ్రమ తెలియదు. మానసికంగా మ్యూజిక్‌ను ఎంజాయ్ చేస్తూ తమ పని ముగించుకుంటారు. దీని వల్ల త్వరగా అలసట అనిపించదు. సంగీతం నిర్ణీత సమయం పాటు కొనసాగుతుంది కాబట్టి క్రమంగా దానిని అనుసరంచి క్రీడలు కూడా జరుగుతాయి. ఫలితంగా పిల్లలలో కండరాల శక్తి పెరుగుతుంది. వారిలో రోగ నిరోధక శక్తి బలాన్ని పెంచుకుంటుంది. ఎలా చూసినా ఈ కొత్త విధానం చాలా మంచిది. అందరూ ఆచరించవచ్చు.

- చందు వెంకటేశ్వరరావు, శిక్షకుడు



TENTH Mathematics

Polynomials

Lets consider the expressions that are not polynomials

i) $10\sqrt{x} + 2$ ii) $5x^{1/3} + 3$

iii) $4x^{-1} + \frac{1}{x^2}$ iv) $1 + x^2 + x^3 + x^4 + ...$

v) $\sqrt{-2}\,x^2 + 5x$

In the first three examples the powers of 'x' are not whole numbers hence these are not polynomials. In the fourth example even though the powers of the variable 'x' are whole numbers, it is the sum of infinite terms hence it is not a polynomial. Also $\sqrt{-2}\,x^2 + 5x$ is not a real polynomial as the coefficient of x^2 is $\sqrt{-2}$ which is not a real number.

Therefore for an expression to be called as a polynomial check for ....

i) Number of terms (must be finite)

ii) Coefficients of various powers of x (must be real numbers)

iii) Various powers of the variable x (must be whole numbers)

★ Try to write three examples for polynomials and three expressions that are not polynomials.

Degree of a polynomial

Consider $p(x) = x^2 + 2x + 1$

The highest power of x in the polynomial p(x) is called as the degree of the polynomial. In the above example it is 2. Hence, p(x) is a polynomial of degree 2 which is called as a quadratic polynomial.

★ The polynomials of degree one are called as Linear polynomials

Ex: $2x + 5$, $\sqrt{3}\,y - 2$

A Polynomial in variable x is an expression containing the sum of a finite number of terms of the form ax^n for any real number 'a' and any whole number 'n'.

Examples of polynomials:

i) $x^2 + 2x + 3$ ii) $\sqrt{2}\,x + 5$

iii) $\frac{3}{5}x^3 + \frac{2}{7}x^2 + \frac{1}{3}x + 4$

ప్రతిభ

Write a cubic polynomial...

★ The polynomials of degree two are called as quadratic polynomials.

Ex: $\frac{1}{5}x^2 - 2x + 3$, $5y^2 - \sqrt{2}\,y$

★ The polynomials of degree three are called as cubic polynomials

Ex: $3y^3 + 1$, $5p^3 + \frac{1}{3}p + \sqrt{2}\,p + 8$

In general a polynomial in variable x of degree n where 'n' is a natural number is given by $p(x) = a_0x^n + a_1x^{n-1} + a_2x^{n-2} + ... + a_{n-1}x + a_n$ where $a_0, a_1, a_2, ... a_n$ are real numbers and $a_0 \neq 0$.

In general we write ....

★ Linear polynomial as ax + b where a, b are real numbers and $a \neq 0$.

★ Quadratic polynomial as $ax^2 + bx + c$ where a, b and c are real number and $a \neq 0$.

★ Cubic polynomial as $ax^3 + bx^2 + cx + d$ where a, b, c, d are real numbers and $a \neq 0$.

Observe that in the above general forms of writing Linear, Quadratic and Cubic polynomials the condition $a \neq 0$ is necessary.

Q: Why do you think in the polynomial of degree 5, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ the condition $a \neq 0$ is necessary?

★ If a = 0, the polynomial p (x) reduces to $p(x) = bx^4 + cx^3 + dx^2 + ex + f$ which is a polynomial of degree 4 and not degree 5.

Hence, while writing the general form of the polynomial of degree 5 i.e, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ it is necessary to write $a \neq 0$.



Writer:
V. Padma Priya
Senior Teacher

★ Try to write general form of the polynomial in x of degree 4 value of the polynomial.

★ Let p(x) be a polynomial and k be any real number then the value of p(x) at x = k is given by p(k).

Q: If $p(x) = x^2 - 8x + 12$ find p(2) and $p\left(\frac{1}{2}\right)$

Sol: $p(x) = x^2 - 8x + 12$

$p(2) = 2^2 - 8 \times 2 + 12$

$= 4 - 16 + 12 = 0$

$p\left(\frac{1}{2}\right) = \left(\frac{1}{2}\right)^2 - 8\left(\frac{1}{2}\right) + 12$

$= \frac{1}{4} - 4 + 12 = \frac{33}{4}$

Zeros of a polynomial

A real number 'k' is said to be the zero of the polynomial p (x) if p (k) = 0.

In the above example p (2) = 0 hence, x = 2 is the zero of the polynomial $p(x) = x^2 - 8x + 12$.

A polynomial of degree n has atmost n zeros.

★ Linear polynomial ax+b has one zero $x = \frac{-b}{a}$

★ Quadratic polynomial has atmost 2 zeros.

Q: Write a Quadratic polynomial that has no real zeros.

Sol: Quadratic polynomials of the form $ax^2 + b$ has no real zeros.

Ex: $2x^2 + 5$ has no real zeros

As $x = \pm\sqrt{\frac{-5}{2}}$ are not real number.

Q: Write a Quadratic polynomial that has one zero.

Sol: A Quadartic polynomial that can be expressed as $(a + b)^2$ or $(a - b)^2$ has one zero.

Ex: $x^2 - 4x + 4$ It can be written as $(x - 2)^2$, has one zero, x = 2.

Ex: $x^2 + 6x + 9$

It can be written as $(x + 3)^2$, has one zero x = −3

★ Quadratic polynomial of the form ax^2 has one zero x = 0.

Q: Write a Quadratic polynomial with three terms that has no real zeros.

A: The Quadratic polynomial with three terms i.e, $ax^2 + bx + c$ has no real zeros if $4ac > b^2$

For ex: $2x^2 + 3x + 5$ has no real zeroes. Here a = 2, b = 3, c = 5; $4ac = 4 \times 2 \times 5 = 40 > 9$.

★ Try to write a polynomial of degree 8 with 5 terms.

★ Try to write a cubic polynomial with 2 terms that has one zero.

★ Try to write a quadratic polynomial with two terms that has no zero.

BANK EXAMS
Quantitative Aptitude

The area of the rectangle...

Directions (Q.1 - 5): In each of the following questions, a question is followed by information given in three statements. You have to study the question along with the statements and decide, the information given in which of the statement(s) is necessary to answer the question.

1. What is the area of a right-angled triangle?

I. The base of the triangle is X cm.

II. The height of the triangle is Y cm.

III. The hypotenuse of the triangle is 2 cm.

1) Only I & II 2) Only II

3) Only II & III 4) Any two of the three

5) None of these

2. What is the average age of the six members A, B, C, D, E & F in a family?

I. Total age of D & E is 14 years.

II. Average age of A, B, C and F is 50 years.

III. Average age of A, B, D and E is 40 years.

1) Only I & II 2) Only I & III

3) Only II & III 4) All I, II & III 5) None

3. What is the rate of interest pcpa?

I. The amount doubles itself a simple interest in 10 years.

II. The difference between the compound interest and the simple interest on an amount of Rs.15,000 in two years is Rs.150.

III. The compound interest accrued in 8 years is more than the amount (principal).

1) Only I 2) Only II 3) Only II & III

4) Only I & III 5) Only either I or II

4. What are the marks scored by Abhijit in English?

I. The marks scored by Abhijit in Maths is more than his marks in science by 20.

II. Total marks scored by Abhijit in Maths, Science and English is 198.

III. The marks scored by Abhijit in Science is more than his marks in English by 12.

1) Any two of the three 2) Only II & III

3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements

5) None of these

5. In how many days will B alone complete the work?

I. A and B together can complete the work in 8 days.

II. B and C together can complete the work in 10 days.

III. A and C together can complete the work in 12 days.

1) Only I & II 2) Only II & III 3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements.

5) None of these

6. The length of a rectangle is three-fifth of the side of a square. The radius of a circle is equal to side of the square. The circumference of the circle is 132 cm. What is the area of the rectangle if the breadth of the rectangle is 8 cm?

1) 112.4 sq. cm. 2) 104.2 sq. cm.

3) 100.8 sq. cm. 4) Cannot be determined



Writer:
- Dr. G.S. Giridhar
Director, RACE Institute

5) None of these

7. Five-ninth of a number is equal to twenty five percent of second number. Second number is equal to one-fourth of third number. The value of third number is 2960. What is 30 percent of first number?

1) 88.8 2) 99.9 3) 66.6

4) Cannot be determined 5) None of these

8. Smallest side of a right angled triangle is 8 cm less than the side of a square of perimeter 56 cm. Second largest side of the right angled triangle is 4 cm less than the length of rectangle of area 96 sq. cm. and breadth 8 cm. What is the largest side of the right angled triangle?

1) 20 cm 2) 12 cm 3) 10 cm

4) 15 cm 5) None of these

Key with Solutions

1-4; Are of right-angled triangle

$= \frac{1}{2} \times l \times b \times h$ and hypotenuse

$= \sqrt{b^2 + h^2}$

Combining any two of the three given statements we can find the area of the triangle

2-1; From I and II we can only find the average ages of the family.

3-5; Only either I or II.

4-3; Marks obtained by Abhijit in English → E

Marks obtained by Abhijit in Science → S

Marks obtained by Abhijit in Math → M

We got the following equations

M = S + 20, M + S + E = 198, S = E + 12

We need all the three statements to solve the equations.

5-3; We need all three equations to solve the equation.

6-3; $2\pi r = 132$

$\Rightarrow 2 \times \frac{22}{7} \times r = 132$

$\Rightarrow r = \frac{132 \times 7}{2 \times 22} = 21c\ m$

∴ Side of square = 21 cm

∴ Length of the rectangle = $\frac{3 \times 21}{5}$ cm

∴ Area of the rectangle = $\frac{3 \times 21}{5} \times 8$

= 100.8 sq.cm.

7-2; Second number = $\frac{1}{4} \times 2960 = 740$

∴ First number $\times \frac{5}{9} = \frac{740 \times 25}{100}$

$\Rightarrow$ First number $= \frac{740}{4} \times \frac{9}{5} = 333$

∴ 30% of 333 $= \frac{333 \times 30}{100} = 99.9$

8-3; Side of a square $= \frac{\text{Perimeter}}{4} = \frac{56}{4} = 14$ cm

∴ Smallest side of the right angled triangle = 14 − 8 = 6 cm.

Length of rectangle $= \frac{\text{Area}}{\text{Breadth}} = \frac{96}{8} = 12$ cm

∴ Second side of the triangle = 12 − 4 = 8 cm

∴ Hypotenuse of the right angled triangle

$= \sqrt{6^2 + 8^2} = \sqrt{36 + 64} = \sqrt{100} = 10$ cm

కరెంట్ అఫైర్స్



ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి హర్మన్ ప్రీత్‌కౌర్ 171 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.

ప్రతిభ

'ఆనంద లహరి' కార్యక్రమ ఉద్దేశం...?



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

1. అయోధ్యలో వివాదాస్పద ప్రాంతంలో రామమందిరం నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని 2017 ఆగస్టు 21 న ప్రకటించిన ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ మండలి ఛైర్మన్ ఎవరు? (దీనికి ప్రతిగా వివాదాస్పద ప్రాంతానికి దూరంగా, ముస్లింలు అత్యధికంగా ఉండే ప్రాంతంలో 'మజీద్ ఎ అమన్' పేరుతో మసీదును నిర్మించాలని కోరారు.)
ఎ) సయ్యద్ వసీం రిజ్వీ బి) మహ్మద్ అజం ఖాన్
సి) మోహ్‌సిన్ రజా డి) బుక్కల్ నవాబ్

2. 2017 ఆగస్టు 21 నుంచి రెండు వారాలపాటు దక్షిణ కొరియా ఏ దేశంతో కలిసి 'ఉల్చి ఫ్రీడం గార్డియన్' పేరిట వార్షిక సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది?
ఎ) చైనా బి) అమెరికా
సి) రష్యా డి) ఉత్తర కొరియా

3. ఏ రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా అక్కడ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కజిరంగా జాతీయ పార్కులో 2017 ఆగస్టులో 346 జంతువులు మృత్యువాతపడ్డాయి?
ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) బిహార్
సి) ఉత్తరాఖండ్ డి) అసోం

4. ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'తల్ అఫర్' నగరం ఏ దేశంలో ఉంది? (ఉగ్రవాద సంస్థ 'ఇస్లామిక్ స్టేట్' నుంచి తల్ అఫర్ నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఈ దేశ సైనిక బలగాలు 2017 ఆగస్టులో దాడులు ప్రారంభించాయి.)
ఎ) లిబియా బి) సిరియా
సి) ఇరాక్ డి) సౌదీ అరేబియా

5. 2018 ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలకు రష్యా చేస్తున్న ఏర్పాట్లను కళ్లకు కట్టేలా 'గో మారడోవియా' పేరుతో ఆకట్టుకునేలా డాక్యుమెంటరీని రూపొందించి, వార్తల్లో నిలిచిన విశాఖపట్నం యువకుడు?
ఎ) వేల్పుల సాకేత్‌బాబు బి) సాగి శ్రీహరి వర్మ
సి) అవ్వారు శ్రీనివాసరావు డి) చుక్కా రాజశేఖర్

6. ఇళ్లలో దొంగతనాలను అరికట్టడం, నేర నియంత్రణలో భాగంగా తాళం వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ విధానం (LHMS-లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను ఇటీవల ఏ రాష్ట్ర పోలీసులు అందుబాటులోకి తెచ్చారు?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) తెలంగాణ డి) కర్ణాటక

7. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రామ్‌నాథ్ కోవింద్ 2017 ఆగస్టు 21 న తొలిసారిగా ఏ నగరంలో పర్యటించారు?
ఎ) లేహ్ బి) గువహటి (గౌహతి)
సి) పోఖ్రాన్ డి) అహ్మదాబాద్

8. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడుకు ఏ రోజున ఘన సన్మానం జరిగింది? (ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యకు సన్మానం చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.)
ఎ) ఆగస్టు 20 బి) ఆగస్టు 21
సి) ఆగస్టు 22 డి) ఆగస్టు 23

9. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ (ఐయూసీఆర్) - 2017 సదస్సును 2017 ఆగస్టులో ఎక్కడ నిర్వహించారు? (మూడేళ్లకోసారి జరిగే ఈ సదస్సును భారత్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి. ఇది 24 వ సదస్సు.)
ఎ) విశాఖపట్నం బి) దిల్లీ
సి) హైదరాబాద్ డి) బెంగళూరు

10. అమెరికా సైనిక బలగాల కమాండర్ ఇన్‌చీఫ్ హోదాలో ఆర్లింగ్టన్‌లోని ఫోర్ట్ మయర్‌లో ఏ రోజున నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దక్షిణాసియా విధానాన్ని ఆవిష్కరించారు?
ఎ) 2017 ఆగస్టు 20 బి) 2017 ఆగస్టు 22
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 26

11. ప్రజల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏ పేరుతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది? (సామాజిక రుగ్మతలైన వరకట్నం, బాల్యవివాహాలు, లింగవివక్ష, మత్తుపదార్థాలు, కులవివక్ష లాంటి వాటిని రూపుమాపేందుకు దోహదపడేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో ప్రతీ వారాంతంలో 4 గంటలపాటు నిర్వహించనున్నారు.)
ఎ) సంతోష లహరి బి) నవ్వుల హరివిల్లు
సి) విజ్ఞాన వినోదం డి) ఆనంద లహరి

12. రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలు, రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏ రోజున హైదరాబాద్ శివారు బుద్వేల్‌లో విద్యాసంస్థలు, రెడ్డి హాస్టల్ భవన సముదాయానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
ఎ) 2017 ఆగస్టు 22 బి) 2017 ఆగస్టు 23
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 25

13. ఐఐటీ, ఐఐఎస్సీల్లోని పరిశోధక (పీహెచ్‌డీ) విద్యార్థులకు ఇకనుంచి ప్రతినెలా ఎంత మొత్తంలో ఫెలోషిప్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది? (ప్రస్తుతం ఈ విద్యార్థులకు రూ. 25 వేలు మాత్రమే ఫెలోషిప్ అందుతోంది. అయిదేళ్లపాటు వీటిని అందజేస్తారు. వీటిని పొందే సమయంలో విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసేందుకు వీలుండదు.)
ఎ) రూ. 40 వేలు బి) రూ. 50 వేలు
సి) రూ. 60 వేలు డి) రూ. 70 వేలు

14. 2017 ఆగస్టు 19 న ఏ రాష్ట్రంలోని ఖతౌలి వద్ద పూరీ-హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 23 మంది మరణించారు? (ఒడిశాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మధ్య 2370 కి.మీ. దూరాన్ని కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ 48 గంటల్లో పూర్తి చేస్తుంది).
ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) ఒడిశా
సి) ఉత్తరాఖండ్ డి) పశ్చిమ్ బంగ

15. ప్రభుత్వ, ప్రయివేట్ స్థలాల్లో వేధింపులు, గృహహింస, ఈవ్‌టీజర్ల నుంచి మహిళలను రక్షించేందుకు 2017 ఆగస్టు 19 న తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన హెల్ప్‌లైన్ నంబరును గుర్తించండి. (మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయంలో ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. మహిళలు, బాలికల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా 'స్వరక్ష' పేరిట సదస్సులు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.)
ఎ) 161 బి) 171 సి) 181 డి) 191

16. ఏ దేశంలో కుష్ఠువ్యాధి నిర్మూలనకు కృషి చేసి, ఆ దేశ మదర్ థెరిసాగా పేరుపొందిన జర్మనీ వైద్యురాలు రూత్ ఫా 2017 ఆగస్టు 10 న మరణించారు?
ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్
సి) నేపాల్ డి) శ్రీలంక

17. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం ఎంత అటవీ భూమి మళ్లింపునకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ 2017 ఆగస్టు 17 న ఆమోద ముద్ర వేసింది?
ఎ) 10,444.89 హెక్టార్లు బి) 11,444.89 హెక్టార్లు
సి) 12,444.89 హెక్టార్లు డి) 13,444.89 హెక్టార్లు

18. 2017 ఆగస్టు 2 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష ప్రకారం 2017 జులై 28 నాటికి భారత విదేశీ మారక నిల్వలు ఎంత మొత్తానికి చేరాయి?
ఎ) 192.9 బిలియన్ డాలర్లు
బి) 292.9 బిలియన్ డాలర్లు
సి) 392.9 బిలియన్ డాలర్లు
డి) 492.9 బిలియన్ డాలర్లు

19. కింది అంశాల్లో సరైంది ఏది?
1) ఆవు వల్ల సమకూరే ప్రయోజనాలపై పరిశోధన చేపట్టడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం 19 మంది సభ్యులతో శాస్త్ర సాంకేతిక మంత్రి హర్షవర్ధన్ నేతృత్వంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.
2) పంచగవ్య అని పిలిచే ఆవు పాలు, మూత్రం, పేడ, పెరుగు, నెయ్యితో వ్యవసాయం, ఆరోగ్యపరంగా, ఇతరత్రా కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా రుజువు చేసే ప్రాజెక్టులను ఈ సంఘం ఎంపిక చేస్తుంది.
3) ఈ కార్యక్రమానికి ప్రభుత్వం 'సైంటిఫిక్ వాలిడేషన్ అండ్ రిసెర్చ్ ఆన్ పంచగవ్య (ఎస్‌వీఏఆర్‌వోపీ)గా నామకరణం చేసింది.
4) ఎస్‌వీఏఆర్‌వోపీకి మార్గదర్శకత్వం వహించే సంఘం కాలవ్యవధి మూడేళ్లుగా ప్రభుత్వం పేర్కొంది.
ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 3, 4 డి) పైవన్నీ

20. 'ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్' అనే డాక్యుమెంటరీని దర్శకుడు సుమన్ ఘోష్ ఎవరి జీవితంపై రూపొందించారు?
ఎ) ఏపీజే అబ్దుల్ కలాం బి) ప్రణబ్ ముఖర్జీ
సి) నరేంద్ర మోదీ డి) అమర్త్యసేన్

21. ఐక్య రాజ్య సమితి ఆర్థిక సామాజిక మండలి (ECOSOC) ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధిపై 2017 జులైలో న్యూయార్క్‌లో నిర్వహించిన అత్యున్నత రాజకీయ వేదిక (హెచ్‌ఎల్‌పీఎఫ్) సమావేశంలో మన దేశం నుంచి పాల్గొన్న ఏకైక రాష్ట్రం ఏది?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) కేరళ

మూగబోయిన బిగ్ బెన్




- దాదాపు రూ. 240 కోట్లతో చేపడుతున్న మరమ్మతులు, ఆధునికీకరణ పనుల కారణంగా లండన్‌లోని ప్రఖ్యాత గడియారం 'బిగ్‌బెన్' 2017 ఆగస్టు 21 న మూగబోయింది.
- వ్యవహారికంగా బిగ్‌బెన్, ది గ్రేట్ బెల్‌గా పిలుస్తున్నప్పటికీ అధికారికంగా దీన్ని ఎలిజబెత్ టవర్‌గా పేర్కొంటారు.
- 13 టన్నుల బరువుండే బిగ్‌బెన్ మళ్లీ 2021 లో మోగనుంది. బిగ్‌బెన్ రోజూ ప్రతి గంటకూ ఒక్కసారి చొప్పున మోగుతుంది. దీనిచుట్టూ ఉండే నాలుగు గంటలు ప్రతి 15 నిమిషాలకు ఒకసారి మోగుతాయి.

22. కింది అంశాల్లో సరైనవి ఏవి?
1) దేశంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉండే రాష్ట్రాలతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) రూపొందించిన జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా మూడు, అయిదు స్థానాల్లో నిలిచాయి.
2) ఈ జాబితాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉంది.
3) దిల్లీ (2), హరియాణా (4), తమిళనాడు (6), కేరళ (7), మహారాష్ట్ర (8), కర్ణాటక (9), మధ్యప్రదేశ్ (10) తొలి 10 స్థానాల్లో నిలిచాయి.
4) 2016 జాబితాలో కూడా గుజరాత్, దిల్లీ తొలి రెండు స్థానాల్లోనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో, తెలంగాణ 13 వ స్థానంలో ఉన్నాయి.
ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) పైవన్నీ

23. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.
1) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఆగస్టు 19 న భారతీయ ఆహార, వ్యవసాయ మండలి (ఐసీఎఫ్ఏ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) నాయకత్వ పురస్కారానికి ఎంపికయ్యారు.
2) ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విధాన నాయకత్వ విభాగం కింద కేసీఆర్‌ను పురస్కారానికి ఎంపిక చేసింది.
3) సెప్టెంబరు 5 న దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగే ప్రపంచ వ్యవసాయ నాయకత్వ శిఖరాగ్ర సదస్సులో కేసీఆర్ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారికి 2008 నుంచి ఈ పురస్కారాన్ని ఐసీఎఫ్ఏ అందిస్తోంది.
4) తెలంగాణలో వివిధ పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు, వ్యవసాయదారుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు విశేష కృషి చేస్తున్నందుకు కేసీఆర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండలి ఛైర్మన్ ఎంజే ఖాన్ ప్రకటించారు.
ఎ) 1, 2 బి) 1, 2, 3
సి) 1, 3, 4 డి) పైవన్నీ

మూడుసార్లు తలాక్ చెల్లదన్న సుప్రీంకోర్టు



- ★ మూడుసార్లు (ట్రిపుల్) తలాక్ చెప్పి విడాకులు తీసుకునేందుకు ముస్లింలలో ఉన్న పద్ధతి చెల్లనేరదని 2017 ఆగస్టు 22 న సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చాలా కాలం నుంచి వివాదానికి, చర్చోపచర్చలకు తావిస్తున్న ఈ విధానంపై సర్వోన్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఖురాన్ మూల సూత్రాలకూ ఇది వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించింది.
- ★ ఈ మేరకు 3-2 ఆధిక్యంతో అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 395 పేజీలతో సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఏ రకంగా చూసినా ఈ పద్ధతి సరికాదని చెబుతూ, 1400 ఏళ్లుగా ముస్లిం సమాజంలో కొనసాగుతూ వచ్చిన ఆచారానికి తెరదించింది.
- ★ ముమ్మారు తలాక్‌తో విడాకులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం తాజా తీర్పు వెలువరించింది. సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీలతో పాటు భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ అనే సంస్థ ఈ పిటిషన్లు దాఖలు చేశాయి.
- ★ ముమ్మారు తలాక్ పద్ధతి రాజ్యాంగ అతిక్రమణేనని, దీన్ని రద్దు చేయాల్సిందేనని జస్టిస్ కురియెన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.ఎఫ్. నారీమన్, జస్టిస్ యు.యు. లలిత్ అభిప్రాయపడగా, ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమనీ, దాన్ని ఆరునెలల పాటు నిలుపు చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్. ఖేహర్, జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ తమ తీర్పులో అభిప్రాయపడ్డారు.

జవాబులు

1–ఎ	6–ఎ	11–డి	16–ఎ	21–ఎ
2–బి	7–ఎ	12–ఎ	17–సి	22–డి
3–డి	8–బి	13–డి	18–సి	23–డి.
4–సి	9–సి	14–ఎ	19–డి	
5–బి	10–బి	15–సి	20–డి	

నాగార్జునకొండను సందర్శించిన బౌద్ధులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: బెంగళూరుకు చెందిన అయిదుగురు బౌద్ధులు ఆదివారం నాగార్జునకొండను సందర్శించారు. బుద్ధుని కాలంనాటి అవశేషాలను, శిలాఫలకాలను, రాతిప నిముట్లను, బుద్ధజాతక కథలను, బుద్ధుని ఏడడుగుల పాలరాతి విగ్రహాన్ని ఆసక్తిగా తిలకించారు. తదుపరి నాగార్జునకొండపై పునర్నిర్మిత కట్టడాలైన స్నానఘట్టం, మహాచైత్య స్తూపం, యజ్ఞశాల, మహాస్తూపాలను సందర్శించారు.

చవితి పందిళ్లల్లో శబ్దకాలుష్యం చేస్తే చర్యలు: రూరల్ ఎస్పీ

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : వినాయక చవితి పందిళ్లల్లో ఏర్పాటు చేసిన సౌండ్ బాక్సుల నుంచి పరిమితికి మించి శబ్దకాలుష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్పీ అప్పలనాయుడు చెప్పారు. ఆదివారం ఎస్పీ తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ చవితి విగ్రహాల నిర్వాహకులు తమ పరిసర ప్రాంతాల్లో గుండెజబ్బులతో బాదపడుతున్న వృద్ధులపట్ల, చిన్నపిల్లలు, విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని లౌడ్‌స్పీకర్లు తక్కువ శబ్దాలతో ఉపయోగించాలన్నారు. వాటిపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తప్పవన్నారు. గణనాధుల నిమజ్జనాలకు సంబంధించిన మార్గాలను నిర్వాహకులు ముందుగా సమీపంలోని పోలీసులకు తెలియజేయాలన్నారు. ఎవరైనా మద్యం సేవించి ఇతరులపట్ల దురుసుగా మాట్లాడినా, మహిళలపట్ల అసభ్యప్రవర్తనలు చేసినా, అశ్లీలనృత్యాలు ప్రదర్శించినా వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. నిమజ్జనాలకు పోలీసుశాఖాపరంగా, రెవెన్యూ విభాగంతో కలిసి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. క్రేన్లను, గత ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. నిమజ్జనాలకు మహిళలను, చిన్నపిల్లలను నదుల వద్దకు తీసుకువెళ్లరాదన్నారు. పోలీసుల నిబంధనలు అతిక్రమించినవారిపై చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న రూరల్ ఎస్పీ అప్పలనాయుడు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మానసిక ఒత్తిడి తగ్గడానికి సోమవారం చేయాల్సిన దానాలు? ధూమ్ర వర్ణ గణపతిని పూజిస్తే వాస్తుదోషాలు పోతాయా? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బలరామకృష్ణులు (రాజశేఖర్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'టమేటో పలావు', మీచేతివంట 'బజ్జీమిర్చికూర', 'వంకాయపల్లీకుర్మా', జస్ట్ ఎమినిట్ 'మిరియాలగారెలు' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: నటి సితార, నటుడు రాజారవీంద్రలతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్

01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్

01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్

03:30 హంగామా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 ఈ-జంక్షన్

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 నా షో నా ఇష్టం రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ. 6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
- ★ ఆయుష్ (ఉ. 9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మాయా మోహిని (నరసింహరాజు, స్మిత), 10-00: మార్నింగ్ షో: మాయదారి మరిది (సుమన్, మహాలక్ష్మి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అల్లుడుగారు (మోహన్‌బాబు, శోభన), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: కడపరెడ్డెమ్మ (శారద), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: సతీసావిత్రి (ఏఎన్నార్, ఎస్. వరలక్ష్మి), 10-00: సెకండ్‌షో: బంగారుకాపురం (కృష్ణ, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రీప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – తమిళ్ మసాలా వడ & గుమ్మడిపండు లడ్డు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బనానా చీజ్ పొర్రిడ్జ్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – గ్రీన్ స్మూతీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - అటుకుల ఉప్మా & ఆలూ చిప్స్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - కారమణి సుండల్ ఊతప్పం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – షెజ్వాన్ టోఫు పరోటా, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఆపిల్ స్వీట్ బూందీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అవకాడో ఓట్స్ ఛాట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – మెక్సికన్ ఫ్రైడ్ ఫిష్ & మెక్సికన్ చికెన్ బురిటొ, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - పైనాపిల్ రసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – యాపిల్ క్రంబుల్స్ కేక్ & స్పెషల్ ఎగ్ నూడిల్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – చిల్లి గార్లిక్ పొటాటోస్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ సలాడ్, మ.3.30: అతిథి – మీ ఇంటింటి నేస్తం, మ.5.15: స్నాక్స్ - బొబ్బర్ల కుడుములు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ౦, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: సిద్ధి వినాయక ఆలయం, ఆస్టిన్ అమెరికా 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ౦, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ౦, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గణపతి పంచాయతన మందిరం, సాంగ్లీ, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ౦, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 28-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచారామాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 గణపతి దర్శనం, 08-30 జై..జై గణేశా (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జై..జై గణేశా (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 మహాగణపతిం, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: బుజ్జిగాడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బలుపు.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: జానకి వెడ్స్ శ్రీరామ్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: జేమ్స్ బాండ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: నువ్వొస్తానంటే నేనొద్దంటానా.

HBO: **ఉదయం:** 06-00 జోనా హెక్స్, 07-03 స్పై కిడ్స్2: ఐలాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 08-55 చార్లీ అండ్ ది చాకొలెట్ ఫ్యాక్టరీ, 10-52 ది డార్క్‌నైట్, **మధ్యాహ్నం:** 01-23 ఐరన్ మ్యాన్ 3, 3-13 డీప్ బ్లూ సీ, **సాయంత్రం:** 05-00 ది ఎకౌంటెంట్, 06-56 జాక్ ది జియంట్ స్లేయర్, **రాత్రి:** 9-00 షావలిన్ సాకర్, 10-49 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2.

రసాయనిక పురుగు మందులు వాడకుండా సస్యరక్షణ

సేంద్రియ ఎరువులను వాడుతూ రైతుకు అందుబాటులో ఉన్న సహజ సస్యరక్షణ పద్ధతులను కూడా పాటిస్తేనే సేంద్రియ సాగులో సరైన దిగుబడులు సాధించవచ్చని పొదిలి వ్యవసాయాధికారి డి.శ్రీనివాసులు తెలియజేశారు.

వేసవి దుక్కులు: వేసవిలో పొలాన్ని లోతుగా దున్నడం ద్వారా నేలలో వృద్ధి చెందే పురుగుల పెరుగుదలను కొంతవరకు నిరోధించవచ్చు. నిద్రావస్థలో ఉన్న పురుగును బయటపడేలా చేయడం ద్వారా పిట్టలకు ఆహారమయ్యేలా చేయవచ్చు. నేల భౌతిక పరిస్థితులను మార్చడం ద్వారా పంట దిగుబడిని అధికం చేయవచ్చు.

అంతరపంటలు: ఒకే పొలంలో రెండు లేదా మూడు పంటలను పండించడం ద్వారా ఏదేని కారణాల వల్ల ఒక పంట దిగుబడిలో రైతు పొందిన నష్టాన్ని రెండవ పంటలో తగ్గించుకోవచ్చు. జొన్న, కంది అంతరపంటలుగా సాగు చేసుకోవడం ద్వారా జొన్న పంట వెన్ను తొడిగే దశలో పక్షులను ఆకర్శిస్తుంది.

ఎర పంటలు: ముఖ్యమైన పంటకు దగ్గర లోనే పురుగులను ఆకట్టుకోవడానికి బంతి మొక్కలను ఎర పంటగా వేయడం ద్వారా కందిని ఆశించే శనగపచ్చ పురుగును అరికట్టవచ్చు. పురుగును ఆకర్షించడానికి బంతి పూల పంట ఉపయోగపడుతుంది.



చేనులో అమర్చిన పంగల కర్రలు

పంగల కర్రల ఏర్పాటు: పురుగులను తిని నాశనం చేయడంలో పక్షులను ముందుగా మనం చెప్పుకోవాలి. ఎకరాకు పది చొప్పున పక్షులు కూర్చునేందుకు పంగల కర్రలను నాటడం ద్వారా శనగపచ్చ పురుగు లార్వాలను తినేలా చేయవచ్చు. కొయ్య దుంగ కాని పంగల కొయ్యకు మట్టి పాత్రను కట్టి, నీటితో నింపి జొన్న గింజలు కలిపి పక్షులను ఆకట్టుకోవచ్చు.

పశువుల పేడ, మూత్రం వాడకం: పశువుల పేడ, మూత్రం మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా కొంత వరకు పురుగుల అభివృద్ధిని అరికట్టవచ్చు. ఈ మిశ్రమం చల్లినప్పుడు గుడ్లు పెట్టడానికి పురుగులు ఇష్టపడవు. ఈ మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా పురుగు పెరుగుదలను అరికట్టడం మాత్రమే కాకుండా నేలను సారవంతం చేసి పైరు ఎదుగుదలకు దోహదం చేస్తుంది. ఆశించిన ఫలితాలు రావాలంటే రోజు మధ్యాహ్నం మూడున్నర గంటల తర్వాత ఈ మిశ్రమాన్ని చల్లాలి.

మిరప, వెల్లుల్లి మిశ్రమం వాడకం: మూడు లేదా నాలుగు కిలోల పచ్చి మిరపకాయలను బాగా దంచి 8 లీటర్ల నీళ్లలో కలపాలి. బాగా దంచిన 400-750 గ్రా. ఎల్లిగడ్డలను, 150-200 మి.లీ. కిరోసిన్‌లో వేసి కలపాలి. ఈ రెండింటిని ఒక రాత్రంతా నానబెట్టాలి. ఈ రెండింటిని కలిపిన మిశ్రమాన్ని కర్రతో కలిపి పల్చటి గుడ్డతో వడగట్టాలి. 50-100 గ్రాముల సబ్బు పొడిని మిరప, ఎల్లిగడ్డల ద్రావణంతో కలిపి సిద్ధం చేసుకోవాలి. దీనిని 50-80 లీటర్ల నీటితో కలిపి ఒక ఎకరా పంటపై చల్లడానికి వాడుకోవచ్చు.

–న్యూస్‌టుడే, పొదిలి

అపరాలలో పల్లాకు తెగులు నివారణ

ఖరీఫ్‌లో ప్రస్తుతం అపరాల పంట పూతదశలో ఉంది. ఈ సమయంలో అధిక ఉష్ణోగ్రత, వర్షభావ పరిస్థితుల వలన పెసర పంటను రసంపీల్చే తెల్లదోమ ఆశించిందని, ఈ పురుగుల వలన అక్కడక్కడ పల్లాకు తెగులు కనిపిస్తుందని ఆమదాలవలస ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ జి.చిట్టిబాబు, డాక్టర్ ఎం.సురేష్‌కుమార్ సూచించారు.

తెల్లదోమ: తల్లి, పిల్ల పురుగులు ఆకులు అడుగు భాగాన చేరి రసం పీల్చడం వలన మొక్క ఎదుగుదల తగ్గిపోతుంది. ఇది మొక్క తొలిదశలో అధిక నష్టం కలుగచేస్తాయి. ఈ తెల్లదోమ పల్లాకు తెగులు వ్యాప్తిలో కీలక పాత్ర పోషిస్తాయి. దీని వలన మొక్కల ఆకులు పసుపురంగుకు మారి, ఎదుగుదల లేక పూత, కాత మందగిస్తుంది. పొలమంతా పసుపు రంగుకు మారుతుంది.

నివారణ: పల్లాకు తెగులు సోకిన మొక్కలను పీకి పొలం బయటికి చేర్చి తగులబెట్టడం ద్వారా ఈ తెగులు వ్యాప్తిని అరికట్టవచ్చు.



పల్లాకు తెగులు సోకిన పైరు

పసుపు రంగు జిగురు డబ్బాలను పొలంలో ఉంచి పురుగు ఉధృతి గమనించి తగిన చర్యలు చేపట్టాలి. పురుగు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు వేప కషాయం 5 శాతం ద్రావణం పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నపుడు 300 మి.లీ. క్వినాల్‌ఫాస్ లేదా 400 మి.లీ. ట్రైజోఫాస్ 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారి చేయాలి. పొలంలోనూ గట్ల పైన కలుపు లేకుండా చూడాలి. మెట్ట పెసరలో నేల తేమ తగ్గిన వెంటనే అంతరకృషి చేయాలి.

–న్యూస్‌టుడే, శ్రీకాకుళం (వ్యవసాయం)



ఆగంటే కీలకం

వద్దు కాలహరణం

కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలో ఇటీవల ఒకే రోజులో 24 మంది పాము కాటుకు గురయ్యారు. ఆ ఘటన అధికార యంత్రాంగాన్ని కలవరపెట్టింది. 24 గంటల వ్యవధిలో 24 మంది బాధితులు సకాలంలో అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రిలో చేరి మృత్యువు నుంచి బయటపడ్డారు. వ్యవసాయ పనుల సమయాల్లో సాధారణంగా ఈ ఆస్పత్రికి సగటున పది పాము కాటు కేసులు వస్తుంటాయి. రెండు జిల్లాల్లోని డెల్టా ప్రాంతాలైన ఉయ్యూరు, గుడివాడ, కైకలూరు, బందరు, అవనిగడ్డ, తెనాలి, బాపట్ల, పొన్నూరు, రేపల్లె తదితర ప్రాంతాల్లో సేద్యం సంవత్సరం పొడవునా సాగుతుంది. ఆ ప్రాంతాల్లో పచ్చదనంతో పాటు బురద ఎక్కువగా ఉన్నందున పాము కాటు బాధితులు అధికంగా ఆసుపత్రులకు వస్తున్నారు. ప్రాథమిక వైద్య, ఆరోగ్య కేంద్రాలకు ఏటా ఆగస్టు నుంచి డిసెంబరు వరకు రోజుకు ఐదారు కేసులు నమోదవుతున్నాయి. మరికొందరు గ్రామీణ ప్రాంతాల్లో నాటు వైద్యం చేయించుకొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పాము కాటుకు గురైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రాథమిక వైద్యం తదితర అంశాలతో 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

ఈనాడు-గుంటూరు, న్యూస్‌టుడే-నాగాయలంక

రెండు జిల్లాల్లో డెల్టా ప్రాంతం విస్తారంగా ఉంది. ఆ భూముల్లో వరి సాగుచేసేటప్పుడు ఎలుకలు విపరీతంగా సంచరిస్తాయి. వాటిని తినటానికి పాములు సైతం పొలాల్లోకి వస్తాయి. కేవలం ఎలుకల కోసమే అవి పొలాల్లో బాగా సంచరిస్తాయని జంతుశాస్త్ర అధ్యాపకులు సూచిస్తున్నారు. సాధారణంగా మనకు కనిపించే పాముల్లో అన్నీ విషపూరితమైనవి కావు. కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలో ఎక్కువగా మరణాలకు కారణమయ్యే వాటిల్లో తాచు, కట్ల, రక్తపింజెర, హంప్ నోస్డ్ పిట్ వైపర్, గుమ్మడిత్తుల పింజెర ఎక్కువుగా ఉంటున్నాయి. వాటిని విషసర్పాలుగా గుర్తించారు. నల్లతాచులో అత్యధిక విషం ఉంటుంది. ఈది చాలా భయానకమని చెబుతున్నారు. ఆతర్వాతి స్థానం రక్తపింజెరది. ప్రజలంతా అత్యధికంగా భయటపడే తాచుపాము ప్రభావం మూడో స్థానంలో ఉంది.

* రెండు జిల్లాల్లో ఆందోళన కలిగిస్తున్న పాముకాట్లు
* నాటు వైద్యం వద్దంటున్న నిపుణులు

కృష్ణా జిల్లాలో..	
సంవత్సరం	బాధితులు
2014	1143
2015	2033
2016	2046
2017(ఇంతవరకూ)	1100
గుంటూరు జిల్లాలో..	
2015-16	502
2016-17	178
2017-18 ఇప్పటి దాకా	45

గమనిక: ఆసుపత్రులకు వచ్చిన బాధితులకు ప్రాణాపాయం తప్పింది

అవగాహన.. అప్రమత్తతతో..



రెండు జిల్లాల్లో పాముకాటు బాధితులు ఎక్కువే. కేవలం గతేడాది ఒక్క కృష్ణాజిల్లాలోనే వెయ్యికి పైగా కేసులు నమోదయ్యాయి. గుంటూరు జిల్లాలో 562 కేసులు వచ్చాయి. పొలాల్లోకి వెళ్లేటప్పుడు కచ్చితంగా అనుక్షణం చప్పుడు చేసుకుంటూ వెళ్లాలని.. ఈరకమైన చర్యలతోనే పాము కాటు నుంచి బయటపడగలరని నిపుణులు సూచిస్తున్నారు.

❖ పాము కరవగానే ఏదో జరిగిపోయిందని, చనిపోతామనే భావన నుంచి తొలుత బయటపడాలి. ప్రతి ఒక్కరికీ విషసర్పాల గురించి అవగాహన కలిగి ఉండాలి.

❖ పాము కరిచిన చోట తొలుత శుభ్రం చేయాలి. రక్త ప్రసరణ జరగకుండా గుడ్డతో కట్టాలి. ఈ గుడ్డను ఒకేచోట కాకుండా ప్రతి 15 నిమిషాలకు ఒకసారి దాన్ని మార్చి మరో చోట కట్టాలి.

❖ ఏ పాము కరిచిందో దాని లక్షణాలేమిటో కూడా కొంత వరకు గుర్తించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

❖ రక్తపింజెరి కాటు వేసిన సందర్భాల్లో చిగుళ్ల నుంచి, మూత్ర పిండాల నుంచి రక్తస్రావం అవుతుంది.

❖ కట్లపాము కరిచిన సందర్భాల్లో బాధితుని కళ్లు మూతలు పడిపోతూ ఉండటాన్ని లక్షణాలుగా గుర్తించవచ్చు.

ఆస్పత్రుల్లో మందులు..



విష సర్పాల కాటులో 30 నుంచి 40 శాతం మేర విషం ఎక్కని ప్రమాదరహిత కాట్లే (డ్రై బైట్స్) ఉంటాయి. కానీ పాము కాటు కారణంగా మనిషి శరీరంలోకి విషం ఎక్కితే కేవలం యాంటీ స్నేక్ వీనమ్‌తో తప్ప మరే ఇతర వైద్యం వల్ల వ్యక్తి బతికిన సందర్భాలు ఉండవు. రెండు జిల్లాల్లో అన్ని ప్రాథమిక వైద్య, ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు, బోధనాసుపత్రులకు ఈ సీజన్‌లో ప్రభుత్వం ఎక్కువుగా 'యాంటీ స్నేక్ వీనం' అను సూది మందును పంపుతుంది. ఏపాము కరిచిందో అతనికి ఉన్న లక్షణాలను బట్టి వైద్యులు గుర్తించి బాధితుడికి వైద్యసేవలు అందిస్తారు. పాము కరిచి ఆసుపత్రికి వచ్చిన ప్రతి ఒక్కరికీ యాంటీ స్నేక్ వీనం మందు ఇవ్వరు. విషంలేని పాములు కరిచిన వారికి వేరేమందులు ఇస్తారు. కరిచిన పామును బట్టి శరీరంలోకి ప్రవేశించిన విష మోతాదును బట్టి కనీసంగా ఐదు డోసుల యాంటీ స్నేక్ వీనమ్‌ను శరీరంలోకి నరాల ద్వారా ఎక్కిస్తారు.


ఇవి నమ్మొద్దు..

❖ పాము కరవగానే చాలా మంది చింతపండు పిచికారీ చేసి తాగమంటారు. అది సరికాదు.

❖ ఊళ్లో ఉండే నాటు వైద్యులను, మంత్రగాళ్లను సంప్రదించి విలువైన కాలాన్ని వృథా చేస్తారు. ఈ జాప్యం కారణంగా విషం అతని శరీరంలోకి ప్రవేశిస్తుంది.

❖ ఇవన్నీ మూఢనమ్మకాలుగా భావించి వాటిని విడనాడాలి.

ఈ సందర్భాల్లో జాగ్రత్తలు తప్పనిసరి



❖ సాధారణంగా వ్యవసాయ పనులు ముమ్మరంగా జరిగే సమయాల్లోనే పాము కాటుకు గురవుతారు.

❖ మెట్ట పొలాల్లో కలుపు తీతలు, చెరకులో జడలు కట్టే సమయంలో వరి ఓదెలను తిరగవేసేటప్పుడు, నారు పొలంలోకి తీసుకువెళ్లేటప్పుడు, మినుము ఓదెలను తిరగవేసే సందర్భాల్లో

❖ తూర్పు కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని తెనాలి, బాపట్ల, రేపల్లె ప్రాంతంలో ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో వరినాట్లు ముమ్మరంగా జరుగుతాయి.

❖ నవంబరు, డిసెంబరులో కోత కోసిన వరి ఓదెలు తిరగేసే సమయాల్లో ఇక్కడ పాముకాట్లు అత్యధికంగా నమోదవుతుంటాయి.



పాముకాటుకు గురై వైద్యం పొందుతున్న వ్యక్తికి కృత్రిమ శ్వాస అందిస్తున్న దృశ్యం

మందు అందుబాటులో ఉంది

అన్ని పీహెచ్‌సీల్లోనూ యాంటీ స్నేక్ వీనమ్ అందుబాటులో ఉంది. ఎవరైనా వ్యక్తి పాముకాటు కారణంగా మృతి చెందితే ప్రభుత్వం వారికి సాయాన్ని అందిస్తోంది. ఇందు కోసం ఎఫ్‌ఐఆర్ నమోదు చేయించటంతో పాటు శవపరీక్ష తప్పనిసరి. అయితే పాముకాటుకు గురైన వ్యక్తిని సకాలంలో ఆసుపత్రికి తీసుకువస్తే ప్రాణాన్ని కాపాడవచ్చు.

- టీవీఎస్ఎన్ శాస్త్రి, డీఎంఅండ్ హెచ్‌వో, కృష్ణా జిల్లా

ఇలా చేయొద్దు..

❖ సినిమాలో చూపించిన మాదిరిగా పాము కరిచిన చోట నోటితో విషాన్ని పీల్చి ఉమ్మి వేయటం అత్యంత ప్రమాదకరం. దీని కారణంగా పాము కాటుకు గురైన వ్యక్తితో పాటు ఏ మాత్రమైనా నోట్లో చిన్న గాయం ఉంటే అలా చేసిన వ్యక్తి సైతం విష ప్రభావానికి గురవుతుంటారు.



❖ కొందరు పాముకాటు జరిగిన చోట కొంత కండను కోసి తీసివేయటం చేస్తుంటారు. ఇది అదనపు ప్రమాదం తెచ్చి పెట్టేదే గానీ ఏమాత్రం ఉపయోగం ఉండదని గుర్తించాలి.

❖ ఆసుపత్రికి వెళ్లిన వెంటనే యాంటీ స్నేక్ వీనమ్ ఇవ్వాలని ఒత్తిడి చేయకుండా వైద్యుడు పరిశీలించి అవసరమైతేనే యాంటీ స్నేక్ వీనమ్ ఇచ్చేలా సహకరించాలి. అనవసరమైన సందర్భాల్లో యాంటీ స్నేక్ వీనమ్ ఇవ్వటం ద్వారా మరొకరి ప్రాణాన్ని కాపాడే అమృతతుల్యమైన మందును దుర్వినియోగం చేసినట్లేననే విషయాన్ని గుర్తించాలి.


❖ సాధారణంగా ధనుర్వాతం రాకుండా టెట్వాక్ ఇంజెక్షన్ ఇచ్చి సెలైన్ పెట్టటం ద్వారానే అత్యధిక పాముకాటు బాధితులు 24 గంటల పరిశీలన అనంతరం ఆసుపత్రి నుంచి వెళ్లిపోయే అవకాశం ఉంటుంది. విష లక్షణాలు ఉంటే మాత్రమే అవసరాన్ని బట్టి 5 నుంచి 30 వరకు యాంటీ స్నేక్ వీనమ్ డోస్‌లను రోగికి ఇవ్వాల్సి ఉంటుంది కాబట్టి ఎప్పుడూ పీహెచ్‌సీల్లో 10 డోస్‌లకు తగ్గకుండా యాంటీ స్నేక్ వీనమ్ డోస్‌లు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రజలు భయపడాల్సిన పనిలేదు

పాము కాటు మందు అన్ని పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉంది. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు. ఎక్కడైనా అందుబాటులో లేకపోయినా వెంటనే పక్కన ఉండే పీహెచ్‌సీ నుంచి సర్దుబాటు చేసుకొని విషం విరుగుడు మందు అందు బాటులో ఉంచుకోవాలని ఇప్పటికే వైద్యులను అప్రమత్తం చేశాం. పాము కరిస్తే గంటలోపు ఆసుపత్రులకు చేరుకోవాలి.


-డాక్టర్ టి.రమేష్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, గుంటూరు

అవగాహన కల్పించాలి..



పాము కాటుకు సంబంధించి ప్రభుత్వం అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేయాలి. ఇప్పటికీ గ్రామాల్లో అనేక మంది మూఢనమ్మకాల బారిన పడి సకాలంలో ఆసుపత్రులకు వెళ్లక ప్రాణాపాయం తెచ్చుకుంటున్నారు. దీన్ని గుర్తించి ప్రభుత్వమే ఈ సీజన్‌లో వైద్యాధికారుల ద్వారా ప్రచారం చేయించాలి. వచ్చిన ప్రతి పాము కాటు బాధితునికి ఒకటో, రెండు డోస్‌లు ఇవ్వటం కాకుండా కేవలం అవసరమైన వారికి మాత్రమే వారి అవసరాన్ని బట్టి 5 నుంచి 10 డోసుల యాంటీ స్నేక్ వీనమ్ డోస్‌ను ఇవ్వాల్సి ఉంటుంది. కానీ రాజకీయ నేతలో, పలుకుబడి కలవారో తమ పలుకుబడిని ఉపయోగించి అవసరం లేని వారికి కూడా యాంటీ స్నేక్ వీనమ్ ఇవ్వాలని ఒత్తిడి తెస్తుంటారు. ఇది సరి కాదు. ఏ మేరకు మందు ఇవ్వాలో వైద్యులకు తెలుస్తుంది. నేతలు ఇష్టానుసారం ఒత్తిడి తేవటం మంచిది కాదు.

-డాక్టర్ డీఆర్‌కే ప్రసాద్, పాము కాటు వైద్య నిపుణుడు



తాచుపాము: తాచుపాము విషాన్ని న్యూరో టాక్సిన్ అని అంటారు. ఈ విషం నరాలు, కండరాల మీద ప్రభావాన్ని చూపుతుంది. బాధితునికి ముందుగా కళ్లు మూతలు పడిపోవటం, కళ్లు తెరిచేందుకు ప్రయత్నించే సందర్భాల్లో భృకుటి ముడిపడుతుందే గానీ కనురెప్పలు సరిగ్గా తెరవలేని పరిస్థితి ఉంటుంది. కొంతసేపటికే వాంతులు అవుతాయి. కొన్ని సందర్భాల్లో బాధితుడు కాళ్లు, చేతులు కొట్టుకుంటారు. కొన్ని సందర్భాల్లో పాము కాటేసిన కొద్దిసేపటికే శ్వాస, కండరాల పనితీరు నెమ్మదించి మరి కొంతసేపటికి ఊపిరి ఆగిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. అయినప్పటికీ వ్యక్తి మృతి చెందాడని నిర్ధరణకు రాకుండా కృత్రిమ శ్వాస అందిస్తూ యాంటీ స్నేక్ వీనమ్‌ను ఎక్కించటం ద్వారా బతికించవచ్చు.



కట్లపాము: దేశంలో కనిపించే అత్యంత ప్రభావశీలమైన విషం గల పాము ఇది. దీని విషంలోనూ న్యూరోటాక్సినే ఉంటుంది. ఈ పాము కాటేసేవారికి తీవ్రమైన మగత, నీరసం, తూలు వస్తాయి. ఇవి ఎక్కువగా పూరిగుడిసెల్లో, తాటాకు, రెల్లుగడ్డి ఇళ్ల లోపలి భాగపు పైకప్పుల్లో సంచరిస్తుంటాయి. దూలాలపై నిర్మించే పెంకుటిళ్లు, రేకుల ఇళ్లల్లో కూడా పైభాగంలో సంచరిస్తూ అప్పుడప్పుడు జారి పడిపోయిన సందర్భాల్లో కింద నిద్రిస్తున్న వ్యక్తిని కాటేస్తుంటాయి. అలా నిద్రలో జరిగిన కాటును గుర్తించని వారు షుగర్ స్థాయి తగ్గిపోయిందని భావించి నోట్లో పంచదార వేసుకొని కొద్దిసేపు వేచి చూసిన తర్వాత గానీ వైద్యుని వద్దకు వెళ్లరు. ఈ పాముకాటుకు 5 నుంచి 10 వరకు యాంటీ స్నేక్ వీనమ్‌ను ఇవ్వాల్సి ఉంటుంది.



రక్తపింజెరి: అత్యధిక మరణాలు సంభవించే కాట్లలో రక్తపింజెరి కాటును ప్రధానంగా చెప్పుకోవచ్చు. కృష్ణాజిల్లా పరిధిలోని చల్లపల్లి, మోపిదేవి, తోట్లవల్లూరు, తదితర లంకగ్రామాల్లో అత్యధికంగా వీటి సంచారం కనిపిస్తుంటుంది. ఏ భాగంలో అయితే కాటు పడి విషం ఎక్కుతుందో ఆభాగం వద్ద తీవ్రమైన వాపు ఏర్పడుతుంది. ఆ భాగానికి దగ్గరలో లింప్ గ్రంథులు సైతం తీవ్రంగా వాస్తాయి. గజ్జల్లోనూ, చంకల్లోనూ బిళ్లలు కట్టి భరించలేనంతగా నొప్పి వస్తుంది. కొద్దిసేపటికే శరీరంలోని ఏదో ఒక భాగం నుంచి రక్తస్రావం అవుతుంది. మెదడులో రక్తస్రావం జరిగే సందర్భాల్లో పాముకాటుకు గురైన వ్యక్తి కోమాలోకి వెళ్లే ప్రమాదం ఏర్పడుతుంది. దీని కాటుకు గురైన వ్యక్తి రెండుమూడు వారాలపాటు వైద్యుని పర్యవేక్షణలో ఉండాలి.



కష్టాల్ని ఓర్చి పనిచేసినప్పుడే మనిషికి విజయం విలువ తెలుస్తుంది
– అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quarter = నాలుగో భాగం
- మలయజం = చందనం

చిలిపి ప్రశ్న

సముద్రము మధ్యలో ఏముంటుంది?

ఒకే ప్రశ్న




ఇప్పటి రెండు రూపాయల నాణెం బరువెంతో తెలుసా?

చెప్పుకోండి చూద్దాం

పక్కనున్న పెద్ద కథనం మొత్తం చదివితే ఇక్కడి ఖాళీల్ని పూరించొచ్చు. ఏ రూపాయి ఎక్కడ తయారైందో గుర్తించి గడుల్లో రాయండి.




1



2

ఎంతెంత గొప్పంట.. రూపాయి బిళ్లంట!



కొత్తక వింత పాతొక రోత అన్నది సామెత. అందుకే మొన్నొచ్చి తళతళ మెరిసిపోతున్న కొత్త 200 నోటును మనమంతా ఆసక్తిగా చూస్తున్నాం. అది చూసి రూపాయి బిళ్ల చిన్నబోయింది. 'ఇప్పుడిప్పుడు వచ్చిందని అంతా దాన్ని చిత్రంగా చూస్తున్నారు. మరి ఎప్పటి నుంచో ఉన్న మా నాణేల్ని మాత్రం ఎప్పుడూ పట్టించుకోరేం. అసలు పిల్లాడి చేతిలో అమ్మ ఒక్క నాణెం పెట్టిందంటే వాడి ముఖంలో ఆనందం చూడాలి. అసలదీ రూపాయి మజాకా' అంటూ దాని గొప్పలేవో తనే చెప్పడం ప్రారంభించింది.

మన దేశంలో ఐదు, పది వేల నోట్లూ ఉండేవి తెల్సా. ఎప్పుడంటే 1954–1978ల మధ్య.

గ్రాఫిక్: పార్థు



మా చరిత్ర ఎంతో ఘనమండీ!

- ప్రపంచంలో మొదటగా డబ్బు నాణేలు వాడిన వాళ్లలో భారతీయులూ ఒకరు. క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దం నుంచీ ఇక్కడ మా గలగలున్నాయి.
- 1509-1529ల మధ్య శ్రీకృష్ణదేవరాయలు పాలనలో మా నాణేలన్నీ బంగారంతోనే తయారయ్యేవి. మౌర్యుల కాలంలో వెండి నాణేలే డబ్బులు.
- ఇప్పుడంటే మా విలువ తగ్గి పెద్ద నోట్ల వాడకం పెరిగిపోయిందిగానీ.... మీ తాతలు, ముత్తాతలూ అంతా మమ్మల్నే వాడేవాళ్లు. పైసలతోనే పళ్లూ, కూరగాయల్లాంటివీ కొనుక్కునేవాళ్లు. పైసా, రెండు, మూడు పైసల్లాంటి నాణేలు ఇప్పుడు మీలో ఎంత మందికి తెలుససలు? చూద్దామన్నా కనిపించవిప్పుడు.
- ఇప్పుడు మీరు చూస్తున్న మా నాణేలు 1950 తర్వాత తయారైనవే. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మమ్మల్ని తయారు చేయిస్తుంది.
- మేమంతా ఓ రకమైన ఉక్కు, నికెల్ లోహాలతో తయారవుతున్నాం.

మా పుట్టుక ఇక్కడేనండీ!

మేమూ, మా అన్నలూ ఎక్కడ నుంచి పుట్టుకొస్తామో తెలుసా? హైదరాబాద్, ముంబయి, కోల్‌కతా, ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాల నుంచి. అక్కడి ప్రభుత్వ తయారీ కేంద్రాల్లో తయారవుతాం.

- మేం ఎక్కడ తయారయ్యామన్న దాన్ని మీరు చిటికెలో చెప్పేయొచ్చు. నాణెంపై ఎప్పుడు తయారైందో తెలిసేలా సంవత్సరం సంఖ్య ఉంటుంది కదా. దానికి కిందవైపు చూడండి. అక్కడ గుండ్రటి చుక్క ఉంటే నోయిడా, నక్షత్రం ఉంటే హైదరాబాద్, డైమండ్ ఉంటే ముంబయి, ఏ గుర్తూ లేకపోతే కోల్‌కతాలో తయారయినట్లు అర్థమన్నమాట.

ఆశ్చర్యపోతారండీ!

- ఇంతకీ మా తయారీకి ఎంత ఖర్చవుతుందో తెలుసా? మా పెద్దన్న పది నాణెం తయారీకి ఆరు రూపాయలకు పైగా ఖర్చు పెట్టాల్సిందే.
- మా చిన్నన్న ఐదు రూపాయల నాణేన్ని చూసుంటారు. ఆ మధ్య ఓసారి దీన్ని బంగ్లాదేశ్ వాళ్లు స్మగ్లింగే చేసేసుకున్నారు. ఎందుకనుకుంటున్నారు. గడ్డం గీసుకునే బ్లేడ్‌ల తయారికి. దిట్టంగా ఉండే ఒక ఐదు బిళ్లని కరిగిస్తే ఆరు బ్లేడ్‌లు తయారవుతాయట. వాటిని రెండు రూపాయలకొకటి చొప్పున అమ్మేసేవారు. అంటే ఐదు బిళ్లని కరిగించి 12 రూపాయల విలువైన బ్లేడ్‌లను అమ్మేసేవారన్న మాట. తర్వాత ఈ విషయం మన ప్రభుత్వానికి తెలిసి వీటిని అక్రమ రవాణాని నిలిపేసిందిలేండి.

అది ఎవరు?



పైనున్న గణపతిని పోలిఉన్న దేవరు?

a



b



c



నవ్వుల జల్లులు!



టీచర్: రాముా! పులికీ, కోడికీ తేడా ఏంటో చెప్పు?

రాము: పులి క్రూర జంతువు, కోడి కూర జంతువు టీచర్!

టీచర్: ఒక భోజనం ప్లేటు 100 రూపాయలైతే రెండు భోజనాలు ఎంతవుతాయిరా?

కిట్టు: రెండు ప్లేట్లే రెండొందలవుతాయి. భోజనంతో కలిపైతే చాలానే ఎక్కువ అవుతాయేమో టీచర్!

– **తోట తిరుపతిరావు,** విశాఖపట్నం

సుడోకు

5	3				4			
		4	1					
1			9		6		8	3
9	7		3	2		6		
				4				
		3		6	9		7	2
3	5		6		7			4
					2	7		
			8				3	1

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

అపాయంలో ఉపాయం!

కథ



ఒక చెరువులో ఒకే ఒక్క మొసలి ఉండేది. దానికి అహంకారం ఎక్కువ. అది చేపలతో తానే రాజుగా ప్రకటించుకుంది. చేపలు మొసలికి భయపడి అంగీకరించి, తమను కాపాడే బాధ్యత కూడా రాజుగారిదేనని మొసలితో అన్నాయి. మొసలి అందుకు అంగీకరించింది.

ఒక రోజు ఆకాశం నుంచి వచ్చిన కొంగ నీటిపైనున్న ఒక చేపను తన్నుకుపోయింది. అప్పుడు మిగతా చేపలు మొసలిని తప్పు పట్టాయి. మొసలికి కోపం వచ్చి 'మీకు ఇష్టం లేకపోతే ఈ చెరువు విడిచి, భూమిపైకి వెళ్లిపొండి' అని అంది. చేపలు మారుమాట్లాడకుండా కుక్కిన పేనుల్లా ఉండిపోయాయి. భూమిపైకి వెళ్తే అవి బతకవు గదా!

అప్పుడు చేపల్లోని ఒక తెలివిగల చేప మొసలితోనే కొంగల పని పట్టాలనుకుంది. దాని దగ్గరకు వెళ్లి 'మొసలి మామా! నీవు మమ్మల్ని కాపాడాలి. నీవు నీటికి రాజువు. కాబట్టి మాకు కూడా నీవే రాజువు. అంటే నీవే మా దిక్కు. మాకు నీవు దేవునితో సమానం' అని అంది.

మొసలి పరమానందం చెందింది. ఆ చేపతో 'నేనేం చెయ్యాలి. ఆ కొంగపై నుంచి ఎగిరివచ్చి చేపను తన్నుకుపోయింది. నీటిలో అడుగుపెట్టనీ దాని సంగతి చెబుతా' అని అంది.

అప్పుడు మేధావి చేప 'మొసలి మామా! నీవు పైకి నీ ముఖం కొద్దిగా కనిపించేటట్లు ఉండి చేపలా నటించు, ఆ కొంగ రాగానే దాన్ని నీ నోటితో లాగు' అంటూ సలహా ఇచ్చింది.

కొద్దిసేపటికే పైన ఎగురుతూ వచ్చిన కొంగ మొసలిని చేపగా భ్రమించి, నీటిపైన కనబడి, కనబడనట్లున్న మొసలిని తన ముక్కుతో అందుకోబోయింది. అదే అదనుగా మొసలి దాన్ని నోటితో పట్టి లాగి చంపేసింది. ఇది గమనించిన మిగతా కొంగలు తుర్రుమన్నాయి. చేపలు ఆనందపడ్డాయి. తెలివిగల చేప ఉపాయంతో చేపలకు కొంగ బాధ తప్పి హాయిగా జీవించాయి.

– **సంగనబట్ల రామకిష్టయ్య**

జవాబులు: ఒకే ప్రశ్న: 5.62 గ్రాములు
చిలిపి ప్రశ్న: 'ముద్ర'
చెప్పుకోండి చూద్దాం: 1. నోయిడా 2. ముంబయి
అది ఎవరు: a

సుడోకు

5	3	8	2	7	4	9	1	6
6	9	4	1	8	3	5	2	7
1	2	7	9	5	6	4	8	3
9	7	5	3	2	1	6	4	8
2	6	1	7	4	8	3	5	9
4	8	3	5	6	9	1	7	2
3	5	2	6	1	7	8	9	4
8	1	9	4	3	2	7	6	5
7	4	6	8	9	5	2	3	1

నాణ్యత నగుబాటు

మొదటిపేజీ తరువాయి

ఉపరితలజలాల లభ్యత పెంచాలన్నాది ప్రభుత్వ లక్ష్యం. ఇందుకు జిల్లాలో పెద్దఎత్తున చెక్‌డ్యామ్‌లు నిర్మిస్తోంది. పాత చెక్‌డ్యామ్‌లు పునరుద్ధరణతో పాటు శాటిలైట్ ద్వారా గుర్తించిన అన్ని ప్రాంతాల్లో నూతనంగా చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వాననీటిని నిల్వ చేయడం వల్ల భూగర్భంలోకి వర్షపునీరు ఇంకి భూగర్భజలాల నీటిమట్టం, లభ్యత పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. భూగర్భాన్ని జలాశయంగా ఉపయోగించుకుని బోరుబావుల ద్వారా నీటిని తోడి అవసరమైన సమయాల్లో వాడుకోవాలనేది ఆశయం. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా చేపట్టిన కార్యక్రమాన్ని కొందరు స్వార్థపరుల అక్రమాల వల్ల లక్ష్యం నీరుగారిపోతోంది. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, రాజకీయ ఒత్తిడులు, స్థానిక నేతలే గుత్తేదారులుగా మారి పనులు చేపట్టడంతో పనులలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు.

స్థానిక నేతలే గుత్తేదారులుగా...: ఉపాధి హామీ పథకం కింద రూ.10లక్షలలోపు విలువైన పనులను టెండర్లు లేకుండా నామినేషన్ విధానంలో అప్పజెప్పుతున్నారు. రూ.10లక్షల కంటే ఎక్కువ విలువైన పనులకు జలవనరులశాఖ ఆధ్వర్యంలో టెండర్లు పిలిచి గుత్తేదారులకు పనులు అప్పగిస్తున్నారు. జిల్లాలో రూ.54.55 కోట్లతో 1446 నూతన చెక్‌డ్యామ్‌లు నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వీటితో పాటు 444 పాతచెక్‌డ్యామ్‌లు రూ.12.45కోట్లతో మరమ్మతు చేసి పునరుద్ధరించనున్నారు. జిల్లాలో పెద్దఎత్తున చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టడం, రూ.10లక్షలలోపు పనులు నామినేషన్ కింద అప్పగిస్తుండటంతో ఎప్పుడు పనులు చేయని నేతలు సైతం గుత్తేదారుల అవతారం ఎత్తారు. ఇందులో చాలాచోట్ల జన్మభూమి కమిటీల సభ్యులు కూడా ఉన్నారు. పనులు తీసుకున్న నేతలు నిబంధనల మేరకు పనులు చేయడం కంటే ఎంత

విభాగం	నూతన చెక్‌డ్యామ్‌లు	అంచనా విలువ (లక్షల్లో..)
డ్వామా	561	రూ.1805.42
జలవనరులశాఖ	291	రూ.2935.52
అటవీశాఖ	171	రూ.655.32
చిన్న నిర్మాణాలు	423	రూ.59.392
మొత్తం	1446	రూ.5455.332

సొమ్ము లబ్ధిపొందాలన్నా ఉద్దేశంతో పనులు చేయడంలో నాణ్యత గాలికొదిలేశారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను అధికారులు పరిశీలించి నాణ్యతగా చేయాలని సూచిస్తే నేతల నుంచి ఒత్తిడి తెచ్చి వ్యవహారాన్ని చక్కబెట్టుకుంటున్నారు. గ్రామస్థాయి నేతలకు వచ్చిన అవకాశం కావడంతో ప్రజాప్రతినిధులు సైతం చూసీచూడనట్లు వెళ్లాలని పరోక్షంగా యంత్రాంగానికి చెప్పడంతో పనుల నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది. ఒకవైపు పనిచేసే అనుభవం లేకపోవడం, తోటి గ్రామాల నేతలు చేస్తున్న పనులతో పోల్చుకుని ఎంత లబ్ధిపొందామన్నా దృక్పథంతో పనులు చేయడం పరిపాటిగా మారింది. ఒకేసారి పెద్దఎత్తున పనులు జరుగుతుండటంతో యంత్రాంగం అన్ని పనులను పర్యవేక్షించలేని పరిస్థితి ఉండటం కూడా నేతలకు కలిసొచ్చింది. కృష్ణా నది ఇసుక, పేరేచర్ల సమీపంలోని క్వారీ మెటల్ వాడాల్సి ఉన్నా పల్నాడు ప్రాంతంలో నిర్మిస్తున్న చెక్‌డ్యామ్‌లకు స్థానికంగా లభించే ఇసుక, మెటల్ వినియోగిస్తున్నారు. స్థానిక రైతు ఒకరు మాట్లాడుతూ ఈప్రాంతంలో ఇళ్ల నిర్మాణంలో భాగంగా ఎంత పేదవారైనా వినుకొండ పరిసర ప్రాంతాల కంకర స్లాబుకు వాడరని, ప్రభుత్వ పనులకు మాత్రం ఇక్కడి కంకరే వాడుతున్నారని చెప్పడం గమనార్హం. మరోవైపు రూ.10లక్షల కంటే ఎక్కువ విలువైన పనులకు టెండర్లు పిలిచినా స్థానిక నేతలే దక్కించుకుంటున్నారు. ఒక నియోజకవర్గంలోని పనులకు ఇతర నియోజకవర్గాల్లోని గుత్తేదారులు టెండరు దక్కించుకుంటే పనులు చేయకుండా అడ్డుకుంటున్నారు. లేనిపక్షంలో ముందస్తుగా స్థానిక నేతలను కలిసిన తర్వాతే పనులు చేయాల్సి వస్తోంది. దీంతో పనుల నాణ్యతపై నీలినీడలు కమ్ముకున్నాయి. ప్రస్తుతానికి చెక్‌డ్యామ్‌లు నాణ్యతాలోపాలు కనిపించకుండా పైపూతలు పూసినా వాగులకు వరద వస్తే ఎంతమేరకు నీరు నిలబడుతుందన్న విషయం చర్చనీయాంశంగా మారింది. ఉపాధి హామీ పథకంలో నిర్మించిన చెక్‌డ్యామ్‌లకు రెండువైపులా కట్టలు కొన్నిచోట్ల నిర్మించకపోవడంతో వాగునీరు పక్క నుంచి వెళ్లిపోయే అవకాశం కల్పించినట్లయింది. దీంతో చెక్‌డ్యామ్ నిర్మించిన లక్ష్యం నెరవేరని పరిస్థితి. ఈవిషయమై జిల్లా నీటియాజమాన్యసంస్థ పథక సంచాలకులు పులి శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లగా క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతా లోపాలపై బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. నాణ్యత, నియంత్రణ విభాగం నిర్మాణాలను పరిశీలించి సంతృప్తి చెందితేనే బిల్లులు మంజూరు చేస్తామంటున్నారు.



చినగొల్లవాగుపై నిర్మాణంలో డొల్లతనం

తప్పని నిరీక్షణ

మొదటిపేజీ తరువాయి

అందిస్తోంది. దీంతో బాగా ఆదరణ పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో అన్నదాతల నుంచి అనూహ్య స్పందన కనిపించింది. అయితే యూనిట్ల మంజూరు విషయానికి వచ్చేసరికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గత రెండు నెలల నుంచి ఒక్కటి కూడా మంజూరు కాలేదు. జీఎస్టీ ప్రభావమే దీనికి కారణం.

జులై నుంచి వస్తు, సేవల పన్ను అమలులోకి వచ్చింది. దీంతో ఈ పరికరాల ధర నిర్ణయంలో జాప్యం జరిగింది. దీని వల్ల జులై, ఆగస్టు నెలలకు సంబంధించి రైతులకు రిక్త హస్తమే మిగిలింది. ఈ దఫా ముందుగా సాగు ప్రారంభిద్దామనుకున్న వారికి ఎదురు చూపులే మిగిలాయి. కొత్త ధరల నిర్ణయానికి సంబంధించి కంపెనీలు దాదాపు ఖరారు చేశాయి. ఇక త్వరలోనే మంజూరయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. జీఎస్టీ పోటు దీనిపై పడడంతో రైతులపై అదనపు భారం పడనుంది. ఇకనైనా పెరిగిన పెండింగ్ జాబితాను త్వరగా పరిష్కరిస్తేనే రైతులకు ప్రయోజనం దక్కుతుంది.

జీఎస్టీ రాకతో భారం: వస్తు, సేవల పన్ను అమలు వల్ల అన్నదాతలపై భారం పెరిగింది. బిందు సేద్యం పరికరాలపై భారీగా పన్ను పడడమే ఇందుకు కారణం. దీనిపై 18 శాతం పన్ను విధిస్తున్నారు. గతంలో వ్యాట్ అమలులో ఉన్నప్పుడు కేవలం 5 శాతమే పన్ను ఉండేది. తాజాగా మూడు రెట్లు పెరిగింది. ఇది భారంగా మారనుంది. ఇందులో కొంత ఊరటనిచ్చే విషయం ఏమిటంటే.. ప్రాథమికంగా పరికరాల ధరలు కొంత తగ్గాయి. దీనికితోడు ప్రభుత్వం బిందు సేద్యం యూనిట్లపై రూ.5వేలు రాయితీ ఇస్తుంది. ప్రస్తుతం కూడా ఈ విధానాన్ని కొనసాగిస్తుండటంతో జీఎస్టీ భారం విషయంలో కొంత ఊరట లభిస్తుంది. మొత్తం మీద రైతుపై పన్ను భారం 6 శాతం ఉండనుంది. జులైకు ముందు కంటే ఇప్పుడు అదనంగా చెల్లించాల్సి వస్తోంది. అసలే ఇబ్బందుల్లో ఉన్న రాజధానిలోని రైతులకు ఈ మొత్తం భరించడం కష్టంగా మారనుంది. గతేడాది రబీలో వేసిన పంటలకు సంబంధించి సరిగా దిగుబడులు రాక కష్టాల్లో ఉన్న వీరికి ప్రస్తుతం పెట్టుబడులు సమకూర్చుకోవడమే తలకుమించిన భారంగా మారింది.

రెండు జిల్లాల్లో పెరిగిన ఆదరణ: పూర్తిగా వ్యవసాయ ఆధారితమైన కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వర్షపాతం తక్కువ. కృష్ణాలోని పశ్చిమ మండలాలు, గుంటూరులోని పల్నాడు ప్రాంతంలో సాగునీటికి కటకటలాడాల్సిందే. సగటు వర్షపాతమూ స్వల్పమే. ఇక్కడ పండించే పంటలకు సూక్ష్మ నీటి సేద్య యూనిట్లు బాగా అక్కరకొస్తున్నాయి. వీటి ఆధారంగా సాగునీటి ఇక్కట్లను అధిగమిస్తున్నారు. ఇటీవలి కాలంలో వర్షపాతం తగ్గడం, పొడి వాతావరణం ఎక్కువ రోజులు నెలకొనడం వల్ల రైతులు ఈ విధానం వైపు మొగ్గు చూపుతున్నారు. మామిడి, మిర్చి, ఆయిల్‌పామ్, మొక్కజొన్న, తదితర పంటలకు బిందుసేద్యాన్ని వాడుతున్నారు. కృష్ణా జిల్లాలో ఇప్పటివరకు 32వేల హెక్టార్లలో సూక్ష్మనీటి సేద్య విధానాన్ని ఆచరిస్తున్నారు. 27,106 మంది రైతులకు యూనిట్లు మంజూరయ్యాయి. గత రెండు ఆర్థిక సంవత్సరాల్లోనే దాదాపు 8వేల హెక్టార్లకు యూనిట్లు మంజూరయ్యాయి. దీంతో 2017-18 సంవత్సరానికి లక్ష్యాన్ని ప్రభుత్వం పెంచింది. కృష్ణాలో 6,500 హె. నుంచి 8వేల హెక్టార్లకు, గుంటూరులో 4,500 హె. నుంచి 6,500 హె.లకు పెంచింది. రాయితీ మొత్తం కూడా అధికంగా ఉండటంతో రాజధాని ప్రాంతంలో ఆదరణ పెరుగుతోంది. ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, ఇతర వర్గాల్లోని సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం, అధిక ఆదాయం గల రైతులకు 70 శాతం రాయితీ ఉంది.

పేరుకుపోయిన దరఖాస్తులు: గత ఏడాది వరకు బిందు సేద్యంపై రైతులు పెద్దగా ఆసక్తి చూపలేదు. 2016-17లో కృష్ణా జిల్లాకు లక్ష్యం 5,250 హెక్టార్లు కాగా.. కేవలం 4,303 హెక్టార్లకే తీసుకున్నారు. గుంటూరులో 4,800 హెక్టార్లకు గాను.. 4,114 హె.లకే దరఖాస్తులు అందాయి. ఈ సారి రాయితీ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు బయోమెట్రిక్ విధానాన్ని అమలులోకి తెచ్చారు. గతంలో కేవలం మీసేవా కేంద్రాల్లోనే నమోదు చేసుకోవాల్సి వచ్చేది. తాజాగా సూక్ష్మనీటి సేద్య కంపెనీలకు కూడా అవకాశం ఇవ్వడంతో క్షేత్రస్థాయిలో రైతుల చెంతకే వెళ్లి దరఖాస్తులను నమోదు చేశారు. దీని వల్ల అనూహ్య స్పందన కనిపించింది. కృష్ణా జిల్లాలో 7,921 హెక్టార్లకు, గుంటూరు జిల్లాలో 5,100 హె.కు రైతుల నుంచి వినతులు అందాయి. జూన్ ఆఖరు వరకు విరివిగా బిందు సేద్య యూనిట్లను మంజూరు చేశారు. 2017-18లో కృష్ణా జిల్లాలో 480 హెక్టార్లలో, గుంటూరులో 289 హెక్టార్లలో యూనిట్లను అందజేశారు. ఆ తర్వాత జీఎస్టీ రాకతో నిలిచిపోయింది. పన్నుల విషయంలో భారీ తేడా ఉండటంతో కంపెనీలు తమ ధరలను తిరిగి నిర్ణయించాల్సిన పరిస్థితులు తలెత్తాయి. ఇది తేలకుండా ఇవ్వలేని పరిస్థితి. దీని వల్ల యూనిట్ల మంజూరులో జాప్యం చోటు చేసుకుంది. ఎక్కడి దరఖాస్తులు అక్కడే పేరుకుపోయాయి.

రెండు రోజుల్లో మంజూరు చేస్తాం

జీఎస్టీ రాకతో పరికరాల ధరల నిర్ణయంలో జాప్యం జరిగిన మాట వాస్తవమే. ప్రస్తుతం ధరల విషయం ఓ కొలిక్కి వచ్చింది. రెండు రోజుల్లో యూనిట్లు మంజూరు చేస్తాం. ఇందుకు అనుగుణంగా ఆన్‌లైన్‌లోనూ మార్పు చేస్తున్నాం. సూక్ష్మనీటి యూనిట్ల కంపెనీలు కూడా రిజిస్ట్రేషన్లు చేసుకునే వెసులుబాటు ఇచ్చిన తర్వాత జిల్లాలో రైతుల నుంచి నమోదులు బాగా పెరిగాయి. రెండు నెలలుగా మంజూరు ఆగిపోయింది. ఈ సమస్యను అధిగమిస్తాం. కలెక్టర్ లక్ష్మీకాంతం దీనిపై సమీక్షిస్తున్నారు. త్వరలోనే అందరికీ మంజూరవుతాయి.

- రవికుమార్, పథక సంచాలకుడు, సూక్ష్మనీటి సేద్యం, కృష్ణా

సలహా సంస్థల సేవలే ముద్దు..!

మొదటిపేజీ తరువాయి

వాటికి ఆమోదం తెలపటానికి ప్రజారోగ్య ఇంజినీరింగ్ విభాగం ఉన్నతాధికారులు రుసరుసలాడుతున్నారు. మీరెందుకు అంచనాలు తయారు చేస్తారు? కన్సల్టెన్సీ కంపెనీలు ఉండగా వాటితో గీయించుకోవచ్చుకదా? అంటూ ఉచిత సలహాలిస్తూ శాఖ ఇంజినీర్లను పక్కకు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విచిత్ర పరిస్థితి కృష్ణా- గుంటూరు జిల్లాల్లో ఎక్కువగా ఉందని పురపాలక ఇంజినీర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి నెలవారీ జీతం పొందుతూ తాను పనిచేసే పట్టణంలో కల్వర్టులు, మురుగునీటి డ్రెయిన్లు, కాలువలు, మంచినీటి పైపులైన్ల అనుసంధానం వంటి పనుల నిర్మాణానికి అంచనాలు తయారు చేసే నైపుణ్యాలు, శక్తి సామర్థ్యాలు లేకపోతే ఇంకెందుకు పురపాలక ఇంజినీర్లుగా పనిచేయటమని రాజధాని జిల్లాల్లోని ఓ పురపాలక సంఘంలో పనిచేస్తున్న సీనియర్ ఇంజినీర్ వ్యాఖ్యానించారు. 14వ ఆర్థిక సంఘం కింద విడుదలైన రూ.3.5కోట్లకు సరిపడా పనులు గుర్తించి ఆ మేరకు అంచనాలు తయారు చేసుకుని ఆమోదానికి వాటిని ప్రతిపాదిస్తే తొలుత ఉన్నతాధికారి నోట నుంచి వచ్చిన మాటలు పైవిధంగా ఉండటంతో సదరు అధికారి కంగుతిన్నారు. అనవసరంగా పురపాలక సంఘం నుంచి కన్సల్టెన్సీ ఛార్జీలు చెల్లించవద్దని గతంలోనే కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే సూచించారని సదరు ఇంజినీర్ బదులివ్వగా అప్పుడు తటాపటాయిస్తూ ఉన్నతాధికారి ఆ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపినట్లు తెలిసింది. దీన్నిబట్టి ఉన్నతాధికారుల తీరు ఎలా ఉందో అర్థమవుతోంది. శాఖ ఇంజినీర్లను కాదని ప్రైవేటు సంస్థలతో అంచనాలు తయారు చేయించి ఆ మేరకు ప్రజాధనాన్ని దోచిపెట్టడం ఎంతవరకు సమంజసమో ఇప్పటికైనా పురపాలక, ప్రజారోగ్య ఇంజినీరింగ్ విభాగం ఉన్నతాధికారులు గుర్తెరగాలి.

చిన్న పనులకు వారి సేవలనే...

రూ.వందల కోట్లు వెచ్చించి చేపట్టే పనులకు కన్సల్టెన్సీ సేవలు పొందుతున్నారంటే అర్థం ఉంది. అంత పెద్ద మొత్తంలో పనుల తయారీకి అధికారుల వద్ద అవసరమైన సాధన సంపత్తి ఉండదని, అందుకే వారు సకాలంలో ఆ పనుల నిర్వహణకు అన్ని హంగులు కలిగిన కన్సల్టెన్సీ కంపెనీలను ఆశ్రయించారంటే దానికి అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదు. కేవలం రూ.20 లక్షల నుంచి కోటి రూపాయల లోపు జరిగే పనులకు కూడా సలహా సంస్థలతో అంచనాలు తయారు చేయించి పురపాలక సంఘాల నిధులను దుబారా చేయడం విడ్డూరమే. ఈ మధ్య 14వ ఆర్థిక సంఘం నిధులు ప్రతి పురపాలక సంఘానికి సగటున రూ.3-4 కోట్ల నుంచి రూ.7-8 కోట్లు, అదే నగరపాలక సంస్థలకు రూ.10కోట్ల నుంచి రూ.20 కోట్ల దాకా విడుదలయ్యాయి. గుంటూరు జిల్లాలో తెనాలి, సత్తెనపల్లి, నరసరావుపేట వంటి స్పెషల్, సెలక్షన్ గ్రేడ్ మున్సిపాల్టీలకు రూ.7-8 కోట్లు వచ్చాయి. గుంటూరు, విజయవాడ, బందరు నగరపాలక సంస్థలకు రూ.20 కోట్లకు తగ్గకుండా నిధులు అందాయి.

అంతర్జాలంలో చూసి అంచనాల తయారీ..

వాస్తవంగా కన్సల్టెన్సీ కంపెనీలు ఒక పని అంచనాలను రూపొందించటానికి క్షేత్రస్థాయికి రావని, చాలా వరకు పురపాలక సంఘాల టౌన్ మ్యాప్‌ను అంతర్జాలంలో డౌన్‌లోడ్ చేసుకోటం లేదంటే జీపీఎస్ విధానంలో(గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం) చూసి అంచనాలు రూపొందిస్తారని తెలుస్తోంది. ఇలా చేయటం వల్ల వాస్తవ అంచనాలు రూపొందించే పరిస్థితి ఉండదని, అసలు ఏదైనా ఒక పనికి అంచనాలు రూపొందిస్తున్నామంటే అక్కడ తవ్వకాల్లో రాయి ఎంత మోతాదులో వస్తుంది? కాల్వ తవ్వకాలకు ఏమైనా నీళ్లు అడ్డంకిగా మారుతాయా వంటివి పరిగణనలోకి తీసుకుని అంచనాలు రూపొందిస్తే చాలా వరకు పారదర్శకంగా ఉంటాయి. ఆ మధ్య తెనాలి పురపాలక సంఘంలో ఓ కన్సల్టెన్సీ కంపెనీ ఒక పనికి క్షేత్రస్థాయిలో చూడకుండా జీపీఎస్ విధానంపై ఆధారపడి అంచనాలు రూపొందించింది. తెనాలిలో భూగర్భంలో రాయి బాగా ఉంటుందని అంచనాలు పెంచేసింది. ఈ అంచనాలు సరికాదని శాఖకుచెందిన గుంటూరు జిల్లా అధికారి ఒకరు అభ్యంతరం తెలిపారు. తెనాలిలో చాలా వరకు నల్లమట్టి ఉంటుందని, రాళ్లు అనేవి రావని ఆయన సోదాహరణంగా నిరూపించటంతో సదరు కన్సల్టెన్సీ కంపెనీ తప్పును అంగీకరించింది. ఇలా అనేక తప్పిదాలు చోటు చేసుకుంటాయి. అదే శాఖ ఇంజినీర్లు రూపొందిస్తే ఇలాంటి వాటికి తావుండదని చెబుతున్నారు. ఇప్పటికైనా ఈ దుబారాపై ప్రభుత్వం స్పందించి చిన్న పనులకు కన్సల్టెన్సీలను ఆశ్రయించాల్సిన అవసరం ఎందుకు వస్తుందో ఆరా తీస్తే తప్ప దీని వెనక ఎవరు ఉన్నారు? పనిమంతులు ఎవరు? కనీసం అంచనాలు తయారు చేయలేని ఇంజినీర్లు ఎందరో వంటి విషయాలు వెలుగులోకి రావు. పురపాలక సంఘాల పాలకవర్గాలు కూడా ఈ దుబారాపై స్పందించి ప్రజాధనాన్ని కాపాడుకోవటానికి కన్సల్టెన్సీ సేవలకు స్వస్తి పలికేలా చొరవచూపాలి.

పని విలువలో ఒక శాతం చెల్లించాలి..

పని అంచనా విలువలో ఒక శాతం కన్సల్టెన్సీ ఛార్జీలు చెల్లించాలి. ఉదాహరణకు ఒక పురపాలక సంఘంలో రూ.3 కోట్ల విలువతో పనులు చేపడితే కన్సల్టెన్సీ కంపెనీ అంచనాలు తయారు చేసినందుకు రూ.3లక్షలు కమీషన్ల రూపంలో ముట్టజెప్పాలి. రెండు జిల్లాల్లో కలిపి ప్రస్తుతం 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.150 కోట్ల దాకా విడుదలైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 70-80 కోట్ల విలువ కలిగిన పనులు జరుగుతున్నాయి. వీటికి కన్సల్టెన్సీ ఛార్జీల రూపేణా రూ.70-80 లక్షలు చెల్లింపులు చేశారు. రెండు నెలలు కిందట 13వ ఆర్థిక సంఘం నిధులు రూ.120 కోట్లతో విలువ కలిగిన పనులు చేశారు. ఈ పనులకు కూడా రెండు జిల్లాల్లో అంచనాలు తయారు చేసి ఇచ్చింది విజయవాడకు చెందిన కన్సల్టెన్సీ కంపెనీయే. ఆ పనులకు సంబంధించి రూ.1.2కోట్ల దాకా కన్సల్టెన్సీ ఛార్జీలు చెల్లించారు. ఈ పనులకు పురపాలక ఇంజినీర్లే అంచనాలు తయారు చేస్తే ఈ కోట్లాది రూపాయలు ఆదా అయ్యేవి. వాటితో అనేక పనులు చేపట్టుకోవచ్చని సూచిస్తున్నారు.

తిలా పాపం తలాపిడికెడు..

కన్సల్టెన్సీ కంపెనీలు తాము వసూలు చేసే ఫీజుల నుంచి కొంత ఇంజినీర్లకు కమీషన్ల రూపంలో ముట్టజెబుతాయనే వాదన వినిపిస్తోంది. ప్రైవేటు కంపెనీల అంచనాల తయారీలో కొంచెం అదనపు కేటాయింపులు ఉంటాయని, ఇన్ని రకాలుగా ప్రయోజనం ఉండటంతో ఉన్నతాధికారులు సైతం కన్సల్టెన్సీ సేవలకు పచ్చజెండా ఊపుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు. మొత్తానికి కన్సల్టెన్సీ సేవల్లో పడి ఉన్న ఇంజినీర్లకు పని కల్పించకుండా కూర్చొబెట్టడం సరికాదనే అభిప్రాయాన్ని ఓ ఇంజినీర్ వ్యక్త పరిచారు. 'అసలు ఇంజినిరంగ్ ఉద్యోగుల్లో ఎవరికి నైపుణ్యాలు ఉన్నాయి. ఎవరికి లేవో తెలుసుకోవటానికి ఈ అంచనాల తయారీ పనులే కీలకం. వాటిని బట్టి వారి పనితీరును అంచనా వేయాలి. అలాంటి కీలకమైన పనులను కన్సల్టెన్సీ కంపెనీలకు అప్పగిస్తే శాఖ ఇంజినీర్లు ఉండి ఏం ప్రయోజనమనే' ప్రశ్న ఉదయిస్తోంది.

ముందుంది కొలువుల పండగ

టెలికాం రంగంలో ఇంత పెద్ద మొత్తంలో ఉద్యోగ అవకాశాలకు కారణం సాంకేతిక రంగంలో మార్పులే అంటున్నారు నిపుణులు. ఈసీఈ, ఈఈఈ విద్యార్థులే గాక, ఐటీ, సీఎస్ఈ విద్యార్థులు గేట్‌లో మంచి ఫలితాలు సాధించిన వారు, ఎంటెక్ పూర్తి చేసినవారికి ఇదొక సువర్ణ అవకాశంగా పేర్కొంటున్నారు. ఆ సంస్థలో ఉద్యోగాన్ని దక్కించుకోవాలంటే కొన్ని కోర్సులపై మెట్టు మెట్టుకు పట్టు సాధిస్తే సులభం అవుతుందని సూచిస్తున్నారు.

టెలికాం రంగంలో భారీగా ఉద్యోగాలు

కోర్ కోర్సుల్లో నైపుణ్యాలే కీలకం



- న్యూస్‌టుడే, పొన్నూరు

'నిజంగా ఇంజినీరింగ్ విద్యార్థులకు ఇది శుభవార్తే. వచ్చే ఏడాది నాటికి టెలికాం రంగం 30 లక్షల ఉద్యోగాలు సృష్టించగలదని అసోచామ్, కేపీఏంజీ తాజా అధ్యయనంలో పేర్కొన్నాయి. విస్తరిస్తున్న 4జీ సాంకేతికత, స్మార్ట్‌ఫోన్లు, డిజిటల్ వాలెట్ల వాడకం పెరగడం, డేటా వినియోగం పెరిగిన క్రమంలో ఈ అవకాశాలు రానున్నాయని వెల్లడించాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడున్న మానవ వనరులు చాలవని, సైబర్ భద్రత నిపుణులు, అప్లికేషన్ డెవలపర్‌లు మొబైల్ సాంకేతిక నిపుణులు అవసర అవుతారని తెలిపింది. 5జీ మిషన్ టూ మిషన్ వంటి నూతన పరిజ్ఞానం, సమాచార రంగ విస్తృతి క్రమంలో 2020 నాటికి 8.70 లక్షల ఉద్యోగాలు పుట్టుకొస్తాయంది.'

మూడే మూడులక్షలు..

గుంటూరు, కృష్ణా జిల్లాల్లో 92 ఇంజినీరింగ్ కళాశాలలు, 5 విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. ఇంజినీరింగ్ ఆయా విభాగాల్లో 3,4 సంవత్సరాల విద్యాభ్యాసం చేసేవారు సుమారు 3లక్షల వరకు ఉంటారని కళాశాలల వర్గాలు పేర్కొంటున్నాయి.

భవితకు బాట.. కోర్ కోర్సులు..

విద్యార్థులు ముఖ్యంగా కోర్ సబ్జెక్టులైన మైక్రో కంట్రోలర్, డిజిటల్ ఎలక్ట్రానిక్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, నెట్‌వర్కింగ్, వైర్లెస్ కమ్యూనికేషన్, మొబైల్ నెట్‌వర్కింగ్, ఆర్కిటెక్చర్, పాటు నూతనంగా టెలికాం రంగంలో ప్రముఖంగా ఉండే ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ), సీ, సీ+, జావా తదితర కోర్సులపై నైపుణ్యాలు సాధించడంతో పాటు మొబైల్ యాప్, ఆండ్రాయిడ్ డెవలప్‌మెంట్ వంటి అంశాలపై పట్టు సాధించగలిగితే ఉద్యోగం సంపాదించడం పెద్ద కష్టమేమి కాదని నిపుణులు అంటున్నారు.



సమయముంది మిత్రమా..

విద్యార్థులు ఖాళీ సమయాన్ని వృథా చేసుకోకుండా ఐఓటీ పరిజ్ఞానం, హార్డ్‌వేర్ సహకారంతో లైవ్ ప్రాజెక్టులను రూపొందించే ప్రక్రియపై దృష్టి సారిస్తే ఉపాధి అవకాశాలకు బాటలు వేస్తుందని ఆ రంగంలోని వారు చెబుతున్నారు. దీంతో పాటు అప్లికేషన్‌లను రూపొందించి విధివిధానాలపై కూడా అవగాహన పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు పొందటంతో ముందంజలో ఉండడానికి దోహదపడుతుందని అంటున్నారు.

ఉత్తేజం నింపింది..

ప్రస్తుతం బహుళ జాతి కంపెనీల్లో సైతం ప్రాంగణ ఎంపికలు నిర్వహించే ప్రక్రియ మందకోడిగా కొనసాగడంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రుల్లో సైతం కొంత ఆందోళన ఉంది. టెలికాం రంగంలో లక్షల్లో ఉద్యోగ అవకాశాలు రానున్నాయని అసోచామ్ కేపీఎంజీ సర్వే ద్వారా వెల్లడి కావటం వారిలో నూతన ఉత్తేజాన్ని నింపినట్లయింది.



కీలకంగా మారనున్న గేట్

వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే గేట్ పరీక్షలు విద్యార్థి భవిష్యత్తుకు కీలకం కానుంది. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని గేట్‌లో మంచి ర్యాంకు సాధిస్తే ఉద్యోగ అవకాశాల్లో కూడా ముందంజలో ఉండడానికి దోహదపడుతుందని చెబుతున్నారు. ఇప్పటినుంచే విద్యార్థులు అందుకు తగిన ప్రణాళిక ప్రకారం సమయాన్ని వినియోగించడం లాంటి అంశాలపై కేంద్రీకరించాల్సిన సమయం ఆసన్నమైందని అంటున్నారు.

ఇదొక మంచి అవకాశం:



- నాయని, ఈసీఈ విద్యార్థిని

టెలికాం రంగంలో పెద్దసంఖ్యలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఇది మంచి అవకాశంగా భావిస్తున్నాం. ఉద్యోగం సంపాదించడానికి ఏఏ శిక్షణ తీసుకోవాలో ఇప్పటికే ఆచార్యులు వెల్లడించారు. ఆ శిక్షణ తీసుకుని తప్పనిసరిగా ఉద్యోగం సొంతం చేసుకోవడానికి ప్రయత్నిస్తాం.

సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి కేంద్రీకరించాలి



పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఆయా అంశాలపై అవగాహన పెంచుకుంటే తప్పనిసరిగా ఉద్యోగాన్ని సంపాదించవచ్చు. టెలికాం రంగంలో వచ్చే ఏడాది ఎన్నో అవకాశాలున్నాయి. ఇప్పటికే సర్వేలు ఈ విషయాలను వెల్లడించాయి. ఇందుకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దే ప్రయత్నంలో ఉన్నాం.

- ముత్తినేని సుమన్, విజ్ఞాన్ లారా, ఈసీఈ విభాగాధిపతి

బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి



మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

పట్నంబజారు, న్యూస్‌టుడే: బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. ఆదివారం పాతగుంటూరులోని బాదినేడి బ్రహ్మయ్య కళ్యాణమండపంలో బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశానికి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు కావస్తున్నా బి.సి.లు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకంజలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 56 శాతం ఉన్నా ఏ ఒక్క రాజకీయ పార్టీ సీట్లు కేటాయించలేదన్నారు. కేంద్రంలో ఖాళీగా ఉన్న 14 లక్షలు, రాష్ట్రంలో ఉన్న లక్ష ఉద్యోగాల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. అన్ని నియోజకవర్గాలు, మండల, గ్రామ స్థాయిల్లో బి.సి. సంఘాలతో సమావేశాలు నిర్వహించి భవిష్యత్తు కార్యచరణపై తగిన నిర్ణయాలు తీసుకుంటామన్నారు. కొద్దిరోజుల్లో విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరుల్లో బహిరంగసభలు నిర్వహించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. బి.సి.లకు అన్యాయం జరుగకుండా కాపుల్ని బి.సి.ల్లో చేర్చటం సరైన విధానం కాదన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వాలు బి.సి.ల ఓట్లతో అగ్రవర్ణాలు సీట్లు గెలుచుకొంటున్నాయన్నారు. భవిష్యత్తులో బీసీలంతా కలిసి రాజకీయ పార్టీ ఏర్పాటు చేసే విషయంపై చర్చించనున్నట్లు ఆయన వివరించారు. బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు మాట్లాడుతూ కాపులు విద్య, వ్యవసాయం, సినీరంగాల్లో ఆర్థికంగా నిలదొక్కుకున్నారని, కాపుల్ని బి.సి.ల్లో చేర్చే విషయం సరైన విధానం కాదన్నారు. సమావేశంలో ఈడే మురళీకృష్ణ, అంగిరేకుల ఆదిశేషు, కుమ్మర క్రాంతి కుమార్, మారగాని నాగేశ్వరరావు, దేవరాజు సుబ్రమణ్యం, కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎస్ పాయింట్‌లో ఈపోస్

సెప్టెంబరు ఆఖరుకు అన్నింటిలో అమలు



ఈపోస్ యంత్రాన్ని వేయింగ్ మిషన్‌కు అనుసంధానం చేసి, అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కలెక్టరేట్ (గుంటూరు) : గుంటూరు రూరల్ పౌర సరఫరాల సంస్థ మండల స్థాయి నిల్వ కేంద్రంలో ఆదివారం ఈపోస్ యంత్రాన్ని ప్రారంభించారు. జిల్లాలో మొట్టమొదటసారిగా ఈ కేంద్రంలోనే ఈ-పోస్ యంత్రాన్ని అమలులో తెచ్చారు. ఈమేరకు ఆదివారం పౌర సరఫరాల శాఖ అధికారులు ఈ-పోస్ యంత్రాన్ని, వేయింగ్ మిషన్‌కు అనుసంధానం చేసి, పనితీరుపై అవగాహన కల్పించారు. సెప్టెంబర్ నెలాఖరుకు జిల్లాలోని మిగిలిన కేంద్రాల్లో ఈ-పోస్‌ను అమలు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన వేయింగ్ మిషన్ ద్వారా బియ్యం సరైన తూకంతో పాటు, గోతం బరువుకు తగిన బియ్యాన్ని డీలర్లకు ఇవ్వడానికి వెసులుబాటు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఎంఎల్ఎస్ పాయింట ఇన్‌ఛార్జీ నరేంద్రకు యంత్రం పనిచేసే తీరు, బియ్యం ఏవిధంగా సరఫరా చేయాలో సిబ్బందికి అవగాహన కల్పించారు. సీఎస్‌డీటీలు ఫణికుమార్, సాంబశివరావు, అర్బన్ ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌ఛార్జీ పద్మజ పాల్గొన్నారు.

మండలాల్లో వర్షపాతం వివరాలు

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలోని 14 మండలాల పరిధిలో 1.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు జిల్లా ముఖ్యప్రణాళిక అధికారులు తెలిపారు. బాపట్ల-34.2, తాడికొండ-17.2, పొన్నూరు-12.2, చేబ్రోలు-10.4, సత్తెనపల్లి-5.2, వట్టిచెరుకూరు-4.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.